కుష్ఠు సమస్త మేహ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
లెపిసన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథేరఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ నూరాపురం. కర్నూలు జిల్లా

VISALAANDHRA, VIJAYAWADA-4. Phone. 37. * * * Regd No. [illegible] 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 101] విజయవాడ • 25-6-1964 గురువారం [6 పేజీలు 7 న.పై.

ప్రభుత్వ ధాన్యవ్యాపార సంస్థనుఏర్పరచాలని ముఖ్యమంత్రులసభలో శ్రీసుబ్రహ్మణ్యంప్రతిపాదన

ఈసంస్థద్వారా ధాన్యవ్యాపారంలోప్రభుత్వం ప్రవేశించగలదని వెల్లడి

దక్షిణాదిన బియ్యం రవాణాపై ఆంక్షలు, ఆంధ్ర, మద్రాసులలో ధాన్య సేకరణ, లెవీలు రద్దు

న్యూఢిల్లీ, జూన్ 24

ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ ప్రారంభమైన ముఖ్యమంత్రుల సభలో ప్రసంగిస్తూ ప్రభుత్వ ధాన్య వ్యాపార సంస్థ నొకదానిని ఏర్పరచాలని సూచించారు ఈ సంస్థ ద్వారా ప్రభుత్వం ధాన్య వ్యాపారంలో ప్రవేశించగలదని అన్నారు. దక్షిణాది మండలాలలో ఆహార ధాన్యాల రవాణాపై ఉండే ఆంక్షలను, ఆంధ్ర, మద్రాసులోని లెవీ ధాన్య సేకరణ విధానాలను ప్రభుత్వం రద్దు చేసిందని కూడా సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

ఏదైనా సంక్షోభంవస్తే అదుకునేందుకు తగిన ఆహార నిల్వలను ఉంచుకునేందుకు ప్రభుత్వం తిండిగింజలను సేకరించడం అవసరమని ప్రధాని శాస్త్రి ప్రారంభోపన్యాసంలో అన్నారు.

శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ తానుఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలన్న విషయాన్ని గురించి ప్రత్యేకంగా మాట్లాడటం లేదనీ, అయితే ప్రస్తుత సమయంలో తగినంతగా ఆహారధాన్యాల నిల్వలను వుంచుకోవడం అవసరమనే విషయాన్ని నొక్కి చెప్పదలచానని అన్నారు. "వ్యాపారస్తులు సరిగా వ్యవహరించకపోతే వారిపై మనం పోరాడవచ్చు" అని ఆయన నన్నారు.

ఆది సమయంలో ధాన్యసేకరణను నిర్వహించడానికి తగిన వీజెన్సీని ఏర్పాటుచేసుకోవలసిన అవస్యకతను శ్రీ శాస్త్రి నొక్కి చెప్పారు. "నేను ధాన్యసేకరణకు గానీ, ఆహార ధాన్యాల్లో ప్రభుత్వ వ్యాపారానికి గాని వ్యతిరేకం కాను అయితే, వాటిని అవలంబించేటప్పుడు మనం పరిశీలించవలసివుంది."

ఆహారధాన్యాల ధరలు పెరుగుతున్నాయనీ ఇది నేడున్న అతి ముఖ్యమైన విషయమనీ యిన్ని సంవత్సరాలుగా మనం అభివృద్ధి కార్యక్రమాలకోసం ఎంతోశ్రమపడి కృషిచేసిందంతా ప్రమాదంలో పడవచ్చునని శ్రీ శాస్త్రి హెచ్చరిక చేశారు.

రైతులు మండీ బలవంతంగా ధాన్యాన్ని సేకరించలేము. ధాన్య సేకరణ ఎంతో కాలం కొనసాగించలేము. అలా కొనసాగిస్తే ఆ తరువాత దాదాపు విప్లవమే రావచ్చు. ధాన్య సేకరణను దాలాకాలం కొనసాగించితే వ్యవసాయదారులు నష్టపోతారు. రైతు రాజకీయంగా మన కు ఎంతగానో అవసరం. అతని వల్ల మనం పొనుగుతూతిగా వ్యవహరించాలి. ధాన్య సేకరణ విషయంలో రైతుకు కష్టం కలుగకుండావుండే పద్ధతులను రూపొందించుకోవాలి. ఇతర విధాలుగా మనకు నష్టం నెరవేరకపోతే రైతుసమిల్లుల ద్వారా మన పని జరుపుకోవాలి

ధరలు నిలబెట్టేవిధానాన్ని మనం ఎప్పటికీ తలపెట్టుకోరాదని శ్రీ శాస్త్రి స్పష్టం చేశారు. ఉత్పత్తిదారులనీ సాధారణ వినియోగదారులనీ వినియోగదారులనూ మనం సమానంగా చూడవలసిన గరిష్ఠ ధరను నిర్ణయించాలి. అంతకంటే ధర పెరగకుండా మనం జాగ్రత్తపడాలి.

ఇప్పుడు మనం దర్శించుతున్న సమస్యల్లో యివీ ముఖ్యమైన అంశాలు. ఈ విధంగా ధరలను మనం నిర్ణయించి తగలిగితే అప్పుడు ధాన్యసేకరణ అంత కష్టమైన దేమీకాదు అని శ్రీ శాస్త్రి అన్నారు.

ఆహారం కొరతకు ఇతర కారణాలుకూడా కొన్ని వున్నాయంటూ కొన్నివర్గాలవారు దీని ప్రాధాన్యతను గుర్తించడంలేదని శ్రీ శాస్త్రి అన్నారు. కొన్ని చోట్ల పప్పుధాన్యాలను తిండిగింజలు మార్కెట్టులోకి రావడంలేదు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం ఈ పరిస్థితిని మనం దృఢనిశ్చయంతో ఎదుర్కొనాలి

ఆహారోత్పత్తిని పెంచడం ముఖ్యమైన విషయమే. అయితే, తిండి గింజల పంపిణీలో అసంతృప్తికరమైన ఏర్పాట్లువున్న విషయాన్ని గురించి కూడా మనం దృష్టిలోకి తీసుకోవాలి. సంతృప్తికరమైన పంపిణీ ఎద్దరులు లేనందున అనేక కష్టాలకు దారి తీస్తున్నదని శ్రీ శాస్త్రి అన్నారు.

ఇటీవల ధరలు ఏ మేరకు పెరిగినామో శ్రీ శాస్త్రి వివరించుతూ దేశం ధరలు భారత దేశంలో మునుపెన్నడూ లేనంత అత్యున్నత స్థాయికి చేరాయని అన్నారు. ఆహార ధాన్యాల ధరలు ఇ కా ఎక్కువగా పెరిగిపోయే తరుగు మాసాలు ఇంకా ముందే ఉండగా ఈ విధంగా

(మిగతా మూడవ పేజీలో)

ఆకలిబాధ తెచ్చిన అమానుష పరిస్థితులు

అకోలా, జూన్ 22

బొంబాయికి 52 మైళ్ళ దూరంలో, వాషిమ్ అనేచోట దాలాకాలంగా నియ్యం లేక ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. నియ్యం వచ్చాయని తెలిసి ప్రజలు విరగబడిపోయారు చాకిడుకాణం దగ్గర విపరీతమైన త్రొక్కిసలాట జరిగింది. అందులో ఒక వ్యక్తి నలిగిపోయాడు. దాలా గాయాలు తగిలాయి. ఆస్పత్రికి తీసుకొనివచ్చారు కాని లాభం లేకపోయింది. అతడు చనిపోయాడు.

వాషిమ్ కాలంలో రోడ్డులో మరొక విషాద సంఘటన జరిగింది. అతడు గొర్రెలకాపరి. రోడ్డంట మేకలను తోలుకొని వెడుతున్నాడు. ఆ సమయంలో ఒకాయన ఒక మేకను యిమ్మని అడిగాడు. కాని అతడు ఇవ్వలేదు. దానితో వాడు ఆ గొర్రెలకాపరిని తుపాకీతో ఒక సూతో పడవేశాడు.

పి. వి. జి. రాజుకు పూర్తిగాస్వస్థత

చండీఘర్, జూన్ 23

ఆంధ్ర విద్యాపంత్రి శ్రీ పి. వి. జి రాజుకు పూర్తిగా స్వస్థత వచ్చినట్లు నేడు వెలువడిన వైద్య ప్రకటన తెలుపుతోంది.

"ఆయన బాగా నిద్రపోయాడు. సంతృప్తికరంగా ఆయన కోలుకుంటున్నారు." అని కూడా ఆ ప్రకటనలో వుంది.

అమెరికా, పాకిస్తాన్‌ల నుండిధాన్యందిగుమతి

ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 24

వచ్చే ఆగస్టు వంటనుండి తగినంతగా తిండి గింజలను అమెరికా ప్రభుత్వం సరఫరా చేయగలనని హామీ యిచ్చిందని ప్రధాని శాస్త్రి నేడు ముఖ్యమంత్రుల ఆహార సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

తిండి గింజలను సరఫరా చేయగలనని పాకిస్తాన్‌కూడా భారత ప్రభుత్వానికి తెలియజేసిందన్నారు.

వచ్చే కొద్దిరోజుల్లోనే ఒక ప్రతినిధివర్గం పాకిస్తాన్ వెళ్ళి అక్కడ నియ్యాన్ని కొనే విషయమై బేరం చేస్తుందని ఆయన చెప్పారు.

మన విదేశమారక ద్రవ్యాన్ని ఉపయోగించకుండానే మన పొరుగుదేశాలనుండి తిండి గింజలను సంపాదించగలమని ఆశించుతున్నట్లు శ్రీ శాస్త్రి చెప్పారు.

భారతదేశంనేనన విజ్ఞప్తికి అమెరికా, పాకిస్తాన్ దేశాలు సముచిత చూపించినందుకు, సహాయం చేయటానికి సిద్ధమైనందుకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. దిగుమతుల మూలకంగా తరువాత శక్తి చేసుకోవచ్చునని నీళ్ళాసంతో ప్రస్తుతం ప్రభుత్వం వద్దఉన్న తిండిగింజల నిల్వలను విడుదల చేయటానికి ప్రభుత్వానికి అవకాశం కలుగుతుందన్నారు.

ప్రస్తుతం పెద్ద మొత్తంలో తిండిగింజలు నిల్వఉన్నాయనీ, అయితే వాటిని రాష్ట్రాలకు తేలాలంటేనప్పుడు తిరిగి శక్తి చేయవలసి ఉంటుంది శ్రీ శాస్త్రి తెలియజేశారు.

నిల్వ ఉన్న తిండిగింజలను మార్కెట్టులకు పంపించి ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కోగలమని వ్యాపారులు గుర్తుంచుకోవాలనీ, అయినప్పటికీ ముందు జాగ్రత్త కోసరం తరువాత తిండి గింజల కొరత రాకుండా ఉండేందుకు తిండి గింజల నిల్వలను వెంటనే శక్తి చేసుకోవాలనీ, అడువలననే తిండిగింజలకోసరం కొన్ని దేశాలను అడిగామనీ, మన విజ్ఞప్తికి సుముఖంగానూ, త్వరగానూ అమెరికా, పాకిస్తాన్ సమాదానం వంపించినందుకు తనకు సంతోషంగా ఉందనీ శ్రీ శాస్త్రి తెలియజేశారు.

దేశంలో తిండి గింజల కొరత ఉందని భావించనవసరంలేదనీ, దీని ఏర్పడితే అనేక చిక్కులు ఏర్పడతాయనీ, ప్రస్తుత పరిస్థితిని ఎటువంటి కష్టాలు లేకుండానే ఎదుర్కోగలమనీ, తిండిగింజల కొరత లేదనీ, ధరలు విలకరగా ఉంటాయనీ కూడా తా నభిప్రాయపడుతున్నానని ప్రధాని తెలియజేశారు.

అయిన ప్పటికీ అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. ధాన్య సేకరణ ఒక శాశ్వత విధానంగా ఉంటుందనీ ఏదైనా ప్రత్యేక సంక్షోభం ఏర్పడినప్పుడు తట్టుకోవటానికి పెద్ద మొత్తం నిల్వలు వుండాలనీ శ్రీ శాస్త్రి చెప్పారు.

అంతేకాకుండా కొంతకాలంపాటు పెద్ద పట్నాలైన కలకత్తా, మద్రాసు, బొంబాయి, కాన్పూరు, తరుగు రాష్ట్రాలయిన కేరళ, కాశ్మీరులను అదుకోవాల్సి వుందన్నారు. ప్రస్తుత యిబ్బందులను దాటగలమనే ధీమాతో ఎవరూ నిద్రపోకూడదని హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీలో వామ, దక్షిణ,మధ్యస్థ సజెలు శేవని పాటిల్ ప్రకటించారు — శంకర్స్ వీక్లీ కార్టూన్.

మసానీ ఆగ్రహం

వేరుశనగనూనె మున్నగు సరకులపై నిషేధం విధించినందుకు

బొంబాయి, జూన్ 23

వేరుశనగకాయలు, వేరుశనగ నూనె, వేరుశనగ చక్క మున్నగు వాటితో సహా 14 విధాలైన సరుకులలో చట్టా వ్యాపారాన్ని నిషేధిస్తూ, ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ప్రకటనను స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యం ఆర్. మసానీ (యు పి) నేడొక పత్రికా ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు.

మసానీ ఆగ్రహం

అభివృద్ధికర విధానాలకు తోడ్పాటు ప్రజావ్యతిరేకవిధానాలకు ప్రతిఘటన

కాంగ్రెసుపట్ల కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని వివరిస్తూ బొంబాయిలో శ్రీ డాంగే ప్రసంగం

కాంగ్రెసు సంస్థ మొత్తంగాకాక, ఆ సంస్థపై పెత్తనం వహిస్తున్న పెట్టుబడిదారులు, బడా భూస్వాములు ప్రజలకు ప్రధాన శత్రువులని వివరణ

బొంబాయి, జూన్ 23

కాంగ్రెసు అనుసరించే అభివృద్ధికర, సోషలిస్టు లక్ష్యాలను బలపరచడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, అది అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందనీ, కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ యస్ ఏ డాంగే నేడిక్కడ బొంబాయి కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన జరిగిన పార్టీ సభ్యుల సానుభూతి పరుల సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు "పోటీపార్టీ వారిలాగా మేము కాంగ్రెసునంస్థే ప్రధాన శత్రువని పరిగణించడం లేదు కాంగ్రెస్ నాయకత్వంపై అధిపత్యం వహిస్తూన్న రైతాంగాన్నీ, కార్మికవర్గాన్నీ దోచుకుంటూన్న పెట్టుబడిదారులూ, బడాభూస్వాములే మా ప్రధాన శత్రువులు" అని శ్రీ డాంగే అన్నారు.

"చాలమంది రైతులు, కార్మికుల ఆదరణ ఉన్న సంస్థ అయిన కాంగ్రెసు పూర్తిగా పెట్టుబడిదారీ సంస్థ అని ఎలా అనగలం ?" అని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌లోని పెట్టుబడిదారులనూ, దోపిడీదారులనూ ప్రతిపుటిని పోరాడడమే కమ్యూనిస్టుపార్టీ ముఖ్యవిధానం అని ఆయన తెలిపారు. "ఈ పోరాటంలో కమ్యూనిస్టుపార్టీకి సాయం చేయటానికి సిద్ధపడే ఏ కాంగ్రెసు వాది అయినాసరే మాకు మిత్రులే" అని అన్నారు.

ఆహార సమస్యపై అఖిల భారత ఉద్యమం

నిత్యావసర దొంగ వర్తకులనూ, ఆహార ధాన్యాలను దొంగతనంగా నిలవచేసే వారినీ, ఎదుర్కొని పోరాడటం ప్రతి ఒక్క కమ్యూనిస్టు యొక్క 'అభివృద్ధికామకులై నవారిందరియొక్క విధ్యుక్త ధర్మమని ఆయన నొక్కి చెప్పారు ఈ విషయమై దేశవ్యాపిత ఉద్యమం ప్రారంభించడం గురించి కమ్యూనిస్టుపార్టీ ఆలోచిస్తున్నదనికూడా ఆయన తెలిపారు. ఈ సమస్యపై అన్ని ట్రేడ్ యూనియన్లతోనూ సహకరించి కృషిచేసేందుకు కమ్యూనిస్టుపార్టీ సిద్ధమే నన్నారు.

కమ్యూనిస్టుపార్టీలోని ప్రధానమైనవిభేదానికి కారణం కాంగ్రెసుపట్ల ఎటువంటి వైఖరి అవలంబించాలన్న సమస్యే అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అనుసరించే అభివృద్ధికర విధానాలను బలపరిచేందుకు పార్టీలో మెజారిటీ సంపిద్దమై ఉండగా, మెజారిటీతో విభేదించే మైనారిటీ మాత్రం కాంగ్రెస్ పూర్తిగాఅభివృద్ధి నిరోధకమనీ, పూర్తిగా పెట్టుబడిదారీ సంస్థ అనీ అంటున్నదని ఆయన వివరించారు.

శాస్త్రీయ సహకారణ తర్కతో గురి అయినవారిని తిరిగి పార్టీలోకి రావలసిందిగా తాను ఆహ్వానిస్తున్నానని అయితే అందుకోసం సిద్ధాంతాల విషయమై రాజీ పడడానికి తానెన్నటికీ సిద్ధం కానని ఆయన ఉద్ఘాటించారు. వారు తమ దృక్పథాన్ని మార్చుకొనకపోతే, వారిపై తీసుకున్న చర్యను ఉపసంహరించే పనస్యేలేదని ఆయన స్పష్టం చేశారు. 'స్వచ్ఛమైనకమ్యూనిజం' అంటూనైనా పార్టీ ప్రచారం చేస్తున్నదానిని పోటీపార్టీవారు నమ్ముతున్నారని కనుకనే వారిని చైనా అనుచరులని అంటున్నామని శ్రీ డాంగే తెలిపారు. ప్రపంచంలోని 91 కమ్యూనిస్టుపార్టీలలో ఎనభై అయిదిటిని అభివృద్ధినిరోధకమైనవనీ, చైనా కమ్యూనిస్టుపార్టీ మరియు అనుసరించేఅరిందిని మాత్రమే నిజమైన కమ్యూనిస్టుపార్టీలనీ అనడం చిత్రమని ఆయన విమర్శించారు

భారత సరిహద్దు ప్రాంతాల రక్షణకై తీసుకోవలసిన చర్యలను సూచిస్తూ 1962 సంవత్సరంలో పార్టీ జాతీయ సమితి అమోదించిన తీర్మానాన్ని ఎందుకు అంటరత లేకో శ్రీ నంబూద్రిపాద్ సమాదానం చెప్పవలసిందిగా కోరుతున్నా నన్నారు ఈ సమాదానం వినడానికి తిరువనంతపురం వెళ్ళడానికి కూడా సిద్ధంగా ఉన్నానన్నారు.

కొత్త ప్రధాని ఎన్నిక

జవహర్‌లాల్ నెహ్రూ స్థానంలో కొత్త ప్రధానిగా శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి ఎన్నికను గురించి ప్రస్తావించి. ఈ ఎన్నికను ఏకగ్రీవంగా జరపడంలో ఔచిత్యము, దృఢమైనదనీ అరవీ సవరచి కాంగ్రెస్ సంస్థ దేశపటిష్టతకూ, సమైక్యతకూ గొప్ప సేవచేసిందని శ్రీ డాంగే వ్యాఖ్యానించారు.

నెహ్రూ మరణంవల్ల ఏర్పడిన ఖాళీని అభివృద్ధి నిరోధకశక్తులు అవకాశంగా తీసుకోకుండా నిరోధించగలశక్తి దేశంలోని విప్లవ, అభివృద్ధి కామక శక్తులకు ప్రస్తుతం లేనందువల్ల, ఐటువంటి ఐక్యత ఇప్పుడు మరింత అవసరమయిందని ఆయన వివరించారు.

నెహ్రూ మరణానంతర క్లిష్ట పరిస్థితిలో కాంగ్రెసులో చీలిక రావడం అంటే, దేశంపేట కోసం పోరాడింటో, వేటిని సాధించిందో వాటి నన్నిటినీతిరగదోడడమేఅయ్యేది. అలాజరిగితే అభివృద్ధి కామక శక్తులపైఅభివృద్ధినిరోధకులు విజయం సాధించడమే. అయేది." అని శ్రీ డాంగే అన్నారు.

సోవియట్ సహాయంతో త్వరలోనే బొకారో

సంజీవరెడ్డి ప్రకటన

తిరుపతి, జూన్ 23

సోవియట్ సహాయంతో బొకారో ఉక్కు కర్మాగారం త్వరలోనే నిర్మించబడుతుందని కేంద్ర ఉక్కుగనుల శాఖమంత్రి శ్రీ సంజీవ రెడ్డి గతరాత్రి ఇక్కడ తెలియజేశారు.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో ఆయన ప్రసంగిస్తూ ఉక్కుబోర్డు అధ్యక్షుడు, ఉక్కు గనుల మంత్రి త్వరగా కార్యదర్శి త్వరలోనే సోవియట్‌కు వెళ్ళి ఒప్పందానికి తుది రూపం ఇస్తారని శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

బిలాయ్ కర్మాగారం తన లక్ష్యాన్ని అధిగమించి ఉత్పత్తి చేస్తుందని, దుర్గాపూర్ కర్మాగారం ఉత్పత్తి లక్ష్యానికై 15 శాతం మిక్కుపుగా బిలాయ్ ఉత్పత్తి చేస్తున్నదని ఆయన అన్నారు అదే విధంగా రూర్కెలా కూడా త్వరలోనే తన లక్ష్యాన్ని చేరుకోగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రులతో సందర్శనలు

న్యూఢిల్లీ జూన్ 23

ఇక్కడ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్రాల ముఖ్య మంత్రులను కేంద్ర హోమంత్రి శ్రీ నందా నేడు సాయంత్రం కలుసుకొంటారు.

పరిపాలన కట్టడిట్టాలను గురించి, సంతానం కమిటీ సూచనలపై రాష్ట్రప్రభుత్వాలు వైఖరిని గురించి వీరు చర్చలు జరిపినారు.

వాతావరణం

మద్రాసు, జూన్ 24

26 ఉదయం వరకూ సూచన.

రాయలసీమ, కోస్తా ఆంధ్రలో అన్నిటిలోనూ తేలిక లేక ఒక మోస్తరువర్షం కురిసే సూచనలున్నాయి.

లావోస్, దక్షిణ వియత్నామ్‌లలో యుద్ధచర్యలకు అమెరికా సన్నాహం: పత్రికా గోష్ఠిలో జాన్సన్ వెల్లడి

వాషింగ్టన్, జూన్ 23

లావోస్‌లో పాథెట్‌లావో ప్రాంతాలపై "గస్తీ" తిరిగే అమెరికా యుద్ధవిమానాలు, తమపై కాల్పులు జరిగితే "ఆత్మరక్షణ" చేసుకోడానికి సిద్ధంగా ఉన్నాయని, అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు తన పత్రికాగోష్ఠిలో వెల్లడిచేశారు.

లావోస్, దక్షిణ వియత్నామ్‌ల విషయంలో అమెరికా "దృఢమైన ఖరీదు"ని అయన మరొకసారి నొక్కి చెప్పారు

ఈ రెండు దేశాల్లోనూ "శాంతిని తిరిగి స్థాపించేందుకు" అమెరికా దృఢనిర్ణయాన్ని అక్కడ "దురాక్రమణతో బాధ్యులైనవారు గుర్తిస్తున్నారు" నే తాను భావిస్తున్నానని ఆయన బెదిరించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"అగ్నేయాసియాలో ప్రమాదం ఏర్పడిందని ఇదివరలో చెప్పాను. హనోయ్ (ఉత్తర వియత్నామ్) రహస్యంగానే అయినప్పటికీ, స్పష్టంగా సాగించిన దౌర్జన్యాలూ,దురాక్రమణ వల్లఏర్పడిన ప్రమాదమే ఇది.

"అమెరికా దుందుడుకుగా వ్యవహరిస్తదనుకోవలేదు. అది విస్తృత యుద్ధాన్ని కోరడం లేదు. కాని, దౌర్జన్యాన్నీ, దురాక్రమణనూ ప్రతిపుటింపి ఆత్మరక్షణ చేసుకొంటున్న వారికి సహాయం చేసేందుకు అమెరికా తన పలాన్ని ఉపయోగించి నిశ్చయించుకుంది. మేము శాంతికామక ప్రజలం. దుర్బలులమూ, పిరికివారమూకాము.

"లావోస్‌లో కూడా ఇతరుల దురాక్రమణ దర్యలవల్లనూ, అదినమాట వారు తవ్వడం వల్లనే ఇప్పటి సమస్యలు ఏర్పడ్డాయి. అక్కడ మేము తీసుకున్న దర్యలూ వాటిని గురించి మేమన్న మాటలూ, లావోస్ ప్రభుత్వ న్యాయ సమ్మతమైన కోర్కెను అనుసరించే జరిగాయి.

"ఐరావతి అజమాయిషీ వంపం ప్రవేశించడానికి వీలులేకుండా చేసిన ప్రాంతాలపైకి, అక్కడి పరిస్థితులను చూచి రావలసిందిగా మా పైలటులను పంపుతున్నాము. తమపై కాల్పులు గనుక జరిగితే ఆత్మరక్షణ చేసుకోడానికి తమ పైలటులు సిద్ధంగా ఉన్నారు.

"అక్కడ శాంతిని భంగపరుస్తున్నదెవరు, తాము అంగీకరించిన ఒప్పందాలను పాటించేందుకు అంగీకరిస్తే తమ పాయుధ పైలటులను రేపే అపి వేస్తాము. 1962 జెనీవా నిర్ణయాలను అందరూ పాటించాలన్న దానికి మేము ప్రత్యేకంగా బలపరుస్తున్నాము.

"తమకు అవసరమయినంతకాలమూ, తాము కోరినంతకాలమూ, మా సహాయం తమకు లభిస్తుందని వియత్నామ్ ప్రజలు నమ్ముకోవచ్చున"ని జాన్సన్ అన్నారు.

"అమెరికా తనమాటనిలుపుకుంటుంది. ఇది మొత్తంఆగ్నేయాసియాభద్రతకు సంబంధించిన విషయం, మా లక్ష్య శాంతి. ఇదేరో అడవిలో సాగే గెరిల్లా యుద్ధంమాత్రమేకాదు, మానవ కార్యకలాపాలకు సంబంధించిన అన్ని రంగాలలోనూ స్వాతంత్ర్యంకోసం సాగుతున్నపోరాటమిది" అని ఆయన అన్నారు.

విజయవాడ అగ్నిప్రమాదాలు .

కమ్యూనిస్టుపార్టీలోని కలతలే కారణమని పోలీసుల ఆరోపణ

ఛార్జిషీటు రేపు దాఖలు చేయనున్నట్టు పత్రికా గోష్ఠిలో శ్రీ నంబియార్ వెల్లడి

విజయవాడ, జూన్ 24

విజయవాడపట్టణంలోని కృష్ణలంక పెట్రోల్ పేటు బాపిస్టుపాలెం, సీతన్నపేటలలో జరిగిన అగ్ని ప్రమాదాలకు స్థానిక కమ్యూనిస్టుపార్టీలోని తగాదాలే కారణమని దర్యాప్తులో తేలినట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియచేశారు. అనుమానితులపై రేపు మేజిస్ట్రేటు ఎదుట ఛార్జిషీటు పెడతామని కూడా చెప్పారు.

కృష్ణలంకలో జరిగిన రెండు అగ్ని ప్రమాదాలకు, అదే విధంగా పెట్రోల్ పేటు బాపిస్టుపాలెం, సీతన్నపేటలలో జరిగిన అగ్ని ప్రమాదాలకు స్థానిక కమ్యూనిస్టు పార్టీలోని కలతలు కారణమని ఆరోపించారు.

పట్టణంలో జరిగిన ఇతర అగ్ని ప్రమాదాలలో కొన్నింటిపై ఇ కా దర్యాప్తు జరుగుతోందనీ, మరికొన్ని యాదృచ్ఛికంగా జరిగినవని ఐ. జి. అన్నారు.

అగ్నిప్రమాదాలకు రా జకీయ స్వభావం ఉందని, కొందరు స్థానిక నాయకులు కావాలని అగ్ని ప్రమాదాలు కల్పి దారని ఇవి పట్టణానికి మాత్రమే పరిమితమయిందని ఐ. జి అన్నారు

ఈ సందర్భంలో నేడు శ్రీ పి. నాగేశ్వరరావు శ్రీ ఆర్. బి.కె. శ్రీపతి శ్రీలం మధ్యమగార్లను అరెస్టు చేశారు.

దీనితో మొత్తం అరెస్టయిన వారి సంఖ్య 84. వీరిలో 74 మంది పి 151 సెక్షనుక్రింద, ముగుర్ని 436 సెక్షనుక్రింద, ఏడుగురిని నిర్దిష్ట నేరారోపణలక్రింద అరెస్టు చేశారు.

అరెస్టయిన వారిలో 17 మందిని కొద్ది రోజుల క్రిందట బెయిల్‌పై విడుదల చేశారు.

కృష్ణాజిల్లాలో జరిగిన అగ్ని ప్రమాదాలలో కొన్ని యాదృచ్ఛికంగా జరిగాయనీ, మరికొన్ని గృహదహనాలనీ ఐ జి. అన్నారు.

బొల్లుటూరులో జరిగిన అగ్ని ప్రమాదం గృహదహనమని ఆయన పేర్కొన్నారు.

పామర్రులో జరిగిన అగ్ని ప్రమాదాలను గురించి పోలీసు దర్యాప్తు కొనసాగుతోందనీ పోరంకిలో జరిగినది యాదృచ్ఛికమనీ, దొంగ ఎల్లిలో సంభవించిన అగ్ని ప్రమాదం కుర్రవాని చిలిపిచేష్టవల్ల జరిగిందనీ శ్రీ నంబియార్ తెలియజార్చారు.

అరెస్టు చేయబడినవారిలో కొంత మంది 29వ తేదీ తరువాత విడుదలచేయబడవచ్చునని తెలిపారు.

పోలీసు బందోబస్తు మరికొంతకాలం పాటు కొనసాగుతుందనీ, ఎప్పుడు ఈ బందోబస్తు తగ్గించేదీ కానిప్పుడు చెప్పలేనని ఆయన అన్నారు.

శ్రీ నంబియార్ నేటి సాయంత్రం హైద్రాబాద్ వెళ్ళి తిరిగి 27వ తేదీన విజయవాడ వస్తారు.

అగ్ని ప్రమాదాల సందర్భంలో పట్టణప్రజల ధీరం చూపిన జాగరూకతకు, చేసిన సహాయానికి తమ అభినందనలు తెలిపారు.

పోలీసు దర్యాప్తు చాల త్వరితంగా, క్లుప్తనీయంగా జరిగిందని ఆయన తమ హర్షం ప్రకటించారు.

విజయవాడ అగ్నిప్రమాదాల సందర్భంలో రేపు ఇద్దరు వ్యక్తులపైన ఛార్జిషీటు దాఖలు చేస్తారని పి.టి ఐ, వార్తాసంస్థ తెలుపుతున్నది.

అభివృద్ధికర విధానాలకు తోడ్పాటు ప్రజావ్యతిరేకవిధానాలకు ప్రతిఘటన

కాంగ్రెసుపట్ల కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని వివరిస్తూ బొంబాయిలో శ్రీ డాంగే ప్రసంగం

కాంగ్రెసు సంస్థ మొత్తంగాకాక, ఆ సంస్థపై పెత్తనం వహిస్తున్న పెట్టుబడిదారులు, బడా భూస్వాములు ప్రజలకు ప్రధాన శత్రువులని వివరణ

బొంబాయి, జూన్ 23

కాంగ్రెసు అనుసరించే అభివృద్ధికర, సోషలిస్టు లక్ష్యాలను బలపరచడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, అది అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందనీ, కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ యస్ ఏ డాంగే నేడిక్కడ బొంబాయి కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన జరిగిన పార్టీ సభ్యుల సానుభూతి పరుల సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు "పోటీపార్టీ వారిలాగా మేము కాంగ్రెసునంస్థే ప్రధాన శత్రువని పరిగణించడం లేదు కాంగ్రెస్ నాయకత్వంపై అధిపత్యం వహిస్తూన్న రైతాంగాన్నీ, కార్మికవర్గాన్నీ దోచుకుంటూన్న పెట్టుబడిదారులూ, బడాభూస్వాములే మా ప్రధాన శత్రువులు" అని శ్రీ డాంగే అన్నారు.

"చాలమంది రైతులు, కార్మికుల ఆదరణ ఉన్న సంస్థ అయిన కాంగ్రెసు పూర్తిగా పెట్టుబడిదారీ సంస్థ అని ఎలా అనగలం ?" అని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌లోని పెట్టుబడిదారులనూ, దోపిడీదారులనూ ప్రతిపుటింపి పోరాడడమే కమ్యూనిస్టుపార్టీ ముఖ్యవిధానం అని ఆయన తెలిపారు. "ఈ పోరాటంలో కమ్యూనిస్టుపార్టీకి సాయం చేయటానికి సిద్ధపడే ఏ కాంగ్రెసు వాది అయినాసరే మాకు మిత్రులే" అని అన్నారు.

ఆహార సమస్యపై అఖిల భారత ఉద్యమం

నిత్యావసర దొంగ వర్తకులనూ, ఆహార ధాన్యాలను దొంగతనంగా నిలవచేసే వారినీ, ఎదుర్కొని పోరాడటం ప్రతి ఒక్క కమ్యూనిస్టు యొక్క 'అభివృద్ధికామకులై నవారిందరియొక్క విధ్యుక్త ధర్మమని ఆయన నొక్కి చెప్పారు ఈ విషయమై దేశవ్యాపిత ఉద్యమం ప్రారంభించడం గురించి కమ్యూనిస్టుపార్టీ ఆలోచిస్తున్నదనికూడా ఆయన తెలిపారు. ఈ సమస్యపై అన్ని ట్రేడ్ యూనియన్లతోనూ సహకరించి కృషిచేసేందుకు కమ్యూనిస్టుపార్టీ సిద్ధమే నన్నారు.

కమ్యూనిస్టుపార్టీలోని ప్రధానమైనవిభేదానికి కారణం కాంగ్రెసుపట్ల ఎటువంటి వైఖరి అవలంబించాలన్న సమస్యే అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అనుసరించే అభివృద్ధికర విధానాలను బలపరిచేందుకు పార్టీలో మెజారిటీ సంపిద్దమై ఉండగా, మెజారిటీతో విభేదించే మైనారిటీ మాత్రం కాంగ్రెస్ పూర్తిగాఅభివృద్ధి నిరోధకమనీ, పూర్తిగా పెట్టుబడిదారీ సంస్థ అనీ అంటున్నదని ఆయన వివరించారు.

శాస్త్రీయ సహకారణ తర్కతో గురి అయినవారిని తిరిగి పార్టీలోకి రావలసిందిగా తాను ఆహ్వానిస్తున్నానని అయితే అందుకోసం సిద్ధాంతా

విశాలాంధ్ర

ఆహార సంక్షోభం

ఆహార ధరలు విపరీతంగా పెరగడంవల్ల పరిస్థితులు ఆందోళనకరంగా తయారయ్యాయి వర్షాభావంవల్ల రాజస్థాన్‌లో క్షామ పరిస్థితులు ఏర్పడి ఆ రాష్ట్రంలోని ప్రజలు నానాఅవస్థలు పడుతున్న విషయం అందరికీ తెలిసినదే కాని ఇంతత్వరలో ఆహార సంక్షోభం మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్ మైసూర్ కేరళ, ఉత్తర ప్రదేశ్‌లకు వ్యాపించుతుందనిఎవరూ భావించలేదు ముఖ్యంగా ఈ సంవత్సరం దేశం మొత్తంమీద పంటల దిగుబడి సంతృప్తికరంగానే వున్నట్లు ప్రభుత్వ లెక్కలు అంచనాలు ఒక వైపున తెలుపుతుండగా రెండో వైపున మన కండ్ల ఎదుటనే ఆహార సంక్షోభం అనేక రాష్ట్రాలకు వ్యాపించుతూ వుండడం ఆశ్చర్యంగా కన్పించుతుంది

1962-63 సంవత్సరంలో భారతదేశం మొత్తంమీద 7 కోట్ల 75 లక్షల టన్నుల ఆహార ధాన్యాలుపండాయి 1963-64 లో మొత్తంపైన పంటల పరిస్థితి మెరుగ్గా ఉన్నందున 8 కోట్ల 20 లక్షల ఆహార ధాన్యాలు పండాయని ప్రభుత్వ అంచనాలు తెలుపుతున్నాయి ఐతే క్రిందటి సంవత్సరంకంటే ఈ సంవత్సరం 45 లక్షల టన్నుల ఆహార ధాన్యాలుఎక్కువగా పండినప్పటికీ ఆహార ధరలు విపరీతంగా పెరగడానికి కారణంఏమిటి?

ఇంతేగాక 1963-64 సంవత్సరంలో పి యల్ 480 ఒడంబడిక క్రింద అమెరికానుండి 45 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవడంజరిగింది అందుకొరకు సుమారు 184 కోట్ల రూపాయలు ఖర్చయింది

దేశం మొత్తంపై క్రింద పేరు కంటే అదనంగా ఆహార ధాన్యాలు పండుటేగాక విదేశాలనుండి పెద్ద ఎత్తున దిగుమతి చేసుకున్నపుడు, ఆహార ధరలు తగ్గడానికి బదులు హెచ్చడానికి కారణం ఏమిటనే ప్రశ్నకు సమాధానంగా 22 వ తేదీ హిందూపత్రిక

"ఆహార ధాన్యాల వ్యాపారాన్ని పూర్తిగా ప్రభుత్వం తీసుకోలేకుండనీ, ధరల కంట్రోలును కఠినంగా అమలు జరుపబోతుందనే కబుర్ల" వల్లనే ఆహార ధాన్యాలను దాచివేయడం జరిగివుండవచ్చునని వ్యాఖ్యానించింది ఆహార ధాన్యాల వ్యాపారాన్ని ప్రయివేటు వర్తకుల చేతుల్లోనుండి ప్రభుత్వం తీసుకోవడం పరికాదనీ, వ్యర్థంగా విపరీత ఖర్చులౌతాయని హితబోధ చేసింది

ధాన్యపు వర్తకులు గుత్తవ్యాపారుల పత్రికలుకూడా ఆహారధాన్యాల వ్యాపారం ప్రభుత్వం తీసుకోరాదని ఆందోళన ప్రారంభించాయి యుద్ధ కాలంలో ఆహార ధరల కంట్రోళ్ళు రేషనింగు వగైరా ప్రభుత్వ చర్యల వల్ల ప్రజలు ఆకోజుల్లో ఎదుర్కొన్న ఇబ్బందులను, లంచగొండి ఉద్యోగుల నిరంకుశ ప్రవర్తనను వీరు గుర్తు చేస్తున్నారు ఆహార టోకు వ్యాపారం ప్రభుత్వం చేపట్టి ఆలోచనలకు కదులుకుండితిలోదకాలిస్తే ప్రయివేటు వర్తకులకు లైసెన్సులు వగైరా బీకాకులులేకుండా స్వేచ్ఛా వ్యాపారానికి సంపూర్ణ అవకాశమిస్తే పరిస్థితి దానంతటదే చక్కబడుతుందనే ధోరణిలో స్వార్థపరులు ప్రచారం చేస్తున్నారు

గత నాలుగైదు సంవత్సరాలుగా ధరలు బాగా పెరిగినపుడు - సెప్టెంబరు అక్టోబరు నెలల్లో-ప్రజాందోళనను గుర్తించక తప్పనిసరైనపుడు రాబోవు పంటల తరుణంలో ఆహార ధాన్యాలను ప్రభుత్వమే రైతుల నుండికొనుగోలుచేస్తుందనీ, ప్రభుత్వ గోదాముల్లో నిల్వచేసి అవసరమైనప్పుడు మార్కెటుకు విడుదల చేస్తూ ధరలను అదుపులోఉంచుతామనీ వాగ్దానంచేస్తూ వచ్చింది కాని ఆచరణలో పండించే రైతులు తమ ఖర్చుల నిమిత్తం ధాన్యం అమ్ముకోవలసి వచ్చినపుడు, వ్యాపారస్తులు ధరలు తగ్గించేవారు ధరలు తగ్గుముఖం పట్టాయనేసాకుతో పంటల తరుణంలో ధాన్యం కొనుగోలు పథకాన్ని ప్రభుత్వం మానివేసేది రైతులనుండి పంటల తరుణంలో చౌకగాకొన్న ధాన్యాన్ని నిల్వచేసిన ధాన్య వ్యాపారస్తులు తరువాత ధరలు పెంచి విపరీత లాభాలు గడించుతూ వచ్చారు ఈ విషవలయం గత కొన్ని సంవత్సరాలుగా పునరావృతమౌతూ వచ్చింది

ప్రతి సంవత్సరం పంటల తరుణంలో రైతులు ధాన్యం అమ్మేటపుడుకంటే నిల్వవ్యాపారస్తుల వద్ద చేరాక ఆహార ధరలు 50 శాతం దాకా పెరిగడం పరిపాటిగావుంది అందుచేతనే వ్యాపారస్తులూ ప్రభుత్వమూ కలిసి తమ్ము దగాచేస్తున్నారనే భావం రైతాంగంలో పెరుగుతోంది

ఇందువలన ఆహారధరలను అదుపులో ఉంచుతామనే ప్రభుత్వ వాగ్దానాలను ప్రజల్లో విలువలేకుండా పోయింది ఆహార వ్యాపారస్తులకు భయమూ లేకుండా పోయింది

అందుచేతనే గత సంవత్సరాల కంటే ఈ సంవత్సరం మార్చినెల నుంచీ ఆహార ధాన్యాల ధరలు హెచ్చుగా ఉంటున్నాయి క్రిందటేడు కంటే ఈ సంవత్సరం సుమారు 30 శాతం ఆహార ధరలు హెచ్చుగా వుంటున్నాయని వివిధ ప్రాంతాల నుంచి వార్తలు వస్తున్నాయి

కొలది వారాలనుంచి పరిస్థితి మరీ విషమించింది పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర నగరాలలో పౌరులకు ఆహార దుకాణాలలో సరుకు లభ్యంగాని పరిస్థితి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ గోదాములనుంచి ఆహారం ఉరికించవలసి వచ్చింది చిల్లర వ్యాపారస్తులు తమవద్ద సరుకులేదని దుకాణాలు మూసివేసినట్లుగా పశ్చిమ బెంగాల్ వార్తలు తెలుపుతున్నాయి మైసూరు గుజరాత్, కేరళ రాష్ట్రాలు కూడ కేంద్ర ప్రభుత్వం తమకు సప్లయిలు అందచేయాలని కోరాయి

ఇలాగే పరిస్థితులు కొనసాగితే బాలఛోట్ల దొంగమార్కెటులో విపరీత ధరలకు ఆహారంకొనలేని బీద మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన క్షామానికి గురౌతారనడంలో సందేహంలేదు కాబట్టి ఢిల్లీలో జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రుల ఆహార మంత్రుల సమావేశం దేశం యావత్తుకు జాతీయ ఆహార విధానాన్ని రూపొందించవలసిఉంది. గతంలోఎలే తటపటాయింపు వైఖరిని అనుసరించితే, రాబోవు అరిష్టాలకు బాధ్యత వహించాలిసివస్తుంది

ప్రభుత్వం వెంటనే ఆహార టోకు వ్యాపారాన్ని చేపట్టాలి. వ్యాపారస్తులు చాటుగా నిల్వచేసిన ఆహార ధాన్యాలను వైటకు లాగాలి కంట్రోలుధరకు కోఆపరేటివ్‌స్టోరుల ద్వారానూ, చిల్లర దుకాణదారుల ద్వారానూ అమ్మించాలి రాబోవు పంటల తరుణంలో రైతుల నుండి న్యాయమైన ధరకుప్రభుత్వం కొని, మధ్యదళారీల దోపిడీకి అవకాశం లేకుండా ఆహార ధాన్యాలను చౌకగా ప్రజానీకమంతటికి అందించే ఏర్పాట్లు చేయాలి

కామన్‌వెల్తు సభలో ప్రధాని శాస్త్రి కర్తవ్యం

వచ్చేవారంలో కామన్వెల్తు రాజ్యాధినేతల సభ జరుగనుంది. దానికి హాజరయ్యేటందుకు ఆ వారంతంలో ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి లండన్ వెడుతున్నారు బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో మసకబారిన బంధాలను ప్రదర్శించేటందుకు ఇది సమయంకాదని చెప్పడం అవసరం దోపిడీ ప్రభుత్వం ఇటీవల ఇదివరకెన్నడూచేసి వుండనంత దుర్మార్గాలు చేసింది ప్రజాతంత్ర అంతటా జాతీయ స్వాతంత్ర్యం కోసమూ, శాంతికోసమూ పోరాడుతున్న ప్రజల అసహ్యానికి గురి అయింది.

ఇటీవల అది మానవజాతికి చేసిన అపచారాలు ఒకటీ రెండూకాదు ఆ దర్యలు కామన్‌వెల్తు అనే ఈ సంస్థకు మహావ కీర్తిని కూర్చాయి ఆ దుర్యర్యలలో కొన్నిటిని మనం ప్రతిరోజూ పత్రికలలో చూస్తూనే వున్నాం స్వాతంత్ర్య ప్రియులెవ్వరూ వానిని గమనించకుండా వుండలేదు

* బ్రిటిష్ గయానాలో దోపిడీప్రభుత్వం పనికట్టుకొని జాతిద్వేషాలు రగిల్చింది ఆ దేశం స్వాతంత్ర్యం పొందకుండా అటంక పరిచేటందుకే అవని చేసింది. లండనులోని వలస కార్యాలయం ఆదేశాలతో అక్కడి బ్రిటిష్ గవర్నరు ప్రజాభిమాన పాత్రుడైన ప్రభుత్వ పార్టీ నాయకులతో సహా ఎంతోమందిని అరెస్టు చేయించాడు వారిలో ఉపప్రధానికూడవున్నాడు. శ్రీ చెడ్డీజగన్ ప్రధుర్యాన్ని బర్తరఫుచేయడం వారి తదనంతర కార్యక్రమంలో వుంది.

బ్రిటిష్‌గయానాలో జరుగుతున్న ఘటనలను కామన్వెల్తు సమావేశం దర్శించబోదని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించడానికి సిద్ధమౌతుంది ఆలస్యం చేయలేదు బ్రిటిష్ గయానా వ్యవహారాలలో బ్రిటిష్ ప్రభుత్వం జోక్యం మానుకొనేటట్లూ అక్కడ విరజంచి పాలించే పద్ధతిని కట్టిబెట్టేటట్లూ దర్యలు తీసుకోలేకపోతే మనదేశం లండన్ సమావేశంలో పాల్గొని ప్రమోజనం లేదని శ్రీ శాస్త్రి భారత ప్రభుత్వమూ స్పష్టం చేయాలి

* రంగునివక్ష విధానాన్ని అనుసరిస్తున్న దక్షిణాఫ్రికా మీద ఆర్థిక నిర్బంధ ఆంక్షలు గింపాలని బరాబల్ వచ్చిన ప్రతిపాదనకు అవరోధాలు కలిగిందడంలో ప్రధాన పాత్ర మనదేనన్నది బ్రిటిషు ప్రభుత్వం. వెళ్ళోడు ప్రభుత్వానికి విశేషంగా అయిదాలు ఇస్తున్నదీ, దానితో పెద్దగా వ్యాపారం పాగిస్తున్నదీ బ్రిటిషు ప్రభుత్వం. దురంతములయిన జాతి ఎవక్ష విధానాలద్వారా దక్షిణాఫ్రికా పాగిస్తున్న జననిర్మూలన కార్యక్రమాలకు ప్రాణంపోస్తున్నది బ్రిటిషు పెట్టుబడులు.

రంగు వివక్షను వ్యతిరేకించి పోరాడుతున్నవారికి మాటల్లో పానుభూతి ప్రకటించి నంతమాత్రాన దక్షిణ అమెరికాలో పాసిస్టు వెళ్ళోడు నడుపుతున్న దురంతక పాలనను బ్రిటిషు (అమెరికాను) సామ్రాజ్య వాదం సమర్థిస్తూ కాపాడు కుంటూ వస్తున్న సంగతి నెవ్వరూ మరువలేరు

దక్షిణాఫ్రికాలో సాగుతున్న రంగుజాతిజన నిర్మూలనకు బ్రిటను పాయపడడం మానాలనేది భారత ప్రజ వాంఛగా బ్రిటిషు ప్రభుత్వానికి ఈ అవకాశం తీసుకొని చెప్పకపోయేటట్లయితే మన ప్రధాని లండన్ వెళ్ళడం దండుగ

* దక్షిణ అరేబియాలోని ఏడెన్ ప్రాంతపు అరబ్బు తెగల ప్రజలపై బ్రిటిష్ విమానాలు అదేపనిగా బాంబులు వేస్తున్నాయి. ఆ దర్యకు వ్యతిరేకంగా యావత్తు అరబ్బు ప్రపంచమూ కొన్నివారాలనుంచి ఏకకంఠంతో హెచ్చరిస్తూంది లండన్‌లో "కాన్స్టిట్యూషనల్ కాన్సలెన్సు" అంటూ ప్రారంభించారు అది వట్టి బూటకం అసలు ప్రజా ప్రతినిధులకు అందులో స్థానం లేదు అసమావేశం సాగుకూనేవుంది. యిక్కడ బాంబులు వేయడమూ సాగుతూనే వుంది

బాంబులువేసి ఈ భయంకర హత్యాకాండ సాగించడం ఇక ఆపాలనీ ఏడెన్, దక్షిణ అరేబియా ప్రజలకు తక్షణం స్వాతంత్ర్యం ఇవ్వాలనీ కామన్వెల్తు సమావేశంలో భారతదేశం విస్పష్టంగా చెప్పాలి

* దక్షిణరొడీషియాలోని జాతి విద్వేషపూరిత వ్యవహారాలు అందరకూ తెలిసినవే ఈ పీడక ప్రభుత్వ ప్రతినిధిని కామన్వెల్తు సమావేశంలో పాల్గొనివ్వ బోమని కామన్వెల్తులోని ఆఫ్రో - ఆసియాదేశాలు స్పష్టంగాచెప్పేశాయి, అది చాలదు దక్షిణరొడీషియాలోని ప్రజలకు పూర్తిప్రజాతంత్ర హక్కులు లభించేటట్లు చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి ఆ దేశంలో జాతివివక్ష మూసేవాడు తమనిరంకుశ పరిపాలన విస్తరించుకుండా చెయ్యాలి

యీ విషయంలో కూడా మన ప్రజల అభిప్రాయాలను శ్రీ శాస్త్రి బ్రిటిష్ ప్రధాని డగ్లస్ హోంతో అతని సహచరులకూ స్పష్టంగా చెప్పాలి

బ్రిటిష్ సామ్రాజ్యవాదం సాగిస్తున్న దుర్మార్గాలకు అంతు లేదు

వెంటనే ఈ దుర్మార్గాలను నిలవకపోతే కామన్వెల్తును విడిచిపోగలమని సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులయిన ఆసియా-ఆఫ్రికా రాజ్యాలు ఆ సమావేశంలో చెప్పవలసిన సమయమానన్నం అయింది

భారతదేశం ఈ విషయంలో ఒక ప్రత్యేక కర్తవ్యాన్ని నిర్వహించవలసి వుంది. ఒక ప్రత్యేక పాత్రనహించవలసివుంది కామన్వెల్తు సభ్య దేశాలలోని సామ్రాజ్యవాద వ్యతిరేక ఆఫ్రో ఆసియాదేశాలలో మొట్టమొదట స్వాతంత్ర్యం సంపాదించినది మనభారతదేశం ఆసియా ఆఫ్రికా దక్షిణ అమెరికాల ప్రజల స్వాతంత్ర్యానికి ఆ ఘనత కలిగించే ప్రధాన సమస్యలను లండను సమావేశంలో దర్యకు తీసుకురావడంలో భారతదేశం చొరవతీసుకోవాలి

బ్రిటిష్ గయానాలో అన్యాయం చేస్తూ కమోన్వాతం కలిగిస్తున్నవారు, దక్షిణాఫ్రికా జాతిద్వేషవాదులకు ఆయుధాలు నిస్తున్నవారు, ఏడెన్‌లో ప్రజలను హత్య చేస్తున్నవారు, దక్షిణ రొడీషియా దేశభక్తులను అణచివేయడంలో తోడ్పడుతున్నవారు ఈ కామన్వెల్తుకు అగ్రనాయకులు అందులో భారతదేశం వుండరాదు.

[న్యూఏజ్ సంపాదకీయం]

సిద్ధాంతవివాదంలో సోవియట్ పార్టీ వైఖరికి జెక్ పార్టీ తోడ్పాటు

కేంద్రకమిటీ ప్రకటన

ప్రాగ్, జూన్ 20

జెకోస్లోవాకియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ యివివరకు సమావేశాలలో ముఖ్యంగా 1963 డిసెంబరులోనూ, 1964 మార్చిలోనూ - చైనా కమ్యూనిస్టుపార్టీ మార్క్సిజానికీ, లెనినిజానికీ నానాటికీ దూరమవుతూ ప్రపంచ విప్లవ శక్తులను చీలదీస్తూన్న నందరృంగా అంతర్జాతీయకమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన పరిస్థితి గూర్చి చర్చించింది.

ప్రపంచ కమ్యూనిస్టు కార్మికపార్టీల 1957 1960 ప్రకటనలలో వెల్లడించిన అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ విధానాన్నిచైనాపార్టీనాయకులు, మార్చివేసి ఒకసిద్ధాంత కార్యక్రమాన్ని తయారు చేశారు.

బుఖారెస్టులోనూ, ముఖ్యంగా 1960 లో మాస్కోలో జరిగిన కమ్యూనిస్టు, కార్మిక పార్టీల సమావేశంలోనూ చైనా ప్రతినిధులు తప్పుడు అభిప్రాయాలను జెకోస్లోవాక్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం వ్యతిరేకించింది.

1963 జూలైలో జెకోస్లోవాక్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఒక ప్రకటన చేస్తూ చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వపు విధానాల పట్ల అందోళన వెల్లడించి అదే సమయంలో అది సోవియట్ కమ్యూనిస్టు పార్టీ యొక్క లెనినిస్టు విధానంపై జరిపే విమర్శలను ఖండించింది. సోవియటు కమ్యూనిస్టు పార్టీయొక్క, ఇతర సోదరపార్టీల యొక్క విధానాన్ని అవ్యాఖ్యానిపాలుచేయడానికై చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ విడివాదాలు, వక్రభాష్యాలు, దుష్ప్రచారం పాగించడానికి వెనుదీయలేదు.

చైనా కమ్యూనిస్టు నాయకులు సోదర పార్టీలపై తమ విమర్శలను బుద్ధిపూర్వకంగా తీవ్రంచేశారు. వాటివట్లవాడు అబద్ధపు ఆరోపణలు, విచ్ఛిన్నకర దర్యలు పాగి చారు, వారు లెనినిస్టు వ్యతిరేక కార్యాచరణమార్గాన్ని అవలు జరపడానికి ప్రయత్నిస్తున్నారు అని ప్రపంచ విప్లవోద్యమానికీ, శాంతిపోరాటానికీ దేశాల విముక్తికీ, ప్రజాస్వామ్యం సామ్యవాదాలకూ పెద్ద ప్రమాదం.

ఉద్యమ ఐక్యతకోసం బహిరంగ వాదోపవాదాలకు దిగరాదని మార్క్సిస్టు - లెనినిస్టులు భావిస్తే చైనా ప్రతినిధులు అది కేవలం వారికి వాదించేందు కేమీలేదనీ బహిరంగ దర్యలో ఓడిపోతామనే భయమనీ అంటున్నారు ఇది పిలిచిపిలిచి ప్రయత్నించి మరేమీకాదు

బహిరంగ వాదోపవాదాలు ఆపివేయాలని సోదరపార్టీలు ప్రతిపాదిస్తే చైనా నాయకులు దానిని నిర్లక్ష్యంచేసి తమ వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రంచేశారు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని చీల్చడానికి తమ కార్యక్రమానికి మద్దతు సంపాదించడానికి ముఖ తత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఇందుకు చైనా నాయకులు వివిధ దేశాలలో పార్టీ వ్యతిరేకులను కూడగట్టుకుంటూ ముఠాలను సృష్టిస్తూ వాటిని కొత్తకమ్యూనిస్టు పార్టీలలోవి చెబుతున్నారు.

ఇలా చేయడంలో వారు ప్రపంచ సామ్రాజ్యవాద అభివృద్ధి నిరోధకులకు తోడ్పడుతున్నారు. ఈ అభివృద్ధి నిరోధకులు కమ్యూనిస్టుపార్టీల చలుకులదిసి కృషిని బలహీనపరచడంలో చైనావారి విధానం తమకు సాయపడుతుందని భావిస్తూ దాని ననేక విధాల ప్రోత్సహిస్తున్నారు

చైనావారి హానికరమైన విధానం మా పార్టీ లోనూ మా దేశం లోనూ వారికిగల సంబంధాలలో కూడా ప్రతిబింబించింది ఈ రెండు దేశాలమధ్య వాణిజ్యం బాగా తగ్గిపోయిందంటే మా తప్పు కాదు.

చైనావారు మా నియమాలను ఉల్లంఘించడంవల్ల ప్రాగ్‌లోని 'స్విస్టా' వార్తాసంస్థ మూసివేయబడింది. మావట్టాలను తమపౌరులు ఉల్లంఘిస్తే చైనా అధికారులు సంతోషించి వారిని బహిరంగంగా గ్లామించారు

జెకోస్లోవాకియా సామ్యవాదానికి పరివర్తన చెందడం గురించి చైనావారికలు వక్రభాష్యాలు చేశాయి, ప్రజాస్వామిక విప్లవం నుండి సామ్యవాద విప్లవానికి పరివర్తనను గురించిన లెనినిస్టు భావాలకు అవి వక్రభాష్యాలు.

అత్యాశతో చైనా కమ్యూనిస్టు నాయకులు సుంచిచెడ్డల ఏవేవనా జ్ఞానాన్ని పోగొట్టుకొని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలహీనపరుస్తూ వీరవిహారం చేస్తున్నారు

సోవియట్ కమ్యూనిస్టు పార్టీపైన సోవియట్ దేశంపైన చైనా నాయకులు చేసే విమర్శలకు జెకోస్లోవాక్ కమ్యూనిస్టులూ, ప్రజలూ కోపోద్రిక్తులయ్యారు ఈ విమర్శలు సామ్రాజ్యవాదుల విమర్శలను జ్ఞప్తికి తెస్తున్నాయి.

శాంతి, ప్రపంచ అభ్యుదయ, విప్లవశక్తులకు మద్దతు దేశాలమధ్య స్నేహ సంబంధాలు అనే సోవియట్ విధానంపట్ల ప్రపంచ ప్రజలలో వ్యతిరేకతను రెచ్చగొట్టడంలో చైనా నాయకులు తమరాజకీయ నైతిక దారిద్ర్యాన్ని వెల్లడించుకున్నారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని అంతర్జాతీయ కమ్యూనిస్టు వుద్యమ ఐక్యతను కాపాడేందుకు దాని కృషిని మా పార్టీ హర్షిస్తూంది చైనా నాయకులకు వారి విధానాలు ఎంత ప్రమాదకరమైనవో నచ్చజెప్పడానికి విభేదాలను తొలగించడానికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఓర్పితో ఎంతో ప్రయత్నించింది కాని ఫలితం కలగలేదు

బహిరంగ వాదోపవాదాలు జరగరాదనే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ చైనా కమ్యూనిస్టు పార్టీ సాగించే విచ్ఛిన్నకర దర్యలవల్ల తీవ్ర ఎర్రతిని ఏర్పరచినే కనుక అనేక యితర సోదర పార్టీలతో కలసి మేము అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతనూ దాని లెనినిస్టు విధానాన్ని రక్షించడానికి బహిరంగంగా దీటుగా నిలబడడం హ అంతర్జాతీయ బాధ్యత అనే నిర్ణయానికి వచ్చాము

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ తన ఫిబ్రవరి సమావేశంలో జరిగిన దర్యలను బయటపెట్టి చైనా నాయకులకు తగిన జవాబిచ్చింది. జెకోస్లోవాక్ కమ్యూనిస్టు పార్టీ అందుకు తన పూర్తి అంగీకారాన్ని వెల్లడిస్తూంది

1957, 1960 ప్రకటనలలో వ్యక్తం చేయబడిన కమ్యూనిస్టు ఉద్యమ సమిష్టి లెనినిస్టు విధానాన్ని అచ్చిరంగా అమలు జరుపుతున్నదని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ తన నిష్పాక్షిక ఆచరణాత్మక కృషిద్వారా నిరూపిస్తున్నది

కమ్యూనిస్టు వుద్యమ పరిస్థితిని గురించి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సమిష్టి విధానానికనుగుణంగా మార్క్సిజం-లెనినిజం ప్రాతిపదికపై ప్రపంచ కమ్యూనిస్టుశక్తుల ఐక్యతను ఎటుతరం చేయడం గురించి చర్చించడానికి త్వరలో కమ్యూనిస్టు, కార్మికపార్టీల సమావేశం జరగాలని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ చేసిన ప్రతిపాదనను జెకోస్లోవాక్ కమ్యూనిస్టుపార్టీ పూర్తిగా బలపరుస్తూంది.

మొరార్జీ గ్రూపుచే గుజరాత్‌లో నందా వ్యతిరేక ఉద్యమం

రాజకోట జూన్ 23

కేంద్ర ప్రభుత్వంలో శ్రీ మొరార్జీదేశాయ్ చేయ్యకొనకపోవడంతో దుర్దుచెందిన గుజరాత్ కాంగ్రెసులోని ప్రధానగ్రూపు పార్టీలో నేడు విస్తృతరూపంలో తనగ్రూపుకు చెందనివారిపై దుష్ప్రచారం చేసే కార్యక్రమాన్ని చేపట్టింది దీనికి గురియైనవారిలో కేంద్ర హోంమంత్రి శ్రీ నందా కూడా ఉన్నారు.

గుజరాత్‌లోని సబర్‌కాంత్ నియోజక వర్గంనుండి లోక్‌సభకు ఎన్నికయిన శ్రీనందా కేంద్రమంత్రివర్గంలోనికి శ్రీ మొరార్జీని చేర్చుకోకుండా అటంకపరచడానికి ప్రధాన బాధ్యత వహించాడని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ నాయకులు ప్రచారం చేస్తున్నారు

గుజరాత్ కాంగ్రెసుపార్టీకి శ్రీ దేశాయి అత్యున్నత నాయకుడు" అని వారభిప్రాయపడుతున్నారు. గనుక మంత్రివర్గంలోనికి మాజీ ఆర్థిక మంత్రి ప్రవేశాన్ని సుగమం చేయాల్సిన బాధ్యత శ్రీ నందాపైన ఉంది పార్టీ యంత్రాంగంలో శ్రీ దేశాయికి శ్రీ నందా జూనియర్ అని ఈ నాయకుల అభిప్రాయం.

శ్రీ నందాను 'అభినందించటానికి "ఆయన నియోజకవర్గంలో ఎన్నికలప్రచారాన్ని సాగిస్తున్నారు శ్రీ నందాను నియోజకవర్గానికి అహ్వానించి లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సిందిగా వీరుకోరుతారట.

కేంద్ర మంత్రివర్గంలోకి శ్రీ మొరార్జీ దేశాయ్‌ని చేర్చుకోవలసిందిగా శ్రీ నందా ప్రచారం చేయాలని వీరు పట్టుపడుతున్నారు

ఈ డిమాండ్‌పై సబర్‌కాంత్ నియోజక వర్గంలోని ఓటర్లలో సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించటానికి గుజరాత్ కాంగ్రెస్ నాయకులు ఆలోచిస్తున్నారు.

నందా వ్యతిరేక ఉద్యమాన్ని లేవదీయటానికిగల అవకాశాలను పరిశీలించటానికి కొంత మంది నాయకులు సర్యనన కూడా చేస్తున్నారు.

శ్రీ నందా వీరి పైబరిని అహేదించి అసరించకపోతే, వచ్చే సాధారణ ఎన్నికలలో సబర్‌కాంత్ నియోజకవర్గం నుండి ఆయన పోటీచేయటానికి గుజరాత్ నాయకులు వ్యతిరేకంద వచ్చు.

ద.వియత్నాం ప్రజలకు తుది విజయం తథ్యం

ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హో చి మిన్ ఉద్ఘాటన

"అమెరికా సామ్రాజ్యవాదులు తమ ఆధునిక ఆయుధాలతోనూ బలంతోనూ దక్షిణ వియత్నాం ప్రజలను అణచగలమని భావిస్తున్నారు ఇది పూర్తిగా పొరపాటు యుద్ధం ఎక్కువగా కొనసాగే కొలదీ, అమెరికా సామ్రాజ్యవాదులూ వారి కీలుబొమ్మలూ విపరీత నష్టాలను పొందుతారు దక్షిణ వియత్నాం ప్రజానీకం తమ వీరోచిత పోరాటంలో సన్నిహితంగా సంఘటితులై అమెరికా ప్రజానీకంతోనహా న్యాయిస్టులూ, శాంతినీ ప్రేమించే ప్రపంచ మానవాళి అందదండలతో తుదివిజయం సాధించితీరుతార"ని ఉత్తర వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ అధ్యక్షులు హోచిమిన్ ఉద్ఘాటించారు

హెచిమిన్ పత్రికాధిపతి వర్గం సదాం దానీల్లీహనెబెర్లీ అ దారి యెరిలకు మే 7 వ తేదీన ఉత్తర వియత్నాం ప్రజారిపబ్లిక్ అధ్యక్షులు హోచిమిన్ ఇంటర్వ్యూ ఇచ్చారు

ఈ సందర్భంలో జరిగిన గోష్ఠిలోసదాం హుసెబెర్లీ ప్రశ్నలకు అధ్యక్షులు హోచిమిన్ ఇచ్చిన సమాధానాలను ఈ క్రింద ఇస్తున్నాం

ప్రశ్న: ప్రస్తుతం వియత్నాం ప్రజాస్వామిక రిపబ్లిక్ (ఉత్తర వియత్నాం) ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలేమిటి?

సమాధానం ఉత్తర వియత్నాంలో సోషలిస్టు నిర్మాణానికి కృషిచేయటం మొదటి సందర్భప్రణాళిక లక్ష్యాలను జయప్రదంగా నెరవేర్చడానికి దేశభక్తియుత పోటీలో కృషిని ద్విగుణీకృతం చేయడం

— ప్రజలజీవన పరిస్థితులను క్రమేణా అభివృద్ధి పర్చడం, నిరంతరం వస్తు సంపదను పెంచడానికి ప్రజల సాంస్కృతిక సంక్షేమానికి కృషి చేయడం.

—జెనీవా ఒప్పందాలకు అనుగుణంగా స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం ప్రాతిపదికలుగా దేశాన్ని శాంతియుత ఏకీకరణకు అదందల దీక్షతో పోరాటం సాగించడం.

ఇవీ వియత్నాం ప్రజాస్వామిక రిపబ్లిక్ ప్రస్తుత ప్రధాన సమస్యలు.

ప్రశ్న: దక్షిణ వియత్నాంలో కొనసాగుతున్నయుద్ధం వియత్నాం ప్రజాస్వామిక రిపబ్లిక్ (ఉత్తర వియత్నాం)పై ఎట్టి ప్రభావాన్ని కలిగిస్తుంది?

జవాబు: వియత్నాం ఒక్కటే, వియత్నాం ప్రజానీక మంతా ఒక్కటే మా దేశంలో సగభాగంపై అమెరికా సామ్రాజ్యవాదులు దురాక్రమణ గావించారు. అక్కడ ప్రజానీకంపైవారు (అమెరికా సామ్రాజ్యవాదులు) ప్రకటించని యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. నేటికి పని సంవత్సరాలుగా అమెరికా సామ్రాజ్యవాదులూ వారి తాబేదార్లూ ఇంతోటైనాపై 1954 జెనీవా ఒప్పందాలను మొత్తంగా భగ్నం గావించారు. దక్షిణ వియత్నాంలో లెక్క లేనన్ని నేరాలను చేశారు.

సామ్రాజ్యవాద వ్యతిరేకత

అక్కడ పాసిస్టు మూకలను ప్రేరేపించి ప్రజానీకం అసహ్యించుకున్న విధంగానే మా యావత్తు ప్రజానీకం క్రూరులైన అమెరికా సామ్రాజ్యవాదులను తీవ్రంగా ద్వేషిస్తున్నారు దక్షిణ వియత్నాం ప్రజానీకం ఆత్మరక్షణకు విధిగా ఆయుధాలను చేపట్టవలసి వచ్చింది. న్యాయమైన ఈ పోరాటాన్ని సర్వశక్తులూ బలపర్చడం ఉత్తర వియత్నాం ప్రజల సహజ కర్తవ్యం. దక్షిణ వియత్నాంలో ప్రస్తుతం అమెరికా కొనసాగిస్తున్న యుద్ధం ఉత్తర వియత్నాం ప్రజల శాంతియుత కృషికి తీవ్రమైన నష్టాలుగా పరిణమించింది. అందువల్ల అమెరికా సామ్రాజ్యవాదులు, వారి తాబేదార్ల కష్టాలు దర్యల నన్నింటినీ, నమ్మచేయడానికీ, వియత్నాం ప్రజాస్వామిక రిపబ్లిక్ నిర్మాణ కృషిని భగ్నం గావించడానికి వారు తలపెట్టిన ప్రయత్నాలను విఫల మైన రిందడానికి మేం సర్వదా అన్నమత్తులమై ఎదురుగా ఉన్నాం.

ప్రశ్న: మీ దృష్టిలో ఈ యుద్ధానికి పైనిక పరిష్కారం ఏమైనఉందా?

జవాబు: అమెరికా సామ్రాజ్యవాదులు తమ ఆధునిక మారణాయుధాలతోటి బలంతోటి దక్షిణవియత్నాం ప్రజానీకాన్నిఅణచగలమని నమ్ముతున్నారు ఇది పూర్తిగా పొరపాటు వాస్తవంలో యుద్ధం ఎక్కువగా కొనసాగే కొద్దీ అమెరికా సామ్రాజ్యవాదులూ, వారి కీలుబొమ్మలూ ఎక్కువగా అపజయాలనే పొందుతారు, దక్షిణ వియత్నాం ప్రజానీకం తమ వీరోచిత పోరాటంలో సన్నిహితంగా సంఘటితులై. అమెరికా ప్రజానీకంతోసహా శాంతిని, న్యాయాన్ని ప్రేమించే మొత్తం ప్రపంచ ప్రజానీకం అందదండలతో తియగు నేటికి రీతిగా తుది విజయం సాధించి తీరుతారు

ప



గుత్తపెట్టుబడిదారీ దోపిడీపై కార్మికవర్గం ఎదురుదాడి

1963-64 లో పెట్టుబడిదారీ దేశాలలో అపూర్వమైన సమ్మెల వెల్లువ

[పెట్టుబడిదారీ ప్రపంచమంతటా గుత్త పెట్టుబడిదారీ సంస్థలు కార్మికవర్గం జీవిత పరిస్థితుల్ని దెబ్బతీయడానికి పెద్దపెట్టున ప్రయత్నిస్తున్నవి కార్మికవర్గం. యీ దాడిని పతిఘటించి ఆత్మరక్షణ చేసుకోవడానికి మాత్రమే పరిమిత మవకుండా యెదురుదాడి కూడా ప్రారంభించింది 1963 సంవత్సర కాలంలోనూ 1964 తొలి అర్ధభాగంలో పెట్టుబడిదారీ ప్రపంచమంతటా జరిగిన భారీయెత్తు సమ్మెపోరాటాలు యిదే విషయాన్ని తెలియ జేస్తున్నవి.

"కార్మికవర్గ ఐక్యత పెరుగుదల, ప్రేడ్ యూనియన్ ఉద్యమం" అనే శీర్షికతో "శాంతి, స్వాతంత్ర్యం సోషలిజం" అనే మార్క్సిస్టు సిద్ధాంత పత్రిక మే నెల సంచికలో ప్రపంచ కార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి లూయీసాయాన్ వ్రాసిన ఒక సుదీర్ఘ వ్యాసంలో ఒక భాగాన్ని సంక్షిప్త రూపంలో ఈవారం ప్రచురిస్తున్నాం—సం]

గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థ తమ ప్రయోజనాలపై జరిపే దాడులను కార్మికవరం దాటుకుగా త్రిప్పికొడుతూవుంది. గత ఒక సంవత్సరకాలంలో అవర్గం అనేక పెద్ద పెద్ద పోరాటాలను జరిపి గణనీయమైన విజయాలనుకూడా పొందింది ఈ సంవత్సరం మేదినోత్సవం సందర్భంగా వెల్లైన ప్రధాన అంశం యిదే. అంతర్జాతీయ కార్మికవర్గంయొక్క పోరాట విజయాలు రాజకీయరంగంలోగూడా ప్రతిబింబించుతున్నవి. అంతర్జాతీయ ఉద్రిక్తతలలో కొంత సడలింపు కన్పించింది శాంతియుత సహజీవన వ్యవస్థకు ప్రాతమికమైన పునాది యేర్పడింది సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఇనుమడించాయి అనేకరంగాలలో సామ్రాజ్యవాద దురాక్రమణ నిలువరించబడింది.

గుత్తపెట్టుబడిదారీ దాడి కార్మికవర్గం ఎదురుదాడి

అంతర్జాతీయ పెట్టుబడుల పుంజీకరణ శాస్త్రీకరణ బాగ్ ఎప్పుడు పొగుతూవుంది. సాంకేతికరంగంలో సాంకేతికాభివృద్ధి. ప్రత్యేక విభాగాలలో నైపుణ్యాభివృద్ధి పెరుగుతూ వుంటే దీని ఫలితంగా కార్మికవరంపై గుత్తపెట్టుబడుల దోపిడి తీవ్ర మౌతూంది. అంతర్జాతీయ మార్కెట్లకోసం సాగుతున్న తీవ్ర పోటీ ఫలితంగా పెరుగుతున్న వుత్పత్తి యిత్యాది ఖర్చుల భారాన్ని గుత్త పెట్టుబడిదారీ వర్గాలు కార్మికవర్గం పైకి నెట్టివేస్తున్నవి యూరప్ వుమ్మడి మార్కెట్ లాంటి యేర్పాట్లద్వారావారు పాదింపగోరుతున్నది యిదే. ఫలితంగా జాతీయ స్థాయిలోనూ అంతర్జాతీయ స్థాయిలో గూడా ఈ గుత్తాధిపత్య సంస్థలమధ్య పైరు ధ్యాలు పెరుగుతున్నవి తోడ్తో ఈ సంస్థల లాభాలు విపరీతంగా పెరుగు తున్నవి.

ఈ సంస్థలు ఆయాదేశాల ప్రభుత్వాలపై తమ పట్టును మరింత గట్టిపరుచు కొంటున్నవి జాతీయ ప్రయోజనాల పేరుతో రాజ్యాంగ యంత్రాన్ని తమవర్గ స్వార్థంకోసం వినియోగించు కుంటున్నవి. గరిష్ఠ లాభాలను ఒడుపుకుంటున్నవి; తమ పర ప్రయోజనాలకు అనువుగా జాతీయాదాయంపెంపుదీని సాధిస్తున్నవి

ఉత్పత్తి పాదనాలనూ పంపిణీ యంత్రాంగాన్ని గుప్పిటలో పెట్టుకొన్న బ్యాంకులు,ప్రజా జీవిత రంగాలన్నింటినీ ఆవరిస్తున్నవి. తమ ప్రయోజనాల సాధనకోసం. అనేక దేశాలలో సైనికపాలనను నెలకొల్పడం కార్మికసంఘాల హక్కులను హరించడం సమ్మె హక్కులాగి వేయడంలాంటి దర్యలకు తలపడ్తున్నవి.

గుత్తపెట్టుబడిదారీ వర్గాలు సాగిస్తున్న ఈ దోపిడి ఆయా దేశాల ప్రజల జీవితంలో చాలా స్పష్టంగా కొట్టవచ్చినట్లు కన్పిస్తూనే వుంది, ప్రజా జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతున్నవి ద్రవ్యహీనతా ముప్టే వేతనాలకూ నిజవేతనాలకూ వర్య అభావం పెరుగుతూ వుంది. పైగా ప్రత్యక్ష ప్రత్యక్ష పన్నులద్వారా వారి కొనుగోలుశక్తి తుదించి వేయబడుతూవుంది అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాలలో అరువు కొనుగోలుపద్ధతి ద్వారా కూడా సాధారణ ప్రజలు దోచివేయబడుతున్నారు.

సాంకేతికాభివృద్ధి పరిశ్రమలలో స్వయంచాలక యంత్రాల ప్రవేశద్వారా నిరుద్యోగం పెరుగుతూవుంది; శ్రామిక ప్రజల జీవిత పరిస్థితులు దుర్భరమౌతున్నవి

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో గూడా, వలస వ్యవస్థవారసత్వ ఫలితంగా జీవితావసర వస్తువుల ధరలు పెరుగుదల, త్రివ నిరుద్యోగం, ఆకలి బాధలు తాండవిస్తున్నవి.

కార్మికవర్గ ప్రతిఘటన కార్మికవర్గం యీ దుర్భర పరిస్థితులను ప్రతిఘటింపమేగాక ఐలంగా ఎదురు దాడి చేస్తున్నదిగూడా పశ్చిమ యూరప్ అమెరికా ఆసియా ఆఫ్రికా దేశాలలో సర్వత్రా యీ పరిస్థితి గోచరిస్తూ వుంది.

ఫ్రాన్సు ఇటలీ, జపాన్ స్పెయిన్ అర్జెంటీనా, ఉరుగ్వే చిలీ మొదలైన దేశాలలో యిటీవల దక్కార్మికవరం అనేక పెద్ద పోరాటాలను నిర్వర్తించింది. ఈ పోరాటాలన్నీ పెట్టుబడిదారీ వుత్పత్తివ్యవస్థలోనిమౌలికమైన పైరుద్యాలనే వెల్లడిస్తున్నవి గుత్తబడిదారీ వర్గపు దుష్టవాంఛలను ప్రతిఘటించడానికి, కార్మికవర్గ ఐక్యత ఆవశ్యకతనుగూడా యీ పోరాటాలు రూపొందించుతున్నాయి గుత్తపెట్టుబడిదారీ వర్గాల చెప్పుచేతల్లో మెలిగే కొందరు కార్మిక నాయకులు ప్రదారం చేసే వర్గ సామరస్య సిద్ధాంతాలు విరాకోడుతనం అట్టడుగు లవుగూపుంచినిసర్వవర్గపోరాటమేకర్యమనే భావం బలపడుతూవుంది.

ఈ సమ్మె పోరాటాల ప్రధాన లక్ష్యం ప్రాథమికమైన ఆర్థిక, ట్రేడ్ యూనియన్ హక్కుల శ్రేయస్సుకు సంబంధించినవి. అంతర్జాతీయ కార్మికవర్గం ఆర్థిక పోరాటాలు రాజకీయరంగంలోగూడా ప్రతిబింబించుతున్నవి. అంతర్జాతీయ ఉద్రిక్తతలలో కొంత సడలింపు కన్పించింది శాంతియుత సహజీవన వ్యవస్థకు ప్రాతమికమైన పునాది యేర్పడింది సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఇనుమడించాయి అనేకరంగాలలో సామ్రాజ్యవాద దురాక్రమణ నిలువరించబడింది.

గుత్తపెట్టుబడిదారీ దాడి కార్మికవర్గం ఎదురుదాడి

అంతర్జాతీయ పెట్టుబడుల పుంజీకరణ శాస్త్రీకరణ బాగ్ ఎప్పుడు పొగుతూవుంది. సాంకేతికరంగంలో సాంకేతికాభివృద్ధి. ప్రత్యేక విభాగాలలో నైపుణ్యాభివృద్ధి పెరుగుతూ వుంటే దీని ఫలితంగా కార్మికవరంపై గుత్తపెట్టుబడుల దోపిడి తీవ్ర మౌతూంది. అంతర్జాతీయ మార్కెట్లకోసం సాగుతున్న తీవ్ర పోటీ ఫలితంగా పెరుగుతున్న వుత్పత్తి యిత్యాది ఖర్చుల భారాన్ని గుత్తపెట్టుబడిదారీ వర్గాలు కార్మికవర్గం పైకి నెట్టివేస్తున్నవి యూరప్ వుమ్మడి మార్కెట్ లాంటి యేర్పాట్లద్వారావారు పాదింపగోరుతున్నది యిదే. ఫలితంగా జాతీయ స్థాయిలోనూ అంతర్జాతీయ స్థాయిలో గూడా ఈ గుత్తాధిపత్య సంస్థలమధ్య పైరుధ్యాలు పెరుగుతున్నవి తోడ్తో ఈ సంస్థల లాభాలు విపరీతంగా పెరుగు తున్నవి.

ఈ సంస్థలు ఆయాదేశాల ప్రభుత్వాలపై తమ పట్టును మరింత గట్టిపరుచు కొంటున్నవి జాతీయ ప్రయోజనాల పేరుతో రాజ్యాంగ యంత్రాన్ని తమవర్గ స్వార్థంకోసం వినియోగించు కుంటున్నవి; గరిష్ఠ లాభాలను ఒడుపుకుంటున్నవి; తమ పర ప్రయోజనాలకు అనువుగా జాతీయాదాయంపెంపుదీని సాధిస్తున్నవి

ఉత్పత్తి పాదనాలనూ పంపిణీ యంత్రాంగాన్ని గుప్పిటలో పెట్టుకొన్న బ్యాంకులు,ప్రజా జీవిత రంగాలన్నింటినీ ఆవరిస్తున్నవి. తమ ప్రయోజనాల సాధనకోసం. అనేక దేశాలలో సైనికపాలనను నెలకొల్పడం కార్మికసంఘాల హక్కులను హరించడం సమ్మె హక్కులాగి వేయడంలాంటి దర్యలకు తలపడ్తున్నవి.

గుత్తపెట్టుబడిదారీ వర్గాలు సాగిస్తున్న ఈ దోపిడి ఆయా దేశాల ప్రజల జీవితంలో చాలా స్పష్టంగా కొట్టవచ్చినట్లు కన్పిస్తూనే వుంది, ప్రజా జీవితావసర వస్తువుల ధరలు పెరుగుతున్నవి ద్రవ్యహీనతా ముప్టే వేతనాలకూ నిజవేతనాలకూ వర్య అభావం పెరుగుతూ వుంది. పైగా ప్రత్యక్ష ప్రత్యక్ష పన్నులద్వారా వారి కొనుగోలుశక్తి తుదించి వేయబడుతూవుంది అభివృద్ధిచెందిన పెట్టుబడిదారీ దేశాలలో అరువు కొనుగోలుపద్ధతి ద్వారా కూడా సాధారణ ప్రజలు దోచివేయబడుతున్నారు.

సాంకేతికాభివృద్ధి పరిశ్రమలలో స్వయంచాలక యంత్రాల ప్రవేశద్వారా నిరుద్యోగం పెరుగుతూవుంది; శ్రామిక ప్రజల జీవిత పరిస్థితులు దుర్భరమౌతున్నవి

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో గూడా, వలస వ్యవస్థవారసత్వ ఫలితంగా జీవితావసర వస్తువుల ధరల పెరుగుదల, త్రివ నిరుద్యోగం, ఆకలి బాధలు తాండవిస్తున్నవి.

కార్మికవర్గ ప్రతిఘటన కార్మికవర్గం యీ దుర్భర పరిస్థితులను ప్రతిఘటింపమేగాక ఐలంగా ఎదురు దాడి చేస్తున్నదిగూడా పశ్చిమ యూరప్ అమెరికా ఆసియా ఆఫ్రికా దేశాలలో సర్వత్రా యీ పరిస్థితి గోచరిస్తూ వుంది.

ఫ్రాన్సు ఇటలీ, జపాన్ స్పెయిన్ అర్జెంటీనా, ఉరుగ్వే చిలీ మొదలైన దేశాలలో యిటీవల దక్కార్మికవరం అనేక పెద్ద పోరాటాలను నిర్వర్తించింది. ఈ పోరాటాలన్నీ పెట్టుబడిదారీ వుత్పత్తివ్యవస్థలోనిమౌలికమైన పైరుద్యాలనే వెల్లడిస్తున్నవి గుత్తబడిదారీ వర్గపు దుష్టవాంఛలను ప్రతిఘటించడానికి,

1964

ఇటలీ: జనవరిలో రెండు దేశవ్యాపిత సమ్మెలు జరిగాయి 4 లక్షల మంది పౌర కార్మికులు, 80 000 మంది జనుము, పుక్కు పరిశ్రమ యింజనీరింగు పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు

ఫిబ్రవరిలో హెచ్చు వేతనాలకోసం 17 50 000 మంది గవర్నమెంటు వుద్యోగులు సమ్మెచేశారు. రసాయనిక పరిశ్రమ మందుల పరిశ్రమ కార్మికులు రెండు లక్షల మంది, వైద్య వృత్తిలో సహాయకులు, రేడియో టెలివిజన్ పనివారు మరో లక్షమంది కూడా సమ్మెల్లో పాల్గొన్నారు.

మార్చినెలలో విమిలియా - రోమాన్ని ప్రాంతంలో స్త్రీ కార్మికులు 48 గంటల పాటు సమ్మె చేశారు

ఫిబ్రవరి తొలిభాగంలో 5 లక్షలమంది రైల్వే కమ్యూనికేషన్ల పనివారు ధరల పెరుగుదలకు అనుగుణమైన హెచ్చు వేతనాలకోసం సమ్మెచేశారు, కొత్త వేతనాలఒప్పందం మీద సంతకాలు చేస్తూ, 1,35 000 మంది బూట్ల పరిశ్రమ పనివారు సమ్మె చేశారు.

ఫ్రాన్స్: పనులమండి యీరుమ్మడి తొలగింపులకు నిరసనగా జనవరి 22న 80 000 మంది సేంట్‌నజార్ నగరంలో ప్రదర్శనలు జరిపారు

ఫిబ్రవరిలో ఉన్నత విద్యాసంస్థలలోనూ సెకండరీ స్కూళ్ళలోను పనిచేసే 45,000 మంది రెండు రోజులపాటు సమ్మెచేశారు.

మార్చి 18 ప్రభుత్వ రంగంలో పరిశ్రమల కార్మికులు, ఆఫీసు వుద్యోగులు సమ్మె చేశారు ప్రయివేటు పరిశ్రమల కార్మికులు వారిని సమర్థిస్తూ సమ్మెచేశారు, 80 లక్షల మంది, యీ సమ్మెలోపాల్గొన్నారు

ఏప్రిల్‌లో 10 లక్షల మంది ఒక రోజు జనరల్ సమ్మె చేశారు.

జపాన్: యూనియన్ దేశాలతో సరి సమానంగా కనీస వేతనాల స్థాయి పెరగాలని కోరుతూ ఒక జనరల్ సమ్మె జరిగింది. 65 లక్షల పర్యవసానం కలిగిన 150 పారిశ్రామిక యూనియన్లు యీ సమ్మెకు బలపరిచాయి.

అమెరికా: ప్లింట్ మిచిగాన్ నగరాలలోని జనరల్ మోటార్ కార్మికులు 15 000 మంది 8 రోజులపాటు తమ పనిముట్లను క్రింద పెట్టివేసి (టూల్స్‌డౌన్) సమ్మెచేశారు తమపై ఎనిరంపించినందుకు నిరసనగా వారి సమ్మెచేశారు. జనవరి నెల మొత్తం మీద 70 సమ్మెలు జరిగాయి

బ్రిటన్, జనవరి- ఫిబ్రవరి మాసాలలో మాంచెస్టర్, గ్లాస్గో, హల్‌లోవేలలో 6వేలమంది డాక్ కార్మికులు తమ పనిపరిస్థితులను అభివృద్ధిపరుచుకోవడంకోసం సమ్మెచేశారు.

స్పెయిన్: మార్చి నెలలో కొత్తవేతన ఒప్పందంకోసం రయోటింలో రాగి గనుల కార్మికులు 8 000 మంది సమ్మెచేశారు 10 రోజులపాటు సమ్మెచేసి మిగతా మెటలర్జికా

రచన

లూయీసాయన్

యూనియన్ హక్కుకు శ్రేష్ఠంగా వుంటున్నవి. ఈ సమ్మె పోరాటాలు అనేక సందర్భాలలో యితరత్రా జరిగే ప్రజాస్వామిక పోరాటాలతో మేళవింపు చెందుతున్నవి.

ఈ సమ్మె పోరాటాల వెల్లువలో మరో విశిష్టమైన విషయం మేమరకోడ్ అనేక నూతన పోరాట స్వరూపాలు ఆవిర్భవిస్తున్నవి విస్తృతమైన పోరాటాలలో గడించిన అనుభవాల ఫలితంగా ఆ యా పరిస్థితులకు అనువుగా పోరాటరూపాలు రూపొందుతున్నవి.

ఈ పోరాటా లన్నింటిలో అపూర్వమైన త్యాగనటిమ శ్రామిక వర్గ అంతర్జాతీయత వ్యక్తమౌతున్నవి.

అనేక సందర్భాలలో పాలక వర్గాలు గుత్తాధిపత్య సంస్థలూ, యీ పోరాటాలకు లొంగవలసి వస్తూవుంది. కార్మికవర్గానికి గణనీయమైన సౌకర్యాలు లభిస్తున్నవి దీని ఫలితంగా కార్మికోద్యమం బలపడుతూ వుంది.

ఇంత మాత్రానే, పాంప్రదాయికమైన కార్మిక వర్గపోరాట స్వరూపాలకు కాలం తీరిపోయిందని భావించడానికి విల్లేదు,

గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థ నానాటికిమరింత విస్తారంగా అంతర్జాతీయస్వభావాన్ని సంతరించుకు టూవు ఉన్న కార్మికవుద్యమంపై తన దాడికి అనేక కొత్తపద్ధతులను చేపట్టూవుంది. అందుకు కార్మిక వర్గం కూడా మరిత పటిష్ఠమైన పోరాట స్వరూపాలను సృష్టించుకోవలసి వుంటుంది అంతర్జాతీయంగా గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగే పోరాటాన్ని సమన్వయపర్చుకోవలసి వుంటుంది.

1963 లో సమ్మెలు

ఫ్రాన్స్: ఈ ఒక్క సంవత్సరం కాలంలో గత పదేండ్ల వ్యవధిలో యేనాడూ జరగనన్ని సమ్మెలు జరిగాయి. ఒక కోటి పనిరోజులు నష్టపడ్డవి.

అమెరికా 3 408 సమ్మెలు జరిగాయి వీటిలో 10 30,000 మంది పాల్గొన్నారు.

గ్రీస్ పదిలక్షల మంది కార్మికులు ఆఫీసు వుద్యోగులు సమ్మెలు చేశారు.

హాలెండ్ 37, 750 పని దినాలు నష్టమైనాయి 1962 లో నష్టమైన పని రోజులు 9 000 మాత్రమే.

దక్షిణ కొరియా నవంబర్ డిసెంబర్ మాసాల్లో 4 లక్షల మంది కార్మికులు సమ్మె చేశారు.

జౌళి పరిశ్రమలో కనీస వేతనాలు-కరువు భత్యం

కేంద్ర రాష్ట్రం	కనీస మూలవేతనం	కరువు భత్యం ఫిబ్రవరి 1964	కరువు భత్యం జనవరి 1964	కరువు భత్యం ఫిబ్రవరి 1963
బొంబాయి	40 00	107 55	107 00	94 25
అహ్మదాబాద్	35 00	99 98	99 22	83 45
షోలాపూర్	34 00	81 64	74 62	78 00
బరోడా	36 00	89 99	89 30	75 10
ఇందోర్	38 00	69 58	69 58	69 19
నాగపూర్	32 00	73 40	71 77	67 17
మద్రాస్	36 00	88 66	88 66	82 70
కాన్పూర్	38 00	73 41	73 55	63 91
ప. బెంగాల్	36.17	55 36	52 95	50 18

ఇండియన్ లేబర్ జర్నల్ మే, 1964 సంచిక.

చీరాల మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

చీరాల జూన్ 22

1964 ఏప్రిల్‌నుండి ప్రభుత్వంవారు 150 రూపాయలలోపు జీతాలవారికి అదనపు కరువు భత్యము నెలకు రు 5 లు పెంచినారు కాని అతి విక్షిప్తమైన పనులు చేస్తూ దాదాపు వంద జీతాలతో బాధపడుచున్న మునిసిపల్ కార్మికులకు ఈ అదనపు కరువుభత్యము వర్తింపజేయనందుకు నిరసనగా జూలై రెండవతేదీన సమ్మె చేయుటకు చీరాల మునిసిపల్ కార్మికులు నిర్ణయించారు. ఇందుకు అవసరమైన నోటీసులను అధికారులకు, మునిసిపల్ మంత్రికి పంపించారు.

కంపెనీ కార్మికులు అరెస్టయిన తమ సంఘ కార్యకర్తల విడుదల పాధించుకున్నారు

బెల్జియం: రిఫెంట్ నగరంలో 8000 మంది లోహకార్మికులు సమ్మెచేశారు మాసాంతంలో ఫ్లాండర్స్‌లో మరో 15,000 మంది టూల్స్‌డౌన్ సమ్మెచేశారు.

స్వీడన్: మార్చ్ మాసాంతానికిరేడియో, టెలివిజన్ కార్మికుల 111 రోజుల సమ్మె పాక్షిక విజయంతో ముగిసింది.

ఇజాయిల్: జనవరిలో 15 000మంది ప్రాథమికోపాధ్యాయులు హెచ్చు జీతాలకోసం సమ్మె చేశారు. మార్చ్‌లో రైల్వే కార్మికులు సమ్మెచేశారు.

పనామా: కాలువ ప్రాంతంలో విద్యార్థి ప్రదర్శనలపై అమెరికన్ పైనిక కాల్పులకు నిరసనగా జనరల్‌సమ్మె చేశారు.

చిలీ: ఫిబ్రవరి 13 న హెచ్చు వేతనాలకోసం రెండు లక్షలమంది ప్రభుత్వ రంగ కార్మికులు, గుమాస్తాలు ఒకరోజల్లా జనరల్ సమ్మె జరిగింది.

మార్చిలో 3½ వేల రాగిగని కార్మికులు 6 వారాల సమ్మె ఎజయవంతంగా ముగిసింది. ఎల్ర్‌లో అధికధరలకు వ్యతిరేకంగాప్రభుత్వ ప్రయివేటు రంగాలలోని లక్షలాది కార్మికులు మూడురోజులపాటు జనరల్‌సమ్మె చేశారు.

పెరు: 25 వేలమంది వైద్య వుద్యోగులు సమ్మె చేశారు.

ఏప్రిలలో రేవు కార్మికుల సమ్మెను పురస్కరించుకొని ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించింది.

అర్జెంటినా: రైళ్ళు, ఓడ రేవులు తాళ్ళు, లోహం, రబ్బరు పరిశ్రమలలో పెద్ద సమ్మెలు జరిగాయి.

ఉత్తర రొడీషియా మార్చిలో 3 వేల మంది గని, కార్మికులు ద్రవ్య రూపంలోగాక వస్తురూపంలో వేతనాలు చెల్లించాలని సమ్మె చేశారు

ఆస్ట్రేలియా మార్చిలో విక్టోరియా రాష్ట్రంలో 2,3000 వేల మంది రైల్వే కార్మికులు ఒక రోజు జనరల్ సమ్మె చేశారు

దక్షిణ కొరియా జనవరిలో ఒక లక్ష 66 వేల మంది కార్మికులు సమ్మె చేశారు.

మంత్రి శ్రీ ఏ వి సుబ్బారెడ్డి జూన్ 28 న శేడీన నాగార్జున సాగర్ వెళ్ళి 24 న హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

కార్మిక సంఘాల్లో అధికార జోక్యం

ఆంధ్రతంతి-తపాల ఉద్యోగులయూనియన్ నాయకుని తీవ్రనిరసన

"నివిదవరి శమలను నిర్వహిస్తున్న కొందరు ఉన్నత ప్రభుత్వాధికారుల దర్యలు యిటీవల చాలా చిలిసిగా వుంటున్నాయి వారు కార్మికుల ఉద్యోగుల సంఘాల వ్యవహారాలలో అక్రమంగా జోక్యం కల్పించుకుంటున్నారు. పని వారికి నిజంగా ప్రాతినిధ్యం వహిస్తూ చురుకుగా పనిచేసే ఐలమైన ట్రేడ్‌యూనియన్ సహకారాన్ని పాడు పొంద గోరుతున్నారో లేదో నిష్కర్షగా తేల్చి చెప్పాలి." అంటూ యీ నెల రెండవ వారంలో కర్నూలులో జరిగిన అ భారత పెరిగ్రాఫ్ యింజనీరింగ్ లైన్ స్టాఫ్ నాగభూషణ వుద్యోగుల ఆంధ్ర ప్రాంతీయ వార్షిక సభలో యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. లక్ష్మీ నరసింహం సవాలు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టంగా ప్రకటించబడాలని ఆయన కోరారు.

మే నెలలో మహబూబ్‌నగర్‌లో జరిగిన తృతీయశ్రేణి తపాలా వుద్యోగుల సభ వందర్భంలో జరిగిన ఒక పుదంతాన్ని ఆయన యీ సందర్భంలో ప్రస్తావించారు.

ఆ మహాసభ సందర్భంలో స్థానిక పోస్టల్ సూపరింటెండెంట్ యూనియన్ ఎన్నికల్లో అక్రమ జోక్యానికి పూనుకున్నారు తన చెప్పుచేతల్లో వుండేవారిని వ్యక్తులను యూనియన్‌లో ప్రవేశపెట్టడానికి దాహాటంగా ప్రయత్నించారు పోస్టు మాస్టర్ జనరల్ ఆ దేశాలసేరకే తాపీ విధంగా చేస్తున్నారనీ యూనియన్ ఎన్నిక ఫలితాలు తనకు యిష్టంగా లేకపోతే, కొంతమంది వుద్యోగులను మారుమూల ప్రాంతాలకు బదిలీ చేయించి యిబ్బందుల పాలుజేస్తానని ఆలాంటివారి ఒక పెద్ద జాబితా తనవద్ద సిద్ధంగా వుందని ఆయన తన అనుచరులద్వారా వుద్యోగులను బెదిరించారు.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య తపాలా బోర్డు సభ్యులు శ్రీ ఎన్ ఏ సేన్‌గుప్తా గార్లకు యూనియన్ ప్రతినిధులు యీ విషయం విన్నవించారు.

శ్రీ గుప్తా యీ వుదంతంపై విచారణ జరిపించడానికి సమ్మతించారు. పైవారి ముందు సాక్ష్యమిచ్చే వుద్యోగులకు పూర్తి రక్షణ వుండగలదని గూడా ఆయన హామీ యిచ్చారు

22 వ త్రైపాక్షిక కార్మిక మహాసభ సన్నాహం

ధరలు, అలవెన్సులు, బోనస్ నివేదికమొ॥ సమస్యలు ప్రధానంగాచర్చకువచ్చేఅవకాశం

న్యూఢిల్లీ జూన్ 20

22 వ త్రైపాక్షిక కార్మిక మహాసభ కోనం కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ సన్నాహాలను ప్రారంభించింది మహాసభ జులై చివరి భాగంలోగాని ఆగస్టు ప్రారంభంలోగాని జరుగవచ్చునుకుంటున్నారు

మహాసభ దర్శనీయాంశాల గురించి, మంత్రిత్వశాఖ వివిధ కేంద్ర కార్మిక సంస్థల సలహాలను తీసుకొంటూ వుంది

బోనస్ కమిషన్ నివేదికను అమలుజరపడంలో ప్రభుత్వ వైఖల్యాన్ని గురించి కార్మిక సంస్థలు ప్రధానంగా చర్చించాలని పట్టుబడ్తూయని అనుకుంటున్నారు, ఈ సమస్యపై అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్మికమంత్రిత్వ శాఖకు తన అభిప్రాయాలను అప్పుడే తెలియజేసింది.

ధరల పెరుగుదల ధరల అలవెన్సు, నిత్యవసర వస్తు ధరల సూచికలలోని పొరబాట్లను సర్దుబాటుచేయడం మొదలైన సమస్యలుకూడా మహాసభలో చర్చకు వస్తవి.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హింద్ మజ్దూర్‌సభ యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లు పారిశ్రామిక శాంతి తీర్మానం అమలుకు సంబంధించిన సమస్యలను గూడా చర్చకు తేగలవు.

యజమానులూ నిర్వాహకులూ యీ తీర్మానంలోని అంశాలను వదే వదే వుల్లంఘిస్తూ వచ్చిన దృష్ట్యా ఏ ఐటి యు సి హెచ్ యం. యస్ సంస్థలు తామే తీర్మానానికి కట్టుబడి వుండజాలమని ఐ డి వరకే ప్రకటించాయి

ధరల పెరుగుదల పరిణామం పారిశ్రామిక రంగంలో పరిస్థితి యిప్పటికే, బాలా గంద్రగోళంగా వుంది. బోనస్ వివాదాలు ప్రాంతంలో పదంతో యీ సంవత్సరం ద్వితీయార్థ భాగంలో పారిశ్రామిక సంబంధాల పరిస్థితి మరింతవిషమరూపం దరి దగలదనిపిస్తూవుంది.

ఈ పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం బోనస్ కమిషన్ నివేదిక సమస్యను వీలైనంత త్వరలో అమలు జరిపేట్టేయడం తప్పనిసరి కాకూడదు. ఈ నివేదిక విషయంలో యజమానుల వ్యతిరేక వైఖరిలో ఎలాటి మార్పు లేదు

కాగా ఈ సమస్య పై ప్రభుత్వం నిర్దిష్ట వైఖరిని తీసుకోలేకపోతే ఈ సారి జరిగే కార్మిక త్రైపాక్షిక మహాసభలో పెద్ద తుఫాను లాంటి పరిస్థితి యేర్పడక తప్పకపోవచ్చు

ఐ పి ఏ

డా. జోసెఫ్ ద్వోరక్

చెకోస్లోవాకియాలో వాలంటీర్ దళాలు

ద్వితీయ ప్రపంచ యుద్ధంలో నాజీ ఆక్రమణవల్ల చెకోస్లోవాకియా విపరీతంగా నష్టపోయింది. వందలకొద్దీ ఫ్యాక్టరీలు, నగరాలు ధ్వంస మయాయి 1945 లో దేశం విముక్తి పొందిన వెంటనే నూతన ప్రజా ప్రభుత్వం దేశ పునర్నిర్మాణానికి సాయపడమని

డా. జోసెఫ్ ద్వోరక్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది కార్మికులు, గుమాస్తాలు, డాక్టర్లు సాంకేతిక నిపుణులు విద్యార్థులు అందరూకూడా తమ విరామకాలంలోనూ సెలవుదినాలలోనూ కష్టపడి పనిచేశారు. శిథిలాలు మాయమయాయి కొత్త ఫ్యాక్టరీలు కొత్త వీధులు, కొత్త యిళ్లు అవతరించాయి

అవిధంగా స్వచ్ఛంద సేవకుల ఉద్యమం అవతరించి అమూల్యమైన సేవచేసింది.

ఆ తరువాత సంవత్సరాలలో ప్రపంచపు పెట్టుబడి సంస్థలద్వారా ఖైదీ పనుల్ని కేంద్రీకరించి బడింది. ముఖ్యంగా గ్రామీణులలో అంగబలమూ మనిషిదార్థాలు బాలా అవసర మయాయి యుద్ధ కాలంలో మూత పడిన ఇటికాలులు సున్నపు బట్టీలు మళ్ళీ పని ప్రారంభించాయి స్వచ్ఛంద సేవకులు దళాలు ఒకదానితో ఒకటి పోటీ పడి పని చేశాయి పని చేసే తల్లులు తమ పిల్లలను వుండడానికి పర్వరీలు శిశుపోషణాలయాలు సాంస్కృతిక కేంద్రాలు గ్రామాలలో నెలకొల్పబడ్డాయి. పాడుబడ్డ పాత్రలు పళ్ళకోటలు నాటడం జరిగింది ఈ విధంగా ప్రభుత్వ నిధులు వమకూరక పూర్వమే గ్రామాలలో అనేక సౌకర్యాలు ఏర్పడ్డాయి.

గ్రామాలలోనూ పట్టణాలలోనూ యీ వుద్యమం దాదా పెంపొందింది. విరామ కాలంలో పనిచేసే వారి టీర్ల శ్రమ ప్రయోజనకరమైన ప్రాజెక్టులకై సద్వినియోగం కావడానికి యీ దేశ వ్యాపిత ఉద్యమాన్ని దక్కటి నడతలో నడిపించాలి వదేళ్ల క్రితం యిదుకోసం ప్రభుత్వం ఒక పంపాన్ని నియమించింది.

ఇది కేవలం శ్రమదానం: ప్రజలకు తమ పట్టణంపట్ల, ఫ్యాక్టరీపట్ల దేశంపట్ల గల ప్రేమవల్ల యీ స్వచ్ఛంద సేవక దళాలను ఏర్పరచుకున్నారు

ఈవిధంగా చెకోస్లోవాక్ ప్రజలు అనేకకోట్ల రూపాయల విలువగల కృషిని జరిపారు 1955 నూ 1963 నూ మధ్యప్రజలు ఈ కృషికి 135 కోట్ల గంటల కాలాన్ని హెచ్చించి 1950 కోట్ల క్రోన్ల విలువగల కృషి చేశారు అంటే పాతశాలలు శిశు పోషణాలయాలు క్రీడా కేంద్రాలు నిర్మించారు పార్కులు చేశారు రోడ్లు నీటి పైపులు మొదలైనవి నిర్మించడంగానీ, మరమ్మత్తుగానీ చేశారు ప్రజలు ఉదారంగా తమ శమను దానంచేశారు ఈ నిర్మాణాలకు అవసరమైన ముడి పదార్థాలు పామ్మగీ ప్రభుత్వం సమకూర్చింది

ఈ కార్యక్రమాలకు అవసరమైన వస్తువులను కొనడానికి ప్రభుత్వం ప్రతివీటా కొంత డబ్బు కేటాయిస్తుంది ప్రతి నగరంలోనూ ప్రతి ప్రాంతంలోనూ జాతీయకమిటీలు (ప్రజలచే ఎన్నుకోబడినవి) ప్రజలను సమావేశపరచి సక్రమపరుచుతుంది. ఆ ప్రాంతంలో నిర్మించదలచిన ప్రాజక్టునుగూర్చి సభలలో చర్చిస్తారు. ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రాజక్టును సూచించవచ్చును కాని కేటాయిత డబ్బును మించివచ్చును కాని ఇన్నిటికీ చాలదు కాబట్టి వివిధ వృత్తులవారు ఉచితంగా పాయంచేయడానికి ముందుకు వస్తారు దాని నిబట్టి ఏ ప్రాజక్టును నిర్మించాలో నిర్ణయ మవుతుంది

ఫ్యాక్టరీలూ ఫ్యాక్టరీ కార్మికులు కూడా ఈ ఉద్యమంలో ప

రేడియో

శుక్రవారం, జూన్ 26
శక 1886 ఆషాఢ 5

విజయవాడ

357.1 మీ (840 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం 6-40 అం వా 6-45 హై కిలే 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా; 7-15 ప్రసార విశేషాలు 7-20 గాంధీమారము; 7-45 వేణువు. 8-00 అం వా; 8-15 హై కిలే 8-30 హై వలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వనితావాణి; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం. వా; 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థులకు 7-00 తె వా; 7-15 గ్రామస్థులకు; 7-30 జయభేరి (రూపకం); 7-40 మ. కిలే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం వా; 9-15 ఆంగ్లమున; 9-25 స్వర లహరి; 9-30 హై కిలే; 9-45 వేణువు 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం; కార్యక్రమ వివరణ; 6-40 అం వా; 6-45 స్వాతి తిరునాళ్ దేవి కీర్తనలు; 6-55 జాతీయ గీతం 7-00 తె వా; 7-15 సంకీర్తనం 7-20 వి కిలే 7-45 జయోల్ 8-00 అం వా 8-15 రవీంద్రగీతాలు; 8-30 డి. వరోజ 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 12-30 వి. కిలే; 1 00 వి కిలే 1-40 హిం. వా; 1-50 తె వా; 2-00 హై వి వలె; 2-10 ఉ వా 2 20 హై వి వలె; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6 05 ప్రాం. వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 మరాఠీ లోకులకు; 7-00 తె వా 7-10 నాట్, జ్వాలి 7-30 హై వి. వలె 7-45 మ. కిలే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9 15 ఉ వా 9-30 సాహిత్యసంధిని 9-45 జయోల్; 10-30 అం. వా; 10-35 వాతావరణ సూచన, సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - బి

కడప
252.1 మీ (1190 కి.హెర్ట్జ్)

విశాఖపట్నం

322.6 మీ (930 కి.హెర్ట్జ్)

సాయంత్రం 6-00 నుంచి రాత్రి 9-30 వరకు

39.42 మీ (8355 కి.హెర్ట్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6 30 హై ఎ వలె; 7.45 సమాప్తి

49 02 మీ (6120 కి.హెర్ట్జ్)

8-00 హై ఎ. వలె; 9-30 సమాప్తి.

42.02 మీ (7140 కి.హెర్ట్జ్)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ వలె; 2-00 వేణువు; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ వలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-10 గ్రామస్థులకు; 7-30 వి. వలె; 7-40 హై. ఎ వలె, 9-15 ఆంగ్లమున; 9-25 విశాసంగీతం 9-30 హై ఎ వలె; 9-40 డి. వరోజ; 10-30 హై ఎ వలె; 10-30 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కి.హెర్ట్జ్)
60.98 మీ (4920 కి.హెర్ట్జ్)

ఉదయం: 6-40 అం వా; 6.45 మంగళ గానం 7-00 తె వా; 7-15 సంగీతమంజరి 7-30 భావస్వరం; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

211.3 మీ 1420 కి.హెర్ట్జ్
41 90 మీ 7160 కి.హెర్ట్జ్

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు, 12-30 సమాప్తి

1-00 కూడర్ విగిష్ (ప్రీలుడ్). 1-30 అం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా. 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కి.హెర్ట్జ్)
60 98 మీ (4920 కి.హెర్ట్జ్)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 అం. వా; 6-05 సు. ఎ వలె; 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు. (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 వి. ఎస్ సుబ్బులక్ష్మి 7-00 తె. వా; 7-15 ఇతర ప్రాంతముల సంగీతం; 7-30 జయభేరి (రూపకం, తెలుగు); 7-40 అరియక్కుడి రామానుజ అయ్యంగార్; 8-00 ప్రస్తుతాంశం; 9-00 అం వా 9-15 అంగ్లమున; 9-30 అంగ్లప్రసంగం 9-40 విశాసంగీతం; 9-45 పాశ్చాత్యసంగీతం 10-00 అం. వా; 10-35 సమాప్తి జన గణ మన.

మాటలను అక్షరాలుగా మార్చే యంత్రం

బెర్లిన్, జూన్ 22

అంగ వైకల్యం పొందిన పిల్లలకి విద్య గరపడం ప్రపంచంలో అన్ని దేశాల మీద ఎదుర్కొంటున్న తీవ్ర సమస్య జర్మనీలో వికలాంగులైన పిల్లలకి ప్రత్యేక యాంత్రిక పరికరాలతో విద్యగరుపుతున్నారు. తాజాగా వచ్చే పిల్లలు చెప్పిన మాటలని అక్షరాలుగా మార్చే ఒక యంత్రం కనిపెట్టారు. వాటి తమచేతులతో వ్రాయడం సాధ్యపడదుగనుక తమ సమాధానాలను ఈ యంత్రం ఎదుటకూర్చుని చెబితే అది వారి మాటలను అక్షరాలుగా మార్చి కనపడుతుంది.

సోవియట్ కార్యక్రమాలు: చారిత్రక గుణపాఠం

1864 లో మార్క్సు, ఏంగెల్సులు మొదటి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థను నెలకొల్పిననాటినుండి అంతర్జాతీయ కార్మిక వర్గ ఉద్యమం సిద్ధాంత-రాజకీయ విభేదాలనూ, నిర్మాణం-ఎత్తుగడల విషయంలో వచ్చిన వివాదాలనూ ఎన్నిటినో ఎదుర్కోవలసి వచ్చింది. వివిధ దేశాలలోని కమ్యూనిస్టు - వర్కర్స్ పార్టీలలో చీలికలను ఎదుర్కోవలసి వచ్చింది

మార్క్సు-ఏంగెల్సులు మొదటి ఇంటర్నేషనల్ స్థాపించి నూరేళ్ళయింది (1864) ఈ నూర్నేళ్లలోనూ అంతర్జాతీయ గ్రామిక వర్గ ఉద్యమంలో సిద్ధాంత - రాజకీయ విభేదాలు, నిర్మాణం - ఎత్తుగడల పేచీలు ఎన్నో మార్లు వచ్చేయి. అనేక దేశాలలోని అనేక కమ్యూనిస్టు-వర్కర్సు పార్టీలు ఎన్నో మార్లు చీలిపోయాయి.

అంతరంగిక రాజకీయాల మీద నాయకత్వంలో ఎంతో తీవ్రమైన విభేదాలుండడం వల్లనో ముఖాతత్వం మూలంగానో ఇంత వరకు వివిధ దేశాల పార్టీలలో విభేదాలు అంకురించాయి

ప్రతిచోటా, ప్రతి సందర్భంలో మా తప్పులు వంకా శాత్కోవారే ఓడిపోయాడు విచ్ఛిన్నకారులే దెబ్బతిన్నారు 1904లో రష్యన్ సోషల్‌డెమోక్రటిక్‌పార్టీలో; 1919 లో జర్మనీ కమ్యూనిస్టుపార్టీలో; 1920 తర్వాత అమెరికన్ కమ్యూనిస్టుపార్టీలో - 1930, 40, 57 లలో కెనడా కమ్యూనిస్టు పార్టీలో; 1924 - 27 ల మధ్య జపాన్ పార్టీలో; ఐర్లాండ్‌లో-ఇట్లాగే అనేకచోట్ల కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ఏర్పరిచిన తర్వాతా, అంత క్రితమూ కూడ అనేక పార్టీలలో చీలికలు వచ్చాయి

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంతో అనుభవం వుంది సరియైన విప్లవాత్మక విధానంతోనే చీలికలనుంచి బయటపడవచ్చు పార్టీలోనూ, విప్లవకర శక్తులలోనూ బాల బలమైన ఐక్యతనునిర్మించుకోవచ్చును

అయితే వెనుకటి చీలికలూ, ప్రస్తుతం ప్రపంచమంతటా ఏర్పడుతున్న చీలికలూ పోలికేలేదు వాని మధ్య గుణాత్మకమైన భేదంవుంది. వెనుకటి చీలికలు అయా దేశాలశేషరిమితులు దానికి అంతర్జాతీయంగా సంబంధాలు లేవు నేడు చీలిక ప్రపంచ పరిధ్యాప్తం చీలికలు శేషం 'గ్రామికవరం యొక్క చారిత్రకకర్తవ్యం' గావెన్నబడుతుంది. చేతిలో పెద్ద రాజ్యం వుంది, పెద్ద ప్రచారాధికారాలు కలిగి, దేశదేశాలతో సంబంధాలు పెట్టుకొనే ఏర్పాట్లున్న బలమైన బైట కమ్యూనిస్టుపార్టీ సాధారణ అంతర్జాతీయ సూత్రంగా దీనిని ప్రచారంలో పెడుతూంది.

ఇదం పూర్వం ఏ పార్టీ బహిరంగంగా ఇతరదేశాల పార్టీలలో చీలికలు ప్రోత్సహించ లేదు ఏ చీలికలు వచ్చినా అవి అదేశాల పార్టీల అంతరంగిక వ్యవహారాలుగానే వుండేవి చీలికలు శేషదానికి ప్రయత్నించడం మార్క్సిజం సంప్రదాయాలకు విరుద్ధం అధికారంలోవున్న గ్రామికవర్గపార్టీ కది అనుచితం కాని అవని తన చారిత్రక కర్తవ్యంగా బైనపార్టీ వహిస్తూంది, తనకున్న అనంతమైన వనరులు నుపయోగించి ఇతర దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలకు తోడ్పడాలి పార్టీలలేని చోట వాని నిర్మాణానికి తోడ్పడాలి కాని బైనా పార్టీ ప్రతిచోటా చీలికలు శేషదానికే కృషిచేస్తూంది

అప్పటి వానికి నేటి చీలికలూ శేషయిది

అది ప్రపంచ పరిధ్యాప్తంగా సాగుతూంది పెకింగ్ చీలికకు ఆదేశం ఇవ్వడమూ, ఆయా దేశాల పార్టీలలో పెకింగు విధానాలకున్న పలుకుబడిని పట్టి చిన్నదో, పెద్దదో పోటీ పార్టీ ఏర్పడడం నేడు సర్వసామాన్యంగా జరుగుతూవుంది.

బ్రిటన్‌లో బెల్జియంలో, బ్రెజిల్, అస్ట్రేలియా, సింహళం సెరూ వగైరా దేశాలలో అదే జరిగింది ఇందియాలో వచ్చినచీలికకూడా ఆ గొలుసుకట్టులోనిదే,

ఆ చీలికలకై అదేశిస్తున్న చైనానాయకులు గాని వారి ఆదేశాలు పాటించి ఆయాదేశాలలో చీలికలు కల్పిస్తున్న చైనా ఆసుయాయులు గాని తాము గ్రామికవర్గోద్యమానికి ఎంత అపకారం చేస్తున్నారో గ్రామికవర్గ విప్లవ శక్తులకెంతగా తోడ్పడుతున్నారో గ్రహించడం లేదు.

గతంలో పార్టీ విచ్ఛిన్న దర్యల ఫలితాల పాఠాలనూ వారు గమనించడంలేదు

ఉదాహరణకు, రష్యన్ సోషల్ డెమాక్రటిక్ లేబర్ పార్టీ అనుభవాలనూ, జర్మనీ కమ్యూనిస్టుపార్టీ అనుభవాలనూ ఓ మారు వినుతిగిని చూసుకొంటే బాగుంటుంది. ఆ రెండు పార్టీలలోను వున్న విచ్ఛిన్నకుల రాజకీయ, నిర్మాణపద్ధతులు, ఈనాటి విచ్ఛిన్నకారుల పద్ధతులూ ఇంచుమించు సమానంగానే వున్నాయి. కనక పరిణామంకూడా అదేవిధంగా వుంటాయనుకోవడం తప్పుకాదు

1903 లో ర. సో డె లే పార్టీ రెండో మహాసభ జరిగింది లెనిన్ రాజకీయ సంధానం అధిక సంఖ్యాకులు ఆమోదించారు అప్పరు ట్రాట్స్కీనాయకత్వాన అతివాదులు పార్టీ లో చీలికలు తెచ్చి గంద్రగోళం సృష్టించారు పార్టీ బోల్షివిక్ భాగంగానూ మెన్షెవిక్ విభాగంగానూ చీలిపోయింది

సిద్ధాంతవేత్త ప్లెఖనోవ్ మధ్యేవాది, 'పార్టీలో శాంతికోసం' దుందుడుకు అతివాదులకు కొంత పట్టువదలాలన్నాడు కాని లెనిన్ ఒప్పుకోలేదు.

పార్టీ రెండవ మహాసభలోచేసిన నిర్ణయాలను పార్టీచేత అమలు జరిపించడానికి లెనిన్ బోల్షివిక్కులూ ప్రయత్నిస్తూంటే మెన్షెవిక్కులు అవకాశవాద సంధానికి పార్టీని మళ్ళ చెయ్యాలని ప్రయత్నించారు.

మహాసభ నిర్ణయాలను వారు ఆమోదించలేదు. కాని, పోటీపార్టీ పెడతామని బహిరంగంగా చెప్పుకోలేక పోయారు. మహాసభ ముగిసిన వెంటనే వారు పార్టీకి తెలియకుండా ముఠా ఒకటి లేవదీశారు పార్టీ నాయకత్వం తమ చేతులలోకి తెచ్చుకొనేటందుకు ప్రయత్నించారు మార్టోవ్ చెప్పినట్లు మెనెవిక్కులు లెనినిజం మీద తిరుగుబాటు చేశారు"

మంచి కీలకసమయంలో ప్లెఖనోవ్ వగైరా మధ్యేవాదులు మెన్షెవిక్కుల వైపు చేరారు, నూతన చారిత్రకయుగంలో గ్రామికవర్గం యొక్క నూతన బాధ్యతలు అర్థంగాక ప్లెఖనోవ్ మార్క్సిజానికి దూరం పోయాడని లెనిన్ అన్నాడు పార్టీ పత్రులలోనూ, బయట పత్రికలలోనూ లెనిన్ తీవ్రమైన ప్రచారం సాగించినప్పుడు సిద్ధాంత విషయాలమీద అవకాశవాదానికి ఏ మాత్రం లొంగుబాటు చూపిన వారిదేపైచేయి అవుతుందని పార్టీ సభ్యులు గ్రహించగలిగారు.

ఆ రోజున మెన్షెవిక్కులు ఏం చేశారో ఈనాడు పార్టీ విచ్ఛిన్నకులూ అదే పనిచేస్తున్నారు. పార్టీ సంస్థల్ని, పత్రికల్ని పట్టుకొన్నట్టుంటున్నారు. ఉన్నతస్థాయి కమిటీలు నిసేధించిన పదవులు వదలడంలేదు పార్టీ నిధులను వదులుచెప్పడంలేదు.

సిద్ధాంత విషయాలపై పార్టీని తమవేపు తిప్పుకొనగలగడం చేతగాక ప్లెఖనోవ్ వంటి మధ్యేవాదులు సాయపడడం చేతనే వారా పనులు చేయగలిగారు.

మెన్షెవిక్కు చీలిక ఏర్పడగానే లెనిన్ 'ఒకడుగు ముందుకు, రెండడుగులు వెనక్కు' అనే పుస్తకంలో అవిరికగుణపాఠాలను క్రోడీకరించాడు -మెన్షెవిక్కులతో గట్టిగా పోరాడాలి నిర్మాణంగురించిన వారి అభిప్రాయాలు వట్టి అవకాశవాదంతో కూడుకొన్నవని నిరూపించాలి. పార్టీలో మెన్షెవిజమే ఎంత ప్రమాదకరమో చూపించాలి అన్నాడు.

"కేంద్రీకరణ సూత్రం మీద నిర్మింపబడి నప్పుడే పార్టీబలంగా, ఐక్యంగా తయారవుతుంది"ని లెనిన్ అన్నాడు

ఆ విప్రాయైక్యత, విధానైక్యత, అవగాహనైక్యత, క్రమశిక్షణైక్యత" వున్నప్పుడే పార్టీ అల్పవర్గం వారితోటి పోరాటంలో నిర్మాణయతంగా ముందుంది పోరాడగలదన్నాడు, లెనిన్

కేంద్రీకరణ సూత్రం పార్టీని ఒక యంత్రంలాగా, పక్కుల్ని చక్రాలు పీలలుగామార్చేస్తుందని అనాడూ మెన్షెవిక్కు లాక్షేపించారు. ప్రజాతంత్రం వదికిరాదని ఈనాటి విచ్ఛిన్నకారులంటున్నారు. మెన్షెవిక్కులతో క్రమశిక్షణకట్టేది కాదు.

మెన్షెవిక్ చీలికలవల్ల నేర్చుకోగల పాఠాలేమిటి?

దిగువ యూనిట్లు పైయూనిట్ల అధికారాన్ని అమోదించాలి.

ఏకైక కేంద్ర నాయకత్వం లేకుంటే గ్రామికవర్గపార్టీ వర్గపోరాటాలను నడిపింపలేదు.

క్రమశిక్షణ లేకుంటే ఐక్య కేంద్రీకృత పార్టీయే వుండదు. దర్పు కూడ విమర్శకూ స్వాతంత్ర్యం వుండాలి. కార్యాచరణలో ఏకీభావం వుండాలి'- అన్నాడు లెనిన్.

పార్టీలో ఐక్యత అంటేపట్టి సిద్ధాంతఐక్యతే కాదు, నిర్మాణ ఐక్యతకూడా వుండాలి పార్టీ సభ్యులందరికీ వర్తించే ఏకైక క్రమశిక్షణ లేకుంటే నిర్మాణైక్యత సాధ్యంకాదు.

జర్మన్‌పార్టీలో చీలిక

జర్మను పార్టీ రెండవ మహాసభ 1919లో జరిగింది, అప్పుడే దానిలో చీలికపుట్టింది ఆ మహాసభలో అతివాదులు అనార్కోసిండికలిస్టు దృక్పథాన్ని సమర్థించారు. బూర్జువా పార్టీలతో మాట్లాడవద్దన్నారు, రాజకీయ పోరాటాలూ, ప్రజాసమీకరణా సంస్కరణవాదంగా నిరాకరించారు, వారి సంఖ్య అనాడు తక్కువగానేవుంది. వారిని పార్టీ నుంచి బహిష్కరించారు. తర్వాత వారు కమ్యూనిస్టు వర్కర్సు పార్టీని పెట్టుకొన్నారు.

ఈ చీలికమాట విని లెనిన్ విచారపడ్డాడు ఒంపెత్తువాదులు తమతప్పులు గ్రహించి పార్టీలోకి తిరిగివావలని అయన అభిప్రాయం ఆ వుద్దేశంతోనే అయన 1919 అక్టోబరు 23 న జర్మను కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీకి ఒక జాబు వ్రాశాడు

జర్మను కమ్యూనిస్టుపార్టీ నాయకులు క్లారా జెట్కిన్ మొదలయినవారు చీలికలు తెస్తున్న వారిని పార్టీలోకి శీఘ్రగతికి ఎంతో ప్రయత్నం చేశారు కాని వారు తమ పోరణిని మానుకోలేదు ఫలితంగా వారు గ్రామికవర్గంలో తమకు గల బలాన్ని పోగొట్టుకొన్నారు, వారి 'విప్లవాత్మక వినాదాల' వలన అదే.

ఆటతర్వాత ఈ అతివాదులు కమ్యూనిస్టు పార్టీకి, స్వతంత్ర సోషలిస్టుపార్టీకి మధ్య ఐక్యతకై జరుగుతున్న ప్రయత్నాలను వ్యతిరేకించారు [సోషలిస్టుపార్టీలో విప్లవకారులు చాలామందివుండేవారు, కార్ల్‌మార్క్స్ అందులోంచే కమ్యూనిస్టుపార్టీలోకి వచ్చారు] కాని ఆ వ్యతిరేకత పాగలేదు రెండు పార్టీల మధ్య ఐక్యత 1920 లో ఏర్పడింది.

తర్వాత ఈ అతివాద ఒంపెత్తువాదులు కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌ను 'మాస్కో నియంత అంటూ నిందించారు కామెకాన్ (సోషలిస్టు రాజ్యాల ఆర్థిక సంస్థను) చైనా నాయకులు నేడు 'మాస్కో పిడికిట్లో వుంది - అని నిందిస్తున్నట్లే)

జర్మన్ కమ్యూనిస్టుపార్టీలోని అతివాద ఒంపెత్తువాదులు న్యూమన్ నాయకత్వాన 1930 లో జర్మన్ జాతీయతా సమస్యమీద ఐక్యం ఎంచిన విధానాన్ని వ్యతిరేకించారు.

ఈ న్యూమను ముఠా చేరే పార్టీ అంటూ పెట్టలేదు కాని మెజారిటీమీద తిరుగుబాటు జరిపారు కమ్యూనిస్టుపార్టీ సాధారణ విధానాన్ని అతివాద పదజాలంతో ఎదుర్కొంటున్నారు పాపిష్టులు అధికారం పట్టుకోకుండా సోషల్ డెమాక్రట్లతో ఐక్య సంపర్కం ఏర్పరచుకోవాలనే విధానాన్ని వ్యతిరేకించారు.

కమ్యూనిస్టుపార్టీ తీవ్రంగా ప్రచారం నడిపి న్యూమన్ ముఠాచేస్తున్న రాజకీయపు తప్పిదాలు ఏడివాదానికి మచ్చుతునకలుగా బయట పెట్టింది.

మితవాద సంస్కరణ వాదంయొక్క మారు రూపమే అతివాద అవకాశవాదమని ఈ పోరాటంతో తేలిపోయింది బూర్జువావర్గం దరిదాపులకు కూడా పోవదన్న న్యూమన్‌ముఠా మితవాద అభివృద్ధి నిరోధకులను అంటకాగింది క్రమంగా ప్రేడ్‌యూనియనునుండి ప్రజాసంఘాల నుండీ ప్రజాపుద్యమాలనుండీ దూరంఅయి పతితాతాఖానీ ముఠాగా తయారయ్యారు

ఆనాటి న్యూమన్ మిత్రులు కొందరు నేడు పశ్చిమ జర్మనీ సోషల్ డెమాక్రటిక్ పార్టీలో వున్నారు

1919-1930 లనాడు జర్మను కమ్యూనిస్టుపార్టీలో వచ్చిన చీలికలకు పెట్టిబ్బూజువా రైతాంగ అనాధ్యాదాలు ప్రాతిపదికలు

గతంలో పిడివాదపదులలోనూ ఒంపెత్తు విచ్ఛిన్నకారులకోసం సాగించిన పోరాటాల నుంచి నేర్చుకోవలసిన పాఠాలు ఎన్నో వున్నాయి. పార్టీలో ఐక్యతను కాపాడుకోవడంలో వాటిని తెలిసికొనడం ఎంతగానో తోడ్పడుతుంది

(న్యూఏజ్ నుంచి సంగ్రహంగా)

శ్రీ సంజీవయ్యకు బెంగాల్ ఆంధ్రుల సంఘం విజ్ఞప్తి

టిటాగార్ జూన్ 21

టిటాగార్‌లో నివసిస్తున్న ఆంధ్రుల తరపున ఇటీవల ఆంధ్రసమితి కేంద్ర కార్మికశాఖా మంత్రి శ్రీ డి సంజీవయ్యకు ఒక మెమొరాండం సమర్పించారు

అరవయేళ్ళ నుంచి ఆంధ్రులు పనిచేస్తున్న బెంగాల్‌లో వేలసంఖ్యలో నివసిస్తున్నా బెంగాల్ ప్రభుత్వం వారి పునికిని గుర్తించడంగాని, వారికి సర్వసాధారణ సౌకర్యాలు కలిగించడం గానిలేదంటూ వారు తమ విజ్ఞప్తిలో తెలిపారు

ఒక్క 24 పరగణాల జిల్లాలోనే ఆంధ్రుల సంఖ్య 50 వేలకు పైగా వుంటుంది. వారికి గృహనిర్మాణాలు లేవు కోళ్ళగూళ్ళవంటి ఇళ్ళలో కాలం గడుపుతున్నారు ఒక్కొక్క గదిలో 8-10 మంది దాకా జీవిస్తున్నారు.

మిల్లు యజమానులు నవతరిల్లి వాత్సల్యంతో నడుపుతున్న రెండు ప్రాథమిక పాఠశాలలేగతి బెంగాల్‌ప్రభుత్వం వారికోసం ఒక్క ఉన్నత పాఠశాలకూడా తెరవలేదు తెలుగు వారంతా వీదాపిక్కి, కనకపాడు స్వంతానికి చెయ్యగలదిలేదు.

పేడుకైనా ఒక్క తెలుగు గ్రంథాలయం లేదు.

ఇవన్నీ దృష్టిలోకి తీసుకొని పశ్చిమబెంగాల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను, స్థానిక మున్సిపల్ అధికారులను ఒప్పించి-

1. జూనియర్ హైస్కూలువరకు ఆంధ్రుల పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యం కలిగించాలి

2 పనివారికి వృత్తివిద్యలు, పుద్యోగ పూర్వశిక్షణ నిస్పించాలి.

3 పనివారికి, వారి బిడ్డలకూ ఉన్నత విద్యకూ, సాంకేతిక విద్యకూ అవసరం కలిగించాలి

4. ఆరోగ్యకరంతమైన ప్రదేశాలలో నివసించేటందుకు గృహవసతి కల్పించాలి - అని కోరారు.

'నెహ్రూ స్మారక శాంతి శపథ' వారం

నెల్లూరు జూన్ 21

అఖిల భారత శాంతి సమితివారు ఇచ్చిన పిలుపునందుకొని నెహ్రూస్మారక శాంతి శపథం" వ్రతంలో, ప్రజానీకంలో విస్తారంగా ప్రచారంలోకి తేవాలని నెల్లూరు శాంతి సమితి తీర్మానించింది.

నెహ్రూ స్మారక శాంతి శపథం పాఠం యిలా ఉంది

మా ప్రియతమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అనుసరించిన శాంతియుత సహజీవనం, అలిన విధానం, నిరాయుధీకరణ, సామ్రాజ్యవాద వలసవిధాన వ్యతిరేకత అనే శాంతి విధానాలను సమర్థించుటకు, వాటిని కొనసాగించుటకు వాటిని బలపరచుటకు మేము మా శాయశక్తులా కృషిచేస్తామని ప్రమాణపూర్వకంగా శపథం చేస్తున్నాం.'

దక్షిణాఫ్రికా దేశభక్తులపై నిర్బంధాలను ఖండించే తీర్మానంలో ఇలా ఉంది.

"దక్షిణాఫ్రికా దేశభక్తులు శ్రీ నెల్సన్ మండేలా వాల్టర్ సిస్లో వగైరాలపై దక్షిణాఫ్రికా న్యాయస్థానం విధించిన అమానుష అక్రమ శిక్షలను ఖండిస్తున్నాము. ఈ శిక్షలు మానవ నాగరికతకే సిగ్గు చేటు కావున ఈ శిక్షలను వెంటనే రద్దు చేసి దక్షిణాఫ్రికా ప్రజల ప్రియతమ నాయకులను వెంటనే విడుదల చేయవలసిందిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని కోరుతున్నాము."

పారిపోయిన విదేశీ వైమానికుల ఉదంతం

అంతర్జాతీయ దొంగరవాణా వ్యాపారి వాల్కాట్ పాత్ర

బొంబాయి, జూన్ 22

బ్రిటన్ వైమానికులు కెప్టెన్ పెక్లిషర్ పెటర్ జూన్ షిర్బీలు గత వారంలో బొంబాయికి దక్షిణాన వందమైళ్ళ దూరంలో విమానంలో దిగటం, ఆ తరువాత బొంబాయి కాంట్రాక్టు విమానాశ్రయం నుండి అందరి కళ్లకన్పి పారిపోయిన ఉదంతం వివరాలు ఇప్పుడిప్పుడే తెలుస్తున్నాయి

ఈ వైమానికులు బొంబాయికి చేరుకుని ఒక హోటల్‌లో మకాం పెట్టారు. అదే హోటల్‌లో నాల్గు వారాల క్రిందట కె సి సోవర్ అనే మరో పేరుక్రింద దేవియల్ వాల్కాట్ కొన్ని గదులను బుక్‌చేసుకున్నారు. వీరు ముగ్గురు నాలు గంటలసేపు సమావేశమయి అనేక విషయాలను చర్చించుకున్న పిదప తమ తమ సామాన్లతో హోటల్ విడిచి వెళ్ళిపోయారు, ఈ హోటల్లో గదులను కరాచి నుండే వాల్కాట్ బుక్ చేశాడు.

హోటల్ రిసెప్షనిస్టుకు ముందుగానే కొంత మొత్తాన్ని వాల్కాట్ చెల్లించాడు కాని స్నేహితులకు పెద్దఎత్తున విందుభోజనాలు, టీ పార్టీలు ఏర్పాటుచేయటంతో ఇంకా కొంత మొత్తాన్ని వాల్కాట్ చెల్లించవలసి ఉంది. అయితే వాల్కాట్ ప్రవర్తనా తీరు, అతని అట్టహాసం, ఆడంబరం చూసి హోటల్ మేనేజిమెంటువారు దంగయి అడిగినదేతడవుగా అయనకు కావలసిన అన్ని సమకూర్చారు. చివరకు ఆ వైమానికులతోకలసి వాల్కాట్ పారిపోయేనాటికి హోటల్‌కు అయన చెల్లించవలసిన బాకీ 2 వేల రూపాయలు

పారిపోయిన వ్యక్తుల జాడ తమకు తెలియదని కరాచీ స్పష్టంగా చెప్పింది. బ్రిటిష్ వైమానికులను తీసుకువచ్చిన రెల్లే 66 రెండు ఇంజన్ల విమానం కీపర్ ఎయిర్‌వేస్‌కు చెందినది. ఇదాక్రోలి జాన్కట్టు తాము వెళుతున్నట్టుగా కరాచి విమానాశ్రయం అధికారులను మోసగించి మార్గ మధ్యంలో ఆ విమానాన్ని మళ్ళించి ముదుడ్‌వద్ద దిగారు ఏదైనా సంపదనజరిగితే ముందుగానే జాగ్రత్తతీసుకొనేందుకుగాను విమానానికి కావలసిన పెట్రోలు నిండిన డబ్బాలను వారు తమతో తెచ్చుకున్నారు.

ఇప్పటివరకు అందిన సమాచారాన్ని బట్టి ఈ పథకాన్ని రూపొందించి నడిపిస్తున్నవారు దేవియల్‌వాల్కాట్ అనే నిర్వహణానికి అధికారులు వచ్చారు. ఈ మధ్యనే అయన తన సొంత విమానంతో న్యూఢిల్లీ [illegible] పారిపోయిన విషయం విదితమే ఈ పారిపోయిన ఉదంతాన్ని గురించి ఆందోళన, క్రమేణా తగ్గగానే వాల్కాట్ తిరిగి బొంబాయి చేరుకొని మారు పేరుతో ఒక హోటల్లో మకాం పెట్టారు

ముదుడ్ సంఘటన జరిగినటకు నెల రోజుల ముందుగానేహోటల్లోవాల్కాట్‌మకాంపెట్టారు

ముదుడ్‌కు విమానంచేరే సమయంలో అక్కడ పనినెరవేరేందుకుగాను ముందుగానే ఒక ఏజెంటును వాల్కాట్ సంపాదు విమానంలో తీసుకొని రాబడుతున్న దొంగ సొత్తులను అందుకొని సురక్షిత ప్రదేశానికి చేరవేయటం అనేజెంటుపని అ విధంగా అతను తన కప్పగించిన బాధ్యతను నెరవేర్చాడు కూడా, కాని విమాన యాత్రభాగాలలో ఒకటి చెడిపోయిన కారణంగా ఆ విమానం వెంటనే తిరిగి ప్రయాణం చేయలేక పోయింది వీటన్నిటినిపర్యవేక్షణటానికి కారణం వాల్కాట్ కార్యకలాపాలన్ని ఒక పథకం ప్రకారం సాగుతుండటమే రెండు సంవత్సరాల క్రిందట ఇదే ముదుడ్‌వద్ద వాల్కాట్ దిగినట్టు విశ్వసించబడుతుంది. అనుకున్న సమయంలో ముందుగానే ఏర్పాటు చేసుకున్న ఏజెంట్ రాకపోవటంవల్లను, ఆ ప్రాంతంలోనే అధికారులు ఉండటంవల్లను దాదాపు 80 లక్షల రూపాయాలు విలువగల దొంగ వజ్రాలు, దొంగ బంగారాన్ని వదలి విమానంతోసహా వాల్కాట్ పారిపోయాడు

రెండవ ఘటన, ఒక సంవత్సరంక్రిందట సవదర్‌జంగ్ విమానాశ్రయం నుండి వాల్కాట్ పారిపోవటం, అనాడు వాల్కాటు తన విమానంలో దిగటం, ము దుగానుఅనుకున్న ప్రకారం దొంగసొమ్మును ఆయా వ్యక్తులకు అప్పచెప్పటం, ఆ తరువాత పారిపోవటం అందరికీ తెలిసిన విషయమే.

ఇప్పుడు ముదుడ్ ఘటనతో వాల్కాట్‌కు సంబంధం ఉన్నదనేది స్పష్టం. అకస్మికంగా అక్కడ దిగటం, వెంటనే అక్కడినుండి జరుపవడటం, బొంబాయి హోటల్‌తో సంబంధాలు, ఇవన్నీ వాల్కాట్ స్వయంగానే జరిపిఉంటారని విశ్వసించబడుతున్నది. కాకపోతే కష్టమ్స్ అధికారులను మోసగించటంలో చూపిన చాతుర్యం, విదేశ మారక ద్రవ్యాన్ని పొందటం ఇవన్నీ సామాన్యనికైతే క్లిష్టసాధ్యం

పాకిస్తాన్‌తరపున గూఢచారి కార్యకలాపాలు సాగిస్తూ ముదుడ్ సంఘటనతో సంబంధంఉన్న వ్యక్తులను కాపాడటంలోను పోషించడంలోనూ బొంబాయి బడా పెట్టుబడిదారులు ఇద్దరికి పాత్ర ఉన్నదని విశ్వసించబడుతుంది ఇందులో ఒకరు బొంబాయి ప్రాంతంలో దాచుకొన్న విదేశ మారక నిల్వను డబ్బుగా మార్చుకున్నారు ఈ విధంగా బొంబాయిలోని ఒక ప్రాంతంలో పాతిపెట్టబడి ఉంటుందని విశ్వసించబడుతున్న నిల్వను తెలియచేసే సమాచారాన్ని అందచేసే పక్షంలో లక్షరూపాయల బహుమానంగా ఇస్తానని ఆర్థిక తంత్రశాఖ తెలియచేస్తుంది

ఈ దొంగరవాణా వ్యవహారాలు పైకి కనపడుతున్నదానికంటే లోతైనవని పాకిస్తాన్ వాగిస్తున్న గూఢచారి కార్యకలాపాలలో వాల్కాట్‌కు పాత్ర వున్నదని బ్లిట్జ్ ఇదివరకే స్పష్టంచేసింది

వెంటనే వీటిపై గట్టి దర్యాప్తుజరిపి దోషులను బహిర్గతం చెయ్యాలి.

—(బ్లిట్జ్‌నుండి)

లేఖలు

మంచిర్యాల రైల్వేస్టేషను అసిస్టెంటు మాస్టరు ప్రవర్తన

ఆర్యా

మంచిర్యాలరైల్వేఅసిస్టెంట్‌స్టేషనుమాస్టరు శ్రీప్రకాశరావుగారుమనపైకక్షగా వ్యవహరిస్తూ పత్రికలను చాలా ఆలస్యముగా దెలివరీ యిస్తున్నారు ఇందువల్ల పత్రికలు సకాలములో చదువరులకు సప్లయి చేయలేకపోవడమే గాక అమ్మకాలు తగ్గి నష్టము కల్గుచున్నది

పత్రికల కుండే ప్రాధాన్యత దృష్ట్యా దెలివరీ వెంటనే యివ్వాలని రైల్వేఉద్యోగులోవున్నా అనుచితంగా ఆలాగే జరు

జపాన్‌లో తిరిగి భూకంపం: రవాణా మార్గాల ధ్వంసం

టోకియో, జూన్ 23

జపాన్ తూర్పు ప్రాంతంలోని హోక్కైడో దీవిలో నేడు ఉదయం మరోసారి పెద్ద భూకంపం వచ్చింది. కొన్ని ఇండ్లు కూలిపోయాయనీ, రహదార్లు దెబ్బతిన్నాయనీ తొలి వార్తలు తెలుపుతున్నాయి.

రైళ్లేవైతే ఇనూ బాగా దెబ్బతిన్నందున రైళ్ళ రాకపోకలను అపవేస్తున్నట్లు జాతీయ రైల్వే సంస్థ ప్రకటించింది.

జూన్ 16 న నిగాటా నగరాన్ని ధ్వంసం చేసినంతటి తీవ్ర భూకంపం కాకపోయినా, మొత్తంమీద ఈ ప్రమాదంలో కూడా నష్టాలు ఎక్కువగానే ఉంటా యనుకుంటున్నారు

ఈ భూకంపన కేంద్ర దక్షిణ మధ్య పడ్డ 88 మైళ్ళలో సముద్రపు అడుగున వుందని అంచనా

నిగాటా నగరానికి దగ్గరలో ఇబ్రాకీ వద్ద కూడా నిన్న భూమి తీవ్రంగా కంపించింది.

భారతీయ నూనె కంపెనీకి లాభాలు

మూలపెట్టుబడిపై 9 శాతం

గౌహతి, జూన్ 23

భారతీయ నూనె కంపెనీకి 1963 సంవత్సరంలో పేరు 18 120 రూపాయల నికర లాభం వచ్చినట్లు ఆ సంస్థ చైర్మన్ కంభూపాయి దేశాయి రెండవ వార్షిక సమావేశంలో ప్రకటించారు ఒక్కొక్కపేరు విలువ 1000 రూపాయల పైగా వుంది.

1963 సంవత్సరానికి డిసెంబరు నెలలో పేరు 19 40 రూపాయల శాతాన్ని తాత్కాలిక లాభంగా ప్రకటించారు, అన్ని రకాల వస్త్రాలు, మినహాయింపులు పోను ఈ సంస్థకు మూల పెట్టుబడిపై 9 శాతం లాభం వచ్చింది.

జార్జిటౌన్‌లో జాతి విద్వేషుల హత్యాకాండ

జార్జిటౌన్, జూన్ 2

తూర్పు ఇండియా జాతీయురాలైన ఒక 24 సంవత్సరాలయువతిని, ఆమెనిద్దరు నిద్రపోతుండగా మునుగులోవున్న ఒక వ్యక్తి కాల్చి చంపాడు.

అతర్వాత అలాంటి మునుగు మనుషులే మరో ముగ్గురు ఒక బోటుపై బోరుగా వెళ్తూ ప్రక్కన పొలాలలోవున్న నీగ్రో రైతులపై అల్లరిజల్లారిపారు. ఈ ఘటన జార్జిటౌన్‌కు 18 మైళ్ళదూరాన్న ఆబ్రేవద్ద జరిగింది.

గత 19 రోజులుగా సాగుతున్న వందలాది కార్మికుల సమ్మె సందర్భంలో, జాతి విద్వేషకులు ఇప్పటికి 43 మందిని ఈ విధంగా కాల్చి చంపారు.

యజమానులకు వరప్రసాదమైన విద్యుచ్ఛక్తి కొరత

మద్రాసు, జూన్ 23

మద్రాసు రాష్ట్రంలో వర్షాలు ఆలస్యమైన కారణంగా జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుదుత్పత్తి తగ్గిపోయింది ఇందువల్ల పరిశ్రమలకు గంటకి 60 మంతుల విద్యుత్ సరఫరా తగ్గించి వేశారు

ఇందువలన 400 జిల్లా మిల్లులను పెచ్చు శక్తిగల విద్యుచ్ఛక్తిని వాడే 1000 హారీ ఫ్యాక్టరీలను మూసివేశారు, కోయంబత్తూర్, మదురై లలో సుమారు 1 లక్ష మంది జిల్లా మిల్లు కార్మికులకు పనిలేకుండాపోయింది. ఇందువలన కార్మికులలో పెద్ద ఆశాంతి ప్రబలే టట్టు ఉన్నది.

విద్యుచ్ఛక్తికోత, తత్ఫలితంగా ఫ్యాక్టరీల మూసివేత ఎక్కువగా చాలా విషాదకరమే కాని ఈ విధారకమైన వార్తగురించి ఇక్కడ అందోళన బదులు ఒక రకంగా సంతృప్తి కల్గడం విచిత్రం. ఉత్పత్తి ఆగిపోయినందుకు గంటరగోళ పడవలసిన మిల్లు యజమానులు బాలా హాయిని వెలిబుచ్చుతున్నారు. దీనికి వారు సూటికి 50 వంతుల విద్యుచ్ఛక్తి కోతను సూటికి నూరుపాళ్లగా చేయవలసిందని కోరుతున్నారు. తగ్గింది విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తే తమ యంత్రాలు పాడై పోతాయనే పాకుతో ఈ విధంగా వారు మొత్తం ఫ్యాక్టరీలనే నిలివేయడానికి సంసిద్ధం అయ్యారు.

వారు ఈ విధంగా సూటికి 50 వంతుల విద్యుత్ సరఫరానైనా నా వినియోగించుకోకపోవడానికి కారణం ఏమిటి?

అసలు రహస్యం ఇది: ఇప్పుడు సూలు మార్కెట్‌లో నూలు విపరీతంగా నిల్వలుండిపోయింది. ధరలు పెరిగి కొనే నాథుడు లేక ఈ విధంగా నిల్వలుండిపోయాయి జిల్లా మిల్లులు ఈ విధంగా మూతబడిపోతే నూలుకు తిరిగి గిరాకీ ఎక్కడుతుంది. బాగా విపుదల అవుతుంది. సరకు లేదనిచెప్పి ధరలు కూడా పెంచుకోవచ్చు ఎక్కువ లాభాలు సంపాదించుకోవచ్చు పైపెచ్చు మిల్లులు మూసివేయడంద్వారా కార్మికులకు ఇవ్వవలసిన జీతాల బిల్లులన్నీ మిగులుతాయి.

వర్షాలు పడితే, జలవిద్యుత్ కేంద్రాలకు బాగా నీరు సరఫరా అయితే అప్పుడు తిరిగి విద్యుచ్ఛక్తి పూర్తిగా సరఫరా అవుతుంది అయితే వర్షాలు ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియదు.

మద్రాసు రాష్ట్రానికి నైవేలీ విద్యుత్ కేంద్రమే ఇప్పుడు లేకపోతే మద్రాసురాష్ట్రంలో విద్యుత్తీపాలు కూడా వెలగక రాష్ట్రం చీకట్లో చిందులాడుతూ ఉండవలసిందే.

బీహార్‌లో పోటీ కాంగ్రెస్ కమిటీలు

పాట్నా జూన్ 23

శ్రీ నిరయల్ వ్యాస్ అనే ఒక తిరుగుబాటు నాయకుని ఆధ్వర్యాన బీహార్ రాష్ట్రంలోని సింగ్‌భూమ్ జిల్లాలో ఒక పోటీ కాంగ్రెస్ కమిటీ యేర్పడి పని చేస్తూ వుంది బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవ్ నారాయణ్ యాదవ్ నేడు ఈ విషయం పత్రికలవారికి తెలియజేశారు ఈ పోటీ కమిటీల వ్యవహారాన్ని తాము బాలా తీవ్రమయిన వ్యవహారంగా పరిగణిస్తున్నామనీ, సంస్థ క్రమశిక్షణను ఉల్లంఘించడాన్ని సహించబోమని ఆయన అన్నారు

సింగ్‌భూమ్ - జిల్లా స్థాయిలో కాంగ్రెస్ సంస్థ నిర్మాణ వ్యవహారాల గురించి దేవటి నుండి ఆమ్‌షెడ్‌పూర్‌లో విచారణ ప్రారంభమవుతుంది.

ఇందిరా గాంధీకి టిటో ఆహ్వానం

బెల్గ్రేడ్, జూన్ 23

భారత ప్రభుత్వ సమాచార ప్రసారశాఖల మంత్రిణి శ్రీమతి ఇందిరా గాంధీని తమ దేశం సందర్శించవలసిందిగా యుగోస్లావియా అధ్యక్షుడు జోసెఫ్ బ్రాడ్ టిటో ఆహ్వానించారు.

నెహ్రూ అంత్యక్రియలకుహాజరైన యుగోస్లావియా విదేశాంగమంత్రి పీటర్ స్టాంబోలిక్ ద్వారా గత మాసమే టిటో యీ ఆహ్వానం పంపారు.

యుగోస్లావియా ఆరోగ్య మంత్రితో సంజీవయ్య చర్చలు

బెల్గ్రేడ్ జూన్ 22

కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ డి సంజీవయ్య యుగోస్లావియా ఆరోగ్య, సమాజ సంక్షేమ శాఖ మంత్రి మోమో మార్కొవిక్‌ను కలుసుకొని నేరుదయంగంటకు పైగా చర్చలు జరిపారు.

యుగోస్లావియాలోని సాంఘిక సంక్షేమ పథకాలపై వారిరువురు మాట్లాడుకున్నారు.

సైప్రస్‌పై అమెరికా టర్కీ మంతనాలు

వాషింగ్టన్ జూన్ 22

టర్కీ ప్రధాని ఇస్మత్ ఇనోను నేడు అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌ని కలుసుకొని సైప్రస్ సమస్యపై ఒక గంటసేపు సంప్రతింపులు జరిపారు, ఒకరి అభిప్రాయాలను ఒకరం తెలుసుకున్నామని చెప్పడం తప్పనా ఇనోను పత్రికావిలేకరులకు ఇంతేమి చెప్పనిరాకరించారు.

అంతకు ముందు వాషింగ్టన్ విమానాశ్రయం నుండి ఇనోను హెలికాప్టర్ విమానంలో అధ్యక్ష భవనం చేరుకున్నప్పుడు అధ్యక్షులు జాన్సన్ విదేశాంగమంత్రి డీన్‌రస్క్ అయనకు స్వాగతమిచ్చారు సైప్రస్‌పై తాము జరిపే సంప్రతింపులు "మనల్నందర్నీ కలవరపడుతూన్న సమస్యలకు పరిష్కారాన్నిచేకూర్చుగలవని ఆశిస్తున్నాను"ని జాన్సన్ ఇనోకు స్వాగతమిస్తూ అన్నారు అమెరికా, టర్కీ దేశాలు రెండూ అంకారా, నాటో మానియా(నెంబో)కూటములలో బాలసమ్మిళిత సంబంధాలుగల సభ్యదేశాలని ఆయన అన్నారు

ఇనోను జాన్సన్ సైప్రస్ సమస్యపై మరింత ఎక్కువ అవగాహన కలిగించేందుకే తాము పద్నాలుగు రోజులు వేచివున్నారు

గ్రీకు ప్రధాని జార్జ్ ప్రసంగ్రోకూడా ఈ వారంలోనే, జాన్సన్‌తో సంప్రతింపులకై అమెరికా రానున్నారు.

సైప్రస్‌లో అరాజక పరిస్థితి నెలకొనడం తో 26 వ తేదీనరకు సైప్రస్ శాంతి పరిరక్షణ దళం అధ్యక్షుడు ఇనోను ఆదేశించింది.

ఈ ఆదేశానికి విరుద్ధంగా సైప్రస్‌పై సాయుధ దండయాత్రకు టర్కీ సకల సన్నాహాలూ సాగిస్తూన్న విషయం ఇటీవల వెల్లడయింది.

ఇటువంటి పరిస్థితిలో జరావతో విమర్శ లేకుండా అమెరికా ప్రభుత్వం పాల్గొన్నదని ఈ మంతనాలు జరాన వల్లో నిరసనభావం కలిగించిన విషయాన్ని గమనించి, జరాసను విస్మరించే ఉద్దేశ్యమేమీ లేదని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి పత్రికా వారితో అన్నారు.

సైప్రస్ స్వతంత్ర దేశంగానే ఉండాలని టర్కీకి రష్యా లేఖ

అంకారా, జూన్ 22

సైప్రస్ సమస్యపై సోవియట్ ప్రభుత్వం టర్కీలోని తన రాయబారి నికిటా రిజోవ్ ద్వారా ప్రభుత్వానికి ఒక లేఖ పంపిందనిటర్కీ విదేశాంగశాఖప్రతినిధి పత్రికలవారికి తెలిపారు.

అధికార దుర్వినియోగం ద్వారా కైరాన్ ప్రభృతులు ఆర్జించిన ఆస్తి

జప్తు చేయాలని కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గం డిమాండ్

న్యూఢిల్లీ జూన్ 22

పంజాబ్ రాష్ట్రంలోనేగాక దేశవ్యాపకంగా అవినీతి దుర్వ్యవహారాల నిర్మూలన కోసం నిర్దిష్టమయిన విధానాల ఏర్పాటుకు కైరాన్ ఉదంతంపై వెలువరిన దాస్ కమిషన్ నివేదిక మార్గదర్శకం కావాలి అంటూ, భారత కమ్యూనిస్టుపార్టి కేంద్ర కార్యదర్శి వర్గం నేడొక ప్రకటన చేసింది

ఈ కమిషన్ నివేదికను యేదో ఒక వ్యక్తికి సంబంధించిన వ్యవహారంగా చూచి చూడనట్లు వూరుకోరాదు

"ఈ నివేదిక నూచించిన ప్రమాణాల మేరకు, యిదే స్వభావం గలిగిన యితర సందర్భాలన్నింటిలోగూడా గట్టి చర్యలు తీసుకోవాలి.

ఈ నివేదిక చెప్పినంతనే ఊర్జితం చేయబడ్డం అందులోని సిఫార్సులకు అనుగుణంగా తక్షణదర్యాప్తులుతీసుకొన్నతీరును ప్రజాస్వామిక వర్గాలు విస్తారంగా హర్షిస్తున్నాయి

"ఆ రాష్ట్ర రాజకీయ రంగంలో కైరాన్‌కు యెలాంటి బాధ్యతాయుతమైన స్థానమూలేకుండా చర్య తీసుకోవాలి అవినీతి అధికారదుర్వినియోగం ద్వారా అర్జించిన ఆయన ఆస్తులన్నింటినీ జప్తు చేయాలిగూడా" అని కార్యదర్శివర్గం డిమాండు చేసింది

మధ్యప్రదేశ్‌లో అల్యూమినియమ్ కర్మాగారం

ఇండోర్ జూన్ 22

మూడవ ప్రణాళికా కాలంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో దేశంలో కెల్లా పెద్దదయిన అల్యూమినియమ్ కర్మాగారాన్ని ఒక దానిని కేంద్ర ప్రభుత్వం, పబ్లిక్ రంగంలో నిర్మిస్తుందని రాష్ట్రపరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీ యస్ ఎన్. లాల్‌చెప్పాడు

కోర్బావద్ద నిర్మించే ఎడు పుల ఫ్యాక్టరీ రాష్ట్రంలో రెండవ ప్రధాన పరిశ్రమ అవుతుందన్నారు

బరిదలవద్ద రాగి నిధులు దొరికే అవకాశం ఉందని ప్రస్తుతం అక్కడ పరిశోధన జరుపుతున్న నిపుణులు ఆశిస్తున్నట్లు ఆయన తెలియచేశారు, రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరే అవకాశం కలదని కూడా చెప్పారు.

కృష్ణాజిల్లాగ్రామాల్లో గృహ దహనం

బెదిరింపులు

ఇద్దరు యువకుల అరెస్టు

విజయవాడ, జూన్ 23

కృష్ణాజిల్లా చాటపల్లి గ్రామంలోని 2 3 4 వార్డుల్ని దహనం చేస్తామని బెదిరిస్తూ చిత్రవాత వత్రాలను పంచుతూ కన్నెంటిన నుబ్రహ్మణ్యం అనే ఒక విద్యార్థిని 21 వ తేదీ సుబ్రహ్మణ్యం 2-3 గంటల మధ్య పోలీసులు అరెస్టుచేశారు.

కపిలేశ్వరపురం గ్రామంలోకూడా ఇలాంటి బెదిరింపు ప్రకటనే ఒకదానిని గోడకు అంటిస్తున్న ఒక కుర్రవాణ్ణి స్థానిక ప్రజలుపట్టుకొని పోలీసులకు అప్పగించారు.

19 వ తేదిన యీ గ్రామంలో దగ్ధమైన ఒక గడ్డివాము సమీపంలోనే యీ కుర్రవాణ్ణి పట్టుకున్నారు

అల్యూమినం ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

కార్మిక నాయకుల అరెస్టు

వారణాసి, జూన్ 23

మిర్జాపూర్ జిల్లా వింధ్యాచలోని హిందుస్థాన్ అల్యూమినం ఫ్యాక్టరీ కార్మికులు తమ పని పరిస్థితులను మెరుగుపర్చాలని కోరుతూ నిన్నటి నుండి సమ్మె చేస్తున్నారు.

ఈ ఫ్యాక్టరీలో 1250 మంది కార్మికులు పనిచేస్తున్నారు, వీరిలో 90 శాతం పనివారు సమ్మెలో పాల్గొంటున్నారని కార్మిక సంఘాధ్యక్షుడు, శాసనమండలిసభ్యుడునైన శ్రీ ప్రభు నారాయణ సింగ్ నేడు పత్రికల వారితో చెప్పారు

ఈ సమ్మెలో 70 శాతం పనివారు పాల్గొంటున్నారనీ, యీ ఫ్యాక్టరీలోని వివిధ కార్మిక సంఘాల మధ్య కొలది దినాలుగా ఉద్రిక్తత యేర్పడిన దృష్ట్యా 144 వ సెక్షన్ అమలు జరుపుతున్నామని మిర్జాపూర్ జిల్లా మేజిస్ట్రేట్ చెప్పారు

దేశరక్షణ చట్టం నిబంధనలను ఉల్లంఘించారనే పాకుతో ఈ యూనియన్ ఉపాధ్యక్షుడు కార్యదర్శి, మరో పార్లమెంటు సభ్యురాలిని పోలీసులు అరెస్టుచేశారు.

రాష్ట్రీయ గ్రామీణసంఘ అనే తమ సంఘాన్ని గుర్తించాలనీ, అధికదరల అలవెన్సు హెచ్చించాలనీ ఆనారోగ్యపు శెలవులు క్యాజువల్ శెలవులు, వంటిగా శెలవులూ సరిగా అమలుజరపాలనీ కార్మికులు కోరుతున్నారు.

పదిరో కొట్టుకు వస్తుందగా పదార్‌కొండ ప్రాంతంలోని ప్రజలు చూచారు.

ఏంజికొండనుండి ఇది జారి నదిలోకి వచ్చినట్లు తొలివార్తలు తెలుపుతున్నాయి ఈ పెద్ద మంచు దిబ్బ నదిలో కొట్టుకు వస్తుండటంవల్ల నదిలో నీటి మట్టం తాత్కాలికంగా పెరిగింది

కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

ఆహార పరిస్థితి పై చర్చించేందుకు

న్యూఢిల్లీ, జూన్ 23

దేశంలో ఆహారపరిస్థితిని గురించి చర్చించడానికి కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం జూన్ 25 26 తేదీలలో సమావేశ మవుతున్నది.

ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు వస్తున్న వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా సమావేశానికి ఆహ్వానించారు

ధరల కంట్రోలుకు తీసుకోతగ్గ చర్యలను గురించి చర్చించడంతోపాటు వచ్చే ఎ ఐ సి సి సమావేశానికి తేదీనికూడా నిర్ణయిస్తారు.

ఈసారి పి ఐ. సి. సి. సమావేశం ఆంధ్రప్రదేశ్‌లో జరుగా వెస్టెండీస్‌లో జరుగుతుంది.

గతసారి బొంబాయి సమావేశంలో చర్చకు రాని అనధికార తీర్మానాల చర్చకు ప్రత్యేకంగా సమావేశం జరపాలా, వద్దా అనే సంగతి కూడా చర్చిస్తారు.

ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన సి. యస్. పి సభ్యులనట్ల పార్టీ పైకి ఏమిటనేది కూడా నిర్ణయమవుతుంది

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ

కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 23

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం జూన్ 24 వ తేదీన జరుగుతుందని పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్ నేడు ప్రకటించారు

పారిస్ విమానాశ్రయం

ఉద్యోగుల సమ్మె

విమానాల రాకపోకలకు అంతరాయం

పారిస్, జూన్ 23

పారిస్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలను కంట్రోలు చేసే ఉద్యోగులు నేటి నుండి నిరవధికంగా సమ్మె ప్రారంభించారు శీతకమయిన వాతావరణం నిర్వహించే యీ ఉద్యోగుల ఎమ్మెకారణంగా విదేశాల నుండి వచ్చి పోయే విమానాల ప్రయాణానికి అంతరాయం ఏర్పడింది.

వెంటనే తిరిగివచ్చి పనుల్లో చేరకపోతే అరెస్టవాలు, జైలుశిక్షలు విధిస్తామనివెలువడిన ప్రభుత్వ హెచ్చరికలను గూడా వీరు ఖాతరు చేయలేదు.

ఇంతకు ముందు ఒకసారి జరిగిన పని నిలుపుదలకు వాయ్యడవి ఆరోపించి ఒక ఉద్యోగిపై అధికారులు క్రమశిక్షణా చర్యలుపెట్టినందుకు నిరసనగా వీరు సమ్మె ప్రారంభించారు

భారత్‌కు పాకిస్తాన్ బియ్యం అమ్మకం

ప్రతిపాదన

రావల్పిండి, జూన్ 23

భారత దేశానికి ఒక లక్షటన్నుల "బాసి" 'కంగిసి' రకపు బియ్యం అమ్మడానికి పాకిస్తాన్ సిద్ధంగావుంది.

పరుకు ధర గురించి ఉభయ ప్రభుత్వాల మధ్య సంప్రతింపులు జరుగుతున్నవి.

ఈ విషయంలో ఒప్పందం కుదిరితే, మరో వారం వ్యవధిలో కరాచీనుండి సరుకురవాణాకు సిద్ధంగా వున్నట్లు పాక్ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నవి.

తమపార్టీని సంయుక్త సోషలిస్టుపార్టీగా ఇకముందు పిలవాలని మైసూరు శాసనసభ సి ఎస్. పి ప్రతిపక్ష నాయకుడు శ్రీ శివప్ప నేడు ఒక ప్రకటన చేశారు.

ముఖ్యమంత్రుల సమావేశం

(1 వ పేజీ తరువాయి)

పెరగడం గమనించతగిందని అన్నారు. మే 30 వ తేదీన బోనస్ధరల మూలీ సంఖ్య 144.5 ఉందనీ ఇది గత సంవత్సరం ఇదే సమయాని కంటే 8 6 పాయింట్లు ఎక్కువని అన్నారు ఆహారధాన్యాలు ఇతర వ్యవసాయ సరకుల ధరలు విపరీతంగా పెరిగాయని అన్నారు

ఆహార పదార్థాల ధరలు 18 శాతం పెరిగితే కాయ ధాన్యాల ధరలు 16 5 శాతం పెరిగాయని అన్నారు ధరలు ఇంత ఎక్కువగా పెరిగిపోవడంవలన అత్యధిక సంఖ్యాకులు అనేక బాధలుపడుతున్నారనీ ఈ నాడు ప్రజలముందున్న ప్రధాన సమస్య ఇదేనని అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగం

ఆహారధాన్యాల వ్యాపారంలో ప్రభుత్వం ప్రవేశించేందుకుగాను ఆహారధాన్యాల ప్రభుత్వ వ్యాపార సంస్థాన్ని నెలకొల్పాలని ప్రథమంగా నియ్యం కొమగోలుతో ఈ వ్యాపారం ప్రారంభమవుతుందనీ కేంద్ర ఆహార వ్యవసాయశాఖమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు ముఖ్యమంత్రుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు

తరుగుప్రాంతాలకు నియ్యం సత్వర రవాణాకు తీసుకునే చర్యలను శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు ప్రభుత్వంవద్ద తగినన్ని గోదాము లున్నవని ప్రకటించారు.

ఆహార ధాన్యాల ప్రభుత్వ వ్యాపారవంతకు ప్రథమ దశలో ఇతర ప్రైవేటు ఆహార ధాన్యాల వర్తకులవలనే లైసెన్సు యివ్వబడుతుందనీ అది ప్రభుత్వ సంస్థ అవడం ఒక్కటే విశేషమనీ అన్నారు.

మార్కెట్లో ఉండే ధాన్యం మిగులులో ఎంతవరకు ప్రభుత్వ వ్యాపార సంస్థ కొనేదీ ఎప్పటికప్పుడు ఈ సంస్థ నిర్మాణ స్థాపనమునుబట్టి గోదాము అవకాశాలను బట్టి మార్కెట్ పరిస్థితిని బట్టి నిర్ణయించుకోవడం జరుగుతుంది కాలక్రమేణా ఇతర దేశాల నుండి దిగుమతులు ఎక్కువగా కూడా ఈ ప్రభుత్వ నిల్వ వ్యాపారసంస్థకు అప్పగించబడుతుంది. ప్రస్తుతానికి నియ్యం వరకు మాత్రమే ఈ సంస్థ కొనుగోలు చేస్తుంది

"గోధుమకు సంబంధించినంత వరకు ప్రస్తుతం ఉన్న మండలాల ఏర్పాటులో ఇంతలో మార్పు ఏమీ ఉండదు. దీనిని క్రమబద్ధంచేసే చర్యలను అమలు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వాలు తగిన యంత్రాంగాన్ని ఏర్పరచాలి ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వాలు అధికంగా అప్పుపెట్టవలసిన సొమ్ములో కేంద్రం కొంత భాగాన్ని భరించుతుంది.

ప్రభుత్వ నిధానంయొక్క తక్షణ కర్తవ్యం ధరలను స్థిరీకరించి వాటిని అరికట్టడమే

కేరళ, మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్, ఒరిస్సా మొదలైన తరుగు ప్రాంతాలకు స్వేచ్ఛగా ఎగుమతి చేయవలసిన అవసరం ఉంది.

1 ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో ధాన్య సేకరణ ధాన్యం లెవీ వద్దరులను తక్షణం నిలుపుదల చేయాలని దక్షిణ మండలంలోని ఆంధ్ర మద్రాసు తదితర రాష్ట్రాల మధ్య నియ్యం రవాణాపైఉన్న ఆంక్షల నిర్బంధాలను సడలించాలనీ భారత ప్రభుత్వం నిర్ణయించింది, ఇవి వెంటనే అమలులోకి వస్తాయి

2 పశ్చిమబెంగాల్ రిజిస్తా రాష్ట్రాలమధ్య నియ్యం రవాణాకు అవకాశం కలిగించడానికి ఏమి చేయాలన్న విషయాన్ని తక్షణం పరిశీలించాలి

పశ్చిమబెంగాల్‌కు కావలసిన యా పత్తు ఆహారధాన్యాలను - దిగుమతులు చేయబడిన నియ్యం, గోధుమ నిల్వలనుండి పంపడం భారతప్రభుత్వానికి సాధ్యంకాలేదు, దేశీయంగా వుండిన లభ్యమైన పంటనే స్వేచ్ఛగా రవాణా చేయడానికి ప్రోత్సాహం కలిగించాలి

3 మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్‌లమధ్య నియ్యం రవాణాపై ఉన్న అన్నిరకాల ఆంక్షలను రద్దుచేయడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది ప్రభుత్వ స్థాయిలో ఈ రాష్ట్రాలమధ్య జరిగే ఆహార ధాన్యాల వర్తకం నిలుపుదల చేయబడుతుంది. మామూలుగా ఇదివరకు జరిగే వర్తక వ్యాపారాలు యథాప్రకారం సాగిందడానికి అవకాశాలిస్తాయి.

అమెరికా ప్రభుత్వ కజ్జాకోరుతనం

తూర్పు జర్మనీ మీదుగా విమానయానం విషయమై

వాషింగ్టన్, జూన్ 23

తూర్పు జర్మనీ భూభాగం మీదుగా పశ్చిమ బెర్లిన్ తో రాకపోకలు జరిపే పాన్ అమెరికా వైమానిక సంస్థ విమానాల భద్రతకు సోవియట్ ప్రభుత్వాన్ని తాము జవాబుదారీగా పరిగణిస్తామని అమెరికా విదేశాంగశాఖ నేడు తెలియజేసింది.

ఆ ప్రాంతంపై సార్వభౌమాధికారాలు గల తూర్పు జర్మనీ ప్రభుత్వ అనుమతితో విమానాలు నడపకుండా అమెరికా విమానాలు ఇలా సంచరం జరుపుతే విపత్తు ఉంటుందని సోవియట్ ప్రభుత్వం నిన్న చేసిన ప్రకటనకు అమెరికా విదేశాంగశాఖ ఈ విధంగా జవాబు చెప్పింది.

సోవియట్ నిరసన లేఖపట్ల తమ ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, బ్రిటిష్ ఫ్రెంచి ప్రభుత్వాలతో సంప్రతిస్తుందనీ కూడా ఆ అధికారి తెలిపారు ఆ ప్రభుత్వాలకు కూడా సోవియట్ నిరసనలేఖలు రాశారనీ అయన అన్నారు

పశ్చిమ బెర్లిన్‌తో వైమానిక రాకపోకలకు పశ్చిమ రాజ్యాలకు గల హక్కుకు, యుద్ధానంతరం జరిగిన వాటాను అగ్రరాజ్యాల సమావేశాల్లోనే నిర్ణయ మయాయని ఈ అధికారి తన ప్రకటనలో వాదించారు.

పశ్చిమ బెర్లిన్‌తో "పాన్ - అమెరికన్" కంపెనీ విమానాల రాకపోకలు మేనెలాఖరులో ప్రారంభమయాయనీ, అవి వారానికి మూడు సార్లు వొప్పున మామూలుగానే కొనసాగిస్తున్నాయనీ, అయన తెలిపారు.

ఈనిరంగా ఎగురుతున్న ఈ విమానాల భద్రతకు తాము హామీ ఇవ్వజాలమని తూర్పు జర్మనీ ప్రభుత్వం విన్నటి తన నిరసన ప్రకటనలో స్పష్టంచేసింది.

ఈ విమానయానం విషయమై సోవియట్ వంపిన నిరసన లేఖను బ్రిటిష్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అండన్ వార్త

అమెరికా సైనిక సన్నాహం

లండన్, జూన్ 23

దక్షిణ వియత్నామ్‌లో అమెరికా వైమానిక సన్నాహాలను తీవ్రతరం చేస్తున్నదనీ, థాయ్‌లాండ్‌కికూడా యుద్ధసామగ్రిని చేరవేస్తున్నదనీ వాషింగ్టన్‌లోని రాయిటర్ విలేకరి తెలుపుతున్నారు. టాంకులు, సాయుధశకటాలు మొదలయినవాటిని థాయ్‌లాండుకి అందుబాటులోనికి తీసుకువస్తున్నదని తెలిపారు. అగ్నేయాసియాలో కమ్యూనిస్టు దురాక్రమణ"ను అరికట్టేందుకు అత్యవసర కార్యక్రమం" పేరుతో ఇదంతా సాగుతున్నది.

అమెరికా నౌకాదళానికి చెందిన ఏడు యుద్ధనౌకలు ప్రస్తుతం హాంకాంగ్‌లో వర్తకసందర్శనంగా ఉన్నాయి అయితే అగ్నేయాసియా రంగంలో యుద్ధాలు ప్రజ్వలించవచ్చుననే ఉద్దేశంతో కాదు వీటిని అక్కడ ఉంచినదని అమెరికా అధికారులు జవాబుచెప్తున్నారు.

అగ్నేయాసియా విషయంలో జాన్సన్ ప్రభుత్వపు గట్టి తనానికి అనుగుణంగానే అక్కడ ఈ సైనిక సన్నాహాలు సాగుతున్నాయని అమెరికా విదేశాంగశాఖాధికారి తెలిపారు.

లావోస్ రాజధాని వియంతియానోలో బ్రిటన్ అమెరికా కెనడా భారత, పోలాండ్ దక్షిణ వియత్నామ్ రాయబారులు లావోస్ సమస్యపై సంభాషణలు కొనసాగిస్తున్నారు.

పాథెట్ లావోకి సౌహార్దపూర్వక షరతులు

పాథెట్‌లావో అధీన ప్రాంతాలపై అమెరికా యుద్ధ విమానాల గస్తీను ఒక వారకుపైనే అపించుతానని సౌవన్న ఫౌమా అన్నట్లు వియంతియానా వార్త పాథెట్‌లావో సేనల స్వాధీనంచేసుకున్న ప్రాంతాలన్నిటినీ అవి ఖాళీ చేయాలనీ, "ఉత్తర వియత్నామ్ సేనలనైతే దాటలేనా" నీ ఆయనవారకు పెట్టారట.

లావోస్‌లో జరాన యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘంలోని పోలెండు ప్రతినిధి తన ప్రభుత్వంతో సమాలోచనలకై స్వదేశం వెళ్ళి తిరిగి వియంతియానా తిరిగివచ్చారని వార్త.

జనరల్ హార్కిన్స్ యుద్ధోన్మాదం

దక్షిణ వియత్నాను "కాపాడేందుకు" చైనాతో యుద్ధానికైనా సరే సిద్ధపడాలనీ, అది మంచిదనీ ఇంతవరకు దక్షిణ వియత్నామ్‌లోని అమెరికా సేనల సర్వసేనానిగా ఉన్న జనరల్ పాల్ హార్కిన్స్ నేడు వాషింగ్టన్‌లో పత్రికా విలేకరులతో అన్నారు. దక్షిణ వియత్నామ్‌లో తన పదవిని జనరల్ మాక్‌లాండ్‌కి అప్పగించి ఈయన ఈ వేళ వాషింగ్టన్‌కి తిరిగి వచ్చారు.

'కమ్యూనిస్టుల గనుక అగ్నేయాసియాలో ప్రవేశిస్తే ప్రపంచంలోని ఆ ప్రాంతానికంతటికీ ప్రమాదం అని నేననుకుంటున్నాన'ని అయన అన్నారు.

కాబట్ లాడ్జి రాజీనామాకు కారణం?

సైగాన్, జూన్ 23

అమెరికా అధ్యక్ష పదవికి జరిగే ఎన్నికలో విలియం స్క్రాంటన్ అభ్యర్థిత్వాన్ని బలపరచేందుకు, దక్షిణ వియత్నాంలో తన రాయబారి పదవికి రాజీనామా ఇచ్చినట్లుహెన్రికాబట్ లాడ్జి నేడిక్కడ చెప్పారు.

కాని ప్రమాదంలో గాయాలు తగిలిన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం క్రమంగా కోలుకుంటున్నారు.

ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణానికి పబ్లిక్ రంగంలో కొత్త సంస్థ

హిందూస్థాన్ స్టీల్ వర్క్స్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ పేరిట నమోదు

కలకత్తా జూన్ 23

భారీ ఉక్కు ఫ్యాక్టరీతో సహా భవిష్యత్తులో నిర్మించే అన్ని ఉక్కు కర్మాగారాల నిర్మాణం, ఉత్పత్తి అజమాయిషీకి, భారత ప్రభుత్వం, "హిందూస్థాన్ స్టీల్ వర్క్స్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ" అనే పేరుతో పబ్లిక్ రంగంలో ఒక సంస్థను రిజిష్టర్ చేసింది.

ప్రస్తుతం ఈ కంపెనీ మూల ధనం ఒక కోటి రూపాయలు

ఈ కంపెనీ భారతదేశంలోనూ, ఇతర ప్రాంతాలలోనూ అన్ని రకాల ఇనుము, ఉక్కు, కర్మాగారాలు, వాటి ఉప ఉత్పత్తులు, అనుబంధ పరిశ్రమలు రసాయన ఎరువులు, హార్డ్‌వేర్లు, కాంక్రీటు, వర

పవిత్ర శిరోజాల దొంగిలింపు దర్యాప్తుపై అబ్దుల్లా విమర్శ

శ్రీనగర్ జూన్ 23

గత డిసెంబరులో జరిగిన పవిత్రశిరోజాల దొంగిలింపు సమస్యపై "అసంపూర్తిగానూ పేలవఖబుగానూ దర్యాప్తు జరిపించినందుకు భారత ప్రభుత్వాన్ని షేక్ అబ్దుల్లా గట్టిగా విమర్శించారు

నిజమైన దోషులను బట్టబయలుచేసి మళ్ళీ, ఇంకా ఎప్పుడూ ఇలాంటి జరగకుండా వారిని కఠినంగా శిక్షించడం భారత ప్రభుత్వ కర్తవ్యమని షేక్ అబ్దుల్లా అన్నారు

గతరాత్రి మౌలీ అవ్వాన్ అధ్యక్షత న కార్యాచరణ కమిటీ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

కొంతమంది కేంద్రప్రభుత్వ ఉద్యోగులు సరిగా దర్యాప్తును సాగించలేదని ఆయన ఆరోపించారు. కొంతమందిని ఈ నేరాన్నుండి తప్పించేందే ఉద్దేశంతోనే వారలా చేస్తున్నారన్నారు

తాను ప్రజాస్వామ్యపక్షానికి వెళ్ళి కాశ్మీర్ వాణి వినిపిస్తానని తన కర్తవ్యాన్నుండి ఎవ్వరూ తనను అపజేయలేరని షేక్ అబ్దుల్లా ఉద్ఘాటించారు.

తన లండన్ ప్రయాణాన్నిగూర్చి చాలా ఊహాగానాలు జరిగాయనీ అక్కడినుండిరాగానే పరిష్కారమార్గాన్ని చూపెడతానని అందరూ అనుకొంటున్నారు అనవసరమైన ఊహాగానాలకు తాను తావు ఇవ్వదలచుకోలేదనీ ఇప్పుడు లండన్ వెళ్లడంవలన ఉపయోగం వుందనే ఉద్దేశ్యంతోనే తన ప్రయాణాన్ని మానివేసుకొన్నానని అబ్దుల్లా చెప్పారు.

కాశ్మీర్ ప్రజల భవిష్యత్తు లండన్‌లోగాని, న్యూఢిల్లీలోగాని రావల్పిండిలోగాని నిర్ణయించబడకూడదని అబ్దుల్లా అన్నారు. కాశ్మీర్ ప్రజల భవిష్యత్తు కాశ్మీర్ ప్రజల అభిమతానుసారం కాశ్మీర్ ప్రజలే నిర్ణయిస్తారని ఆయ నన్నారు

ఫరూకీ సభ ఆపివేత

ఘర్షణలు జరుగవచ్చుననే కారణంగా

శ్రీనగర్, జూన్ 23

మౌల్వీ ఫరూకీ నాయకత్వాన నూతనంగా ఏర్పడిన ఆవామీ కార్యాచరణ కమిటీ అధ్వర్యాన ఈ వేళ సాయంత్రం జరపదలచిన బహిరంగ సభను ఘర్షణలు జరుగుతాయని భయపడి మానివేయవలసి వచ్చింది.

సభ జరుగుతుందను కొన్న హజారీ బాగ్‌వద్ద సాయంత్రమా అ తరువాత కూడా పోలీసులు కావలాఉన్నారు. అంతకుముందు ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకర్తలకు, ఫరూకీ అనుచరులకు మధ్య నగరంలోని వివిధచోట్ల చిన్న చిన్న ఘర్షణలు జరిగాయి

ఘర్షణలు జరిగిన ఉదంతాలు ఉన్నప్పటికీ పరిస్థితి ప్రశాంతంగానే వున్నదని అధికార వర్గాల ద్వారా తెలియవస్తోంది.

ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకర్తలు కొందరు తమ సభావేదికను పడగొట్టడానికి ప్రయత్నించి దెబ్బలాటను కల్పించుచున్నందున సభ మానుకోవలసి వచ్చిందని ఫరూకీ పత్రికా విలేకరులతో చెప్పారు.

రాత్రి ఎనిమిది గంటలకు ఫరూకీ జామ్మా మసీదులో సమావేశమైన తన అనుచరుల నుద్దేశించి ప్రసంగించారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌వారిని చెదరగొట్టడానికి గాలిలోకి కాల్పులు

జమ్మూ జూన్ 23

ఇక్కడికి 110 మైళ్ళ దూరంలోవున్న దోడాలో ప్లెబిసైట్‌ఫ్రంట్‌కు ఎంబందించిన జనసమూహాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు గాలిలోకి తుపాకులు పేల్చారు.

ఇక్కడికి అందినవార్తలను బట్టి జాతీయ మహాసభకు చెందిన ఒక బహిరంగ సభలో అబ్దుల్‌గనీగోనా మరో పార్లమెంటుసభ్యుడూ, జాననసభ్యుడు ఇఖాన్ మహమ్మద్ అయూబ్ ఖాన్ గారలు ప్రసంగించుతూ వుండగా ప్లెబిసైట్ ఫ్రంట్ కార్యకర్తలు రాళ్ళుదుద్వారు పోలీసులు వారిపై లాఠీచార్జి చేసినప్పటికీ రాళ్ళుదువ్వడం కొనసాగుతునే ఉంది. కొంతమంది పోలీసులు గాయపడ్డారు కూడా ఆ తరువాత పోలీసులు గాలిలోకి తుపాకులను పేల్చారు.

కాశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీ శాఖ స్థాపన

కామరాజ్‌తో సాదిక్ చర్చించే అవకాశం

ఢిల్లీ జూన్ 23

కాశ్మీర్‌లో కాంగ్రెస్‌పార్టీ శాఖను స్థాపించే విషయమై కామరాజ్‌తో శ్రీ సాదిక్ చర్చించవచ్చునని తెలుస్తున్నది. నేడు దయం శ్రీనగర్‌నుండి సాదిక్ ఢిల్లీ వచ్చారు సాదిక్ వెంట కాశ్మీర్ రెవిన్యూమంత్రి మీర్ ఖాసిమ్ కూడా వున్నారు.

కాంగ్రెస్ శాఖను కాశ్మీర్‌లోకూడా ఏర్పరచాలనే ప్రతిపాదనను కాశ్మీర్ జాతీయ సభ సభ్యులలో అత్యధికభాగం బలపడుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది

రాష్ట్రంలోని అభివృద్ధికర జాతీయశక్తులను ఉత్సాహ పరిచేందుకు ఈ విషయమై ఈ ప్రతిపాదనను గురించి ఆలోచించ వలసిందిగా పలువురు జాననసభ్యులు విజ్ఞప్తి చేశారట. తదుపరి చాలామంది రాష్ట్ర జాననసభ్యులు ఈ ప్రతిపాదనవల్ల తమ సుముఖతనాన్ని వ్యక్తపరిచారు.

బళ్ళారిజిల్లాలో కలరా

హోస్పేట, జూన్ 22

బళ్ళారిజిల్లాలో హరపనహల్లి - కొట్టూరు ప్రాంతంలో కలరా వ్యాపించినట్లు వార్తలు అందాయి కలరా వ్యాపించిన గ్రామాల్లో ప్రజలకు వ్యాధి నిరోధక నూరిమందును వేశారు.

తెనాలి పంచాయతీ సమితి ఎన్నికలు

తెనాలి, జూన్ 23

తెనాలి పంచాయతీ సమితికి శ్రీ గంటా రామకృష్ణయ్య అధ్యక్షులుగా, శ్రీ గారె వెంకటప్పారెడ్డి ఉపాధ్యక్షులుగా నేడుఎన్నికయ్యారు.

అమృతలూరు

అమృతలూరు పంచాయతీ సమితికి శ్రీ తొప్పకంటి అప్పారాయుడు అధ్యక్షులుగా తిరిగి ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి వెంకటసుబ్బయ్య ఎన్నికయ్యారు ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.

నందిగామ పంచాయతీ సమితి

నందిగామ, జూన్ 24

ఈ నెల 23వ తేదీన నందిగామ పంచాయితీ సమితికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షులుగా శ్రీ వారెడ్డి సత్యనారాయణ ప్రసాద్ ఉపాధ్యక్షులుగా శ్రీ ఉదెమొదలు నాగభూషణం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

సమితి కోఆప్షన్ సభ్యుల ఎన్నికల పోటీలో శ్రీయుతులు మామిడి శేషయ్య (పెనుగంచిప్రోలు) ఎట్లెల్లి సూర్యనారాయణ (పెనుగంచిప్రోలు) దప్పిడి కృష్ణదాసు (బందిరావులెం) బరంత పురుషోత్తం (కనగిపాడు) శ్రీమతులు సంతోతు అన్నమ్మ (కొణకంచి) చిదుమామిళ్ళ ఇందిరాదేవి (చందాపురం) గెలుపొందారు విజయవాడ సబ్‌కలెక్టరు శ్రీ వీరరాఘవన్ ఎన్నికలను నిర్వహించారు

తాడిపత్రి సమితి అధ్యక్షుని ఎన్నిక

తాడిపత్రి జూన్ 24

అనంతపురంజిల్లా తాడిపత్రి పంచాయతీ సమితి ఎన్నికలు జూన్ 20 న జరిగినవి శ్రీ కె పి వెంకట్రామిరెడ్డి శ్రీ చల్లా సుబ్బరాయుడు వర్గాలమధ్య తీవ్రమైన పోటీ జరిగింది

కోఆప్షన్ ఎన్నికలలో శ్రీ చల్లా సుబ్బరాయుడు వర్గానికి 37 ఓట్లు, శ్రీ వెంకట్రామిరెడ్డి వర్గానికి 39 ఓట్లు రావడంవలన కోఆప్షన్ సీట్లు అయా శ్రీ వెంకట్రామిరెడ్డి వర్గానికేదక్కినాయి ప్రెసిడెంటుగా శ్రీ కె పి వెంకట్రామిరెడ్డిగారు ఎన్నికైనారు,

కోఆప్షన్‌లో ఎన్నికైనవారు: శ్రీయుతులు కె పి, వెంకట్రామిరెడ్డి, వి. కె, ఓబిరెడ్డి (జనరల్) బుడిగి పకీరప్ప, అంగడి సుబ్బరాయుడు (రిజర్వు) శ్రీమతి కసిరెడ్డి లక్ష్మమ్మ, శ్రీమతి అదిలక్ష్మమ్మ

అడ్డతీగల

తూర్పు గోదావరిజిల్లా అడ్డతీగెల పంచాయతీసమితి ఎన్నికలుఈనెల 19 న జరిగాయి

శ్రీ ఎదాల వీరరాజుగారు పంచాయతీ సమితి అధ్యక్షులుగాను రామవరం కె టరు రైతు సంఘ అధ్యక్షులు శ్రీ కట్టువల్లి వెంకయ్యగారు ఉపాధ్యక్షులుగాను పోటీలేకుండాఎన్నికయ్యారు.

అధ్యక్షస్థానానికి రైతుసంఘం బలపరచిన అభ్యర్థి శ్రీ వీరరాజుగారికి 39 ఓట్లు ఉన్నప్పటికీ ప్రభుత్వ బాహుమతిఇచ్చే 20 వేల రూపాయలు పోగొట్టడానికా అన్నట్లు ముఖాదార్లు 17 ఓట్లతో శ్రీ రోడ్డువల్లి సుగ్గయ్యగారిని పోటీ పెట్టిందటం అన్యాయమని ప్రజలు చెప్పుకుంటున్నారు.

మొదట జరిగిన కోఆప్షన్ ఎన్నికలలోరైతు సంఘం తరపున పోటీచేసిన అభ్యర్థులు శ్రీమతి కోనా జగ్గయ్యమ్మ శ్రీమతి కామశెట్టి నీతయ్యమ్మ శ్రీ వంపరి మాణిక్యం. ఏకెస్సీ రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ గొర్లె సోమయ్య, రైతుసంఘ కార్యదర్శి శ్రీ హనుమంత సత్యనారాయణ గార్లు గెలుపొందారు

నెల్లిమర్ల

నెల్లిమర్ల పంచాయతీ సమితి ప్రెసిడెంటుగా శ్రీ పెనుమత్ససాంబశివరాజువైస్‌ప్రెసిడెంటుగా శ్రీ దంతులూరిసన్యాసి వెంకట విజయరామరాజుగార్లు ఏకగ్రీవముగా ఎన్నికైనారు

వేసవిలో అదనంగా 430 రైలుబండ్లు

పశ్చిమ రైల్వేలో

బొంబాయి జూన్ 23

వేసవిలో ఉండే రద్దీని తట్టుకునేందుకు పశ్చిమ రైల్వే మండలంలోని, వివిధ సెక్షన్లలో ఏప్రిల్ 15 జూన్ 15 అ మధ్య అదనంగా 430 రైళ్లు నడిచాయనీ వాటిలో 2 లక్షల 72 వేల 78 మంది వయనించారనీ పశ్చిమ రైల్వే అధికార ప్రకటన తెలుపుతోంది

గుజరాత్ గుల్బర్గా ఎక్స్‌ప్రెస్‌లో అదనంగా 1 80,000 మంది ప్రయాణం చేశారు.

మిగతా బండ్లలో 92 078 మంది వయనించారు. మొత్తంమీద ప్రయాణీకుల రద్దీ ఈ వేసవిలో 56 శాతం పెరిగింది

అదనపు రైళ్ళతోపాటు 819 అదనపు కోచీలను కూడా ఏర్పాటు చేశారు

మైసూరులో అధిక ఆహారోత్పత్తి

బెంగుళూరు జూన్ 23

మైసూరు ఆర్థికమంత్రి శ్రీ బి డి జెట్టి శాసనమండలి సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైర్యస్‌గా రాష్ట్రంలో ఆహారోత్పత్తిని పెంచడానికి ఒక ఉప సంఘాన్ని నియమించినట్లు తెలియజేశారు

ఫ్లాప్రో ప్రియేషన్ వడ్డులపై పబ్లిక్ వర్క్స్ కమిటీ రిపోర్టులపై జరిగిన చర్చకు సమాధానంయిస్తూ పైవిధంగా తెలియజేశారు

సెక్రటేరియట్ స్థాయిలో ఇందుకు ఒక ప్రత్యేక కార్యదర్శిని నియమించినట్లు తెలియజేశారు

కేరళ చర్చల్లో పవిత్ర వస్తువులను దొంగలించి లేదా నాశనంచేసిన కేసుల్లో పరిస్థితిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి శంకర్ చెప్పారు.

చిలకలూరిపేటలో కమ్యూనిస్టుపార్టీ నిధి

రు.5700 వాగ్దానాలు; రు.2500 వసూళ్లు

చిలకలూరిపేట జూన్ 24

గుంటూరుజిల్లా చిలకలూరిపేటలో కమ్యూనిస్టుపార్టీనిధికి ప్రజలు ఎంతో అదరాభిమానాలతో విరాళాలిచ్చారు ఇంతవరకు రు 5700 వాగ్దానాలు రాగా, 2500 వరకు వసూళ్ళయినాయి విరాళాలు రు 6 వేళ మించవచ్చునని అనుకుంటున్నారు

గుంటూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ ఎం. ఎల్ ఏ, జిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ మల్లయ్యలింగం శ్రీ బ్రహ్మానందం శ్రీ కరణం రంగారావు శ్రీ జాన్ శ్రీ మేకపోతుల విద్యుయ్యగార్లు చట్టణంలో వివిధ ప్రాంతాలలో విరాళాల నిమిత్తం పర్యటించారు.

మెండెలా విడుదలకు ప్రార్థనలు

లండన్ జూన్ 22

జైళ్ళలో నిర్బంధింపబడ్డ ఆఫ్రికా జాతీయ నాయకుడు నెల్సన్ మెండెలా తదితర దక్షిణ ఆఫ్రికా నాయకుల విడుదలకై ప్రార్థనలు జరుపవలసిందిగా కాంటర్‌బరి ఆర్చిబిషప్ మైదేర్‌రామ్సే నేడు విజ్ఞప్తి చేశారు.

బర్మా కొండిశీకులకు పునరావాస సౌకర్యం

మద్రాసు, జూన్ 23

బర్మానుండి వచ్చే భారతీయులకు ఒక క్యాంపు ఏర్పాటు చేయటానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

మద్రాసుకు ఇరవై ఒక్కమైళ్ళ దూరంలో ఉన్న పోలవరంలో అయిదువందల కుటుంబాలు ఉండటానికివీలుగా శాశ్వాంపునిర్మిస్తారు

దశాబ్దాలకు పూర్వం యిచ్చటనుండి వెళ్ళిపోయి యిచ్చట ఏమధ్యమైన సంబంధాలు లేని వారికొరకు యీ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది వీరికి పునరావాస సౌకర్యంకల్పించే పరకా యీ క్యాంపులు అట్టి పెడతారు.

బర్మానుండి ఎంత మంది వచ్చేది, వారి వృత్తుల వివరాలు తెలియజేయమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది పూర్తినమాచారాన్ని పంపిందమని బర్మాలోని భారత రాయబార కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం కోరినట్లు తెలుస్తోంది.

బర్మాలోని భారతీయులు భారతదేశానికి రావటం ప్రారంభించారు. రంగూన్‌నుండి వీరు విమానాల్లో కలకత్తావచ్చారు. వెయ్యిమంది జూలై మొదటివారంలో మద్రాసుకు ఓడలో వస్తారనుకుంటున్నారు.

బర్మాలో నివసిస్తున్న భారతీయులలోకు చిల్లర వ్యాపారాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటంతో భారంతా భారతదేశం మీద పడ్డారు.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు ముఖ్యులతో నందా చర్చలు

న్యూఢిల్లీ జూన్ 23

ఈ మధ్య ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికలపై మంత్రి వర్గీయులు, అనధికారవర్గం వారితో తాను జరుపుతున్న చర్చలను పూర్తిచేసేందుకు గా మ కేంద్ర హోమ్ మంత్రి శ్రీ నందా తన మిగతా కార్యక్రమాలన్నిటిని నేడు రద్దు చేసుకున్నారు.

మంత్రివర్గ సమావేశాలుగాని లేదా ప్లానింగ్ కమిషన్ సమావేశాలకు గాని ఆయన హాజరుకారు.

'ప్రతినిముషం మా చర్చలలో కొంత అభివృద్ధి కనపడుతున్నది. రాత్రులు కూడ కూర్చుని సమస్యను పరిష్కరిస్తాం.' అని శ్రీ నందా నేటి సాయంకాలం చర్చలు జరిపిన తదనంతరం తెలియచేశారు.

ఎన్నికలను పరిశీలించ వలసిందిగా శ్రీ నందాను కాంగ్రెసు కార్యవర్గం నియమించింది. శ్రీ నందా ఇప్పటికి గత మూడు రోజులుగా 18 గంటలుపాటు చర్చలు జరిపారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. వి. గుప్త ఎన్నికకో సహా అనేక ఎన్నికలలో ఎటువంటి అవినీతికర పద్ధతులను అవలంబించారో నేటిరాత్రి జరిగే సమావేశంలో చర్చిస్తారు.

గౌహతి- బరౌనీల మధ్య రెండో పైప్ లైను

త్వరలో ప్రారంభం

గౌహతి, జూన్ 23

గౌహతి - బరౌనీలమధ్య ముడి నూనె సరఫరాకు నిర్మించిన రెండవ పైపులైను బరౌనీలోని నూనెశుద్ధి కర్మాగారంలో చిక్కులు ఏర్పడట వలన లోగడ నిర్ణయించిన ప్రకారం పని ప్రారంభించదని బర్మా ఆయిల్ కంపెనీ ప్రతినిధి ఒకరు నేడు పత్రికలవారికి తెలియజేశారు

ఈపైపులైనును బర్మా ఆయిల్ కంపెనీ వారు భారత నూనె కంపెనీకొరకు నిర్మిస్తున్నారు కొద్దిరోజులలో యీ చిక్కులు తొలగిపోతాయని, ప్రాజెక్టు పని ప్రారంభమౌతుందని ఆ ప్రతినిధి తెలియజేశారు

గౌహతి-బరౌనీల మధ్య నిర్మించిన 812 మైళ్ళ పైపు లైను నిర్మాణం పూర్తి అయిందని కూడా ఆ ప్రతినిధి తెలియజేశారు బరౌనీ నూనె శుద్ధి కర్మాగారానికి క్రూడ్ ఆయిల్ సరఫరా జూన్ 22 వ తేదీనుండి ప్రారంభించాలని మొదట నిర్ణయించారు.

జీపు ప్రమాదంలో ఇంజినీరు మరణం

తెలిచేరి వద్ద దుర్ఘటన

కారికట్ జూన్ 23

పి డబ్ల్యు డి, విద్యుద్శక్తికాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కే. ఏ పి మీనన్ జీపు ప్రమాదంలో నేటి సాయంత్రం చనిపోయారు

కన్నమారువద్ద జరుగుతున్న పనిని పరిశీలించిన తరువాత జీపులో తిరిగి వస్తుండగా తెలిచేరికి సమీపంలో తాలై వద్ద ఎదురుగా వస్తున్న బస్సుతో గ్రుద్దుకోవటంతో యీ ప్రమాదం జరిగింది. మధ్యాహ్నం గం॥ 2-30 లకు యీ ప్రమాదం జరిగింది శ్రీ మీనన్‌ను వెంటనే తెలిచేరి ఆస్పత్రిలో చేర్చారు

బస్సు గ్రుద్దుకోవటంతో శ్రీ మీనన్ జీపులో నుండి క్రిందపడిపోయారు. తలకు బలమైన గాయం తగిలి స్పృహ తప్పింది. ఆస్పత్రిలో చేర్చిన తరువాత రెండు గంటలకు స్పృహరాకముందే చనిపోయారు.

అదే జీపులో ప్రయాణంచేస్తున్న అసిస్టెంటు ఇంజనీరుకు డ్రైవర్‌కు కూడా దెబ్బలు తగిలాయి వీరిద్దరినికూడా ఆస్పత్రిలో చేర్చారు.

ఖమ్మంలో కలరా ఉధృతం

ఖమ్మం, జూన్ 24

ఖమ్మంపట్టణంలో రెండురోజులుగా కలరా చాలా ఉధృతంగా వుంది. జూన్ 22 వ తారీఖున పట్టణంలో కలరా వ్యాధి ప్రారంభించింది రెండవరోజువరకు 8 మంది మరణించారు. 26 మంది ఆస్పత్రిలో ప్రమాదస్థితిలోవున్నారు. ప్రజలు చాలా ఆందోళన చెందుతున్నారు ఆరోగ్యశాఖవారు అక్కడక్కడా యింజక్షన్లు చేస్తున్నారు అయినా జబ్బు తగ్గినట్టుగా లేదు పట్టణ ప్రజలందరకూ సరిపోయే ఇంజక్షనుల మందు యిక్కడ స్టాకు లేనట్టుగా తెలుస్తుంది

ప్రావిడెంటు నిధి నుండి కార్మికులకు అప్పు

వెంటనే యివ్వాలని పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

మదురై జూన్ 23

మద్రాసు రాష్ట్రంలోని పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మికులకందరికీ తమ ప్రావిడెంటుఫండులోనుండి రెండు వందల రూపాయల చొప్పున అప్పుగా యిప్పించాలని కోరుతూ పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్ ఎం. ఆర్ సుబ్బరామన్, శ్రీ ఏ మారుతయ్య, కామనసభ్యులు శ్రీ ఆర్ వి స్వామినాథన్, శ్రీ వి శంకరన్‌గార్లు కలసి రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ ఆర్ వెంకటరామన్‌కు ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

నూటికి నూరుశాతం విద్యుద్శక్తి కోతపెట్టినందున రాష్ట్రంలోని పారిశ్రామికసంస్థలన్నిటి నుండి కార్మికులను వదినుండి తొలగించారనీ, వారి జీతంలోసగం మాత్రం దయతలచి యిస్తున్నారనీ. దీనిలోకూడా లోగడ యివ్వవలసిన అప్పులను కూడా మినహాయించుకుంటున్నారనీ ఆ విజ్ఞప్తిపత్రంలో తెలియజేశారు.

కార్మికుల ఆదాయం తగ్గిపోవటమేకాకుండా వ్యయం పెరిగిందనీ కళాశాలలు, పాఠశాలలు తెరిచే రోజులైనందున కార్మికులు తమ పిల్లల చదువులకు ఫీజులు చెల్లించవలసి ఉందనీ పుస్తకాలు కొనవలసి ఉందనీ. అందువలన వెంటనే రెండు వందల రూపాయలు అప్పు యివ్వకపోయినట్లయితే వారు తమ నిత్యజీవిత అవసరాలను తీర్చుకోవటం కూడా సాధ్యం కాదని తెలియజేశారు.

ఈ విజ్ఞప్తి కాపీలను రాష్ట్ర లేబర్ కమిషనర్‌కు ప్రాంతీయ ప్రావిడెంటు ఫండు కమిషనర్‌కు కూడా పంపించారు

భారతగస్తీ కేంద్రాలపై పాక్ సైనికుల కాల్పులు

భారత్ తీవ్ర అభ్యంతరం

న్యూఢిల్లీ జూన్ 23

యుద్ధ విరమణ రేఖకు భారతదేశంవైపున ఉన్న ఇనూరి, నౌషరా పూంఛ్ సెక్టర్ ప్రాంతాలలోని భారతగస్తీ కేంద్రాలపై జూన్ 21 శేదీ తెల్లవారుజామున పాకిస్తాన్ సైనికులు కాల్పులు జరిపినట్లు ఇక్కడ అధికార వార్తలు అందాయి

పాకిస్తాన్ సైనికులు కాల్పులు ప్రారంభించగానే భారత సైనికులు తిరిగి కాల్పులు జరపటంతో పాక్ సైనికులు ఒకని శవాన్ని అక్కడ వదలివేసి పారిపోయారు కొంత ఆయుధ సామగ్రి కూడా దొరికింది అక్కడ కరీరాలను తుడ్చినట్టు కనపడిన గుర్తులను బట్టి మరికొంతమందికి గాయాలు తగిలిన సూచనలు ఉన్నాయి.

పూంఛ్ ప్రాంతంలో ఇద్దరు భారత పోలీసులు చనిపోయారు.

యుద్ధవిరమణ రేఖ అతిక్రమించినందుకు బరాన పరిశీలకులకు భారతదేశం తన తీవ్ర అభ్యంతరం తెలిపింది.

మద్రాసు రాష్ట్రంలో గ్రామోద్యోగుల వేతనాలు

త్వరలో పెంచే సూచన

మద్రాసు, జూన్ 23

మద్రాసు రాష్ట్రంలోని గ్రామోద్యోగులకు వేతనాలు తగిన విధంగా పెంచే విషయంలో త్వరలో ఒక నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని తెలుస్తోంది

ఇటీవల సంవత్సరాలలో తమ పనిభారం ఎక్కువైనందున తమ వేతనాలు పెంచాలని కోరుతూ తంజావూరుజిల్లాలోని పదివేలమంది గ్రామోద్యోగులలోనూ రెండువేలమంది తమ ఉద్యోగాలకు రాజీనామా పెట్టిన విషయం పాఠకులకు విదితమే

గతవారంలో వీరంతాతమ రాజీనామాలను ఉపసంహరించుకున్నారు.

గ్రామోద్యోగుల వేతనాలు పెంచవలసిందేనని కాని ఎంతపెంచాలి ఏ శేదీనుండి పెంచాలి జీతాలు ఆసులుజరపాలి అనే విషయాలు నిర్ణయించవలసిఉందని రెవిన్యూశాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

నేటి నుండి
విజయా - రాజమండ్రి
6 వ వారం
నాజ్ బిటల్ బిగ్ - గుంటూరు

షమ్మీకపూర్ షర్మిలాటాగూర్
నటించిన, శక్తివిలాస్వారి
కాశ్మీర్-కి-కలి
(హృదయస్పర్శ కలర్‌చిత్రం)
షమ్మీకపూర్ షర్మిలాటాగూర్,
ప్రాణ్, ధుమాల్, నజీర్ హుస్సేన్
డైరక్షన్, మ్యూజిక్,
శక్తిసామంత్ ఓ పి నయ్యర్
26-6 64 నవరంగ్-కర్నూలు
నుండి పూర్ణా రిలీజ్

నేటి నుండి
పాంధురంగా . ఏలూరు
50 వ రోజు
రాజేశ్వరీకళామందిర్ విశాఖపట్నం
6 వ వారం
నవరంగ్ . . కర్నూలు
దిలీప్‌కుమార్, వైజయంతిమాల నటించిన

ఎన్. ముఖర్జీ సమర్పించు!
"లీడర్"
టెక్నికలర్ ఫిల్మాలయా స్కోప్
డైరక్షన్: మ్యూజిక్:
రామ్‌ముఖర్జీ నౌషాద్
అతిత్వరలో:
సినిమామెజిస్టిక్ ... కాకినాడ
లీలామహల్ ... నెల్లూరు
26-6-64 నుండి
రీగల్ గుంతకల్లు—పూర్ణారిలీజ్.

30 కేంద్రాలలో
Roopkala
ఉత్కృష్టంగా నడుస్తున్న
సురేష్ ప్రొడక్షన్స్



వ.వారం
రాముడు-భీముడు
అత్యధిక థియేటర్లలో
ప్రదర్శనం: చాణక్య.. నిర్మాత: D.రామానాయుడు.. సంగీతం: పెండ్యాల
తెలుగు థియేటర్ల పంపిణీదారు: V.సుబ్బారావు

నేడే
మ్యాట్నీతో
విడుదల
రాష్ట్రపతి
యోగ్యతాపత్రం
పొందిన చిత్రం
పిఎపి చిత్రం
కులగోత్రాలు



నిర్మాత • ఎవి సుబ్బారావు
దర్శకుడు • ప్రత్యగాత్మ
నవయుగ విడుదల

వెండితెర నవల ప్రత్యేక తగ్గింపు వెం 30 వ తై మాత్రమే ప్రతులు థియేటర్‌వద్ద దొరకును.

స్పెషలైజ్డ్
ఎలక్ట్రోడ్స్
వెల్డింగ్ పనులలో
ఎక్కువ సమర్థత కొరకు

ఇండియా బ్రిటిష్, జర్మన్, అమెరికా, నిర్మిత
ప్రమాణముల ప్రకారం తయారు చేయబడినవి.
లాయడ్స్ రిజిష్టరు ఆఫ్ షిప్పింగ్ వారిచే నిర్ధారణ చేయబడినవి.
మోడి ఆర్క్ ఎలక్ట్రోడ్స్ కంపెనీ,
మోడినగర్ (యు పి)
స్టాకిస్టులు మెస్సర్సు: లలితా ఇంజనీరింగ్ కార్పొరేషన్,
ముద్దావారివీధి ... జింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ—2

(క్రొత్తవి: మంచివి:
"శ్రీ గిరిజాగైడ్స్"
వెలువడినాయ్:
5 వ తరగతి
నాన్ డిటెయిల్డుతోసహా రు 1 65
4 వ తరగతి రు 1.25
8 వ తరగతి రు 1,00

ప్రకటన

డిస్ట్రిక్టు మునసబు కోర్టు వరంగల్
O S No 46 of 1964
యల్ వీరన్న — వాది
యెదిరి
(1) కే లక్ష్మయ్య
(2) టి యల్ లక్ష్మీనారాయణ } ప్రతివాదులు

కె లక్ష్మయ్య వయస్సు 45 వృత్తి కంట్రాక్టరు జిల్లా పరిషత్తు మరియు వల్లిక్ హెల్త్ డిపార్టుమెంటు నల్లగొండజిల్లా

యిందు మూలముగా తెలియపరచునది కె లక్ష్మయ్య ప్రతివాది నెం. 1 కు ఎన్నిమో పరియాయములు కోర్టునుండి సమన్లు ఎంపించినను నీవైపు తామీలు కాలేదు. అందువలన కోర్టు ఆజ్ఞానుసారము యీ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది యేమనగా, పై వాజ్యములో దాయిదా 10 జూలై 1964 కు నీ హాజరు నిమిత్తం నిర్ణయించబడినది. కావున పదకు తారీకు ఉదయం పదిన్నర గంటలకు పై కోర్టులో హాజరు అయ్యి సమాధానం చెప్పుకోగలవు లేని తీరుకు మీ పరోక్షములో కేసు విచారణ జరుపబడును.

BY ORDER
(సం) యస్ సేవా సింగ్
అధ్యక్షుడు.

నేడే మ్యాట్నీతో విడుదల
కళాత్మక చిత్రం